జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | సోమవారం 01 జూన్ 2026 | సంపుటి: 19 | సంచిక: 85 | పేజీలు: 12 | వెల: రూ.3 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , జ్యేష్ఠ మాసము , తిథి: ప్రథమ - 16:40:04 వరకు నక్షత్రంజ్యేష్ఠ - 19:09:15 వరకు కరణంకౌలవ - 16:40:04 వరకు పక్షంకృష్ణ యోగంసిద్ధ - 06:18:08 వరకు వారం

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

### మళ్లీ పెరిగిన కమర్షియల్ సిలిండర్ ధర

కొత్త నెల తొలి రోజులనే ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు 19 కిలోల కమర్షియల్ సిలిండర్ల ధరలను పెంచాయి. నేటి (జూన్ 1) నుంచి దేశవ్యాప్తంగా కమర్షియల్ ఎల్‌పీజీ వినియోగదారులపై అదనపు ఇంధన భారం పడనుంది. ఎల్‌పీజీ సిలిండర్ ధర రూ. 42 మేర

మిగతా1 2లో..

### నేటి నుంచి కనీస వేతనాలు అమలు

**తెలంగాణ కార్మిక శాఖ ఉత్తర్వులు జారీ**

తెలంగాణలో పని చేస్తున్న 1.11 కోట్ల మంది కార్మిక, వేతన జీవుల సమాజానికి నేటి నుంచి కనీస వేతనాలు పెరగనున్నాయి. ఈ మేరకు తెలంగాణ కార్మిక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.

మిగతా 2లో..

# ఛాంపియన్‌గా ఆర్సీబీ



## రన్నరప్‌తో సరిపెట్టుకున్న గుజరాత్ టైటాన్స్

## ఐపీఎల్ 2026 విజేతగా ఆర్సీబీ..

## అద్వితీయమైన ప్రదర్శనతో టైటిల్ సొంతం

## వరుసగా రెండో టైటిల్‌ను ముద్దాడిన బెంగళూరు


## 5 వికెట్ల తేడాతో గుజరాత్ టైటాన్స్‌పై గెలుపు

**డిఫెండింగ్ ఛాంపియన్ హోదాను నిలబెట్టుకుంటూ రాయల్ ఛాలెంజ్ బెంగళూరు వరుసగా రెండోసారి ఐపీఎల్ టైటిల్ నెగ్గింది. అహ్మదాబాద్ వేదికగా జరిగిన ఫైనల్‌లో గుజరాత్‌ను 5 వికెట్ల తేడాతో ఓడించిన ఆర్సీబీ మరోసారి ఛాంపియన్ అయ్యింది. దీంతో టైటిల్ నెగ్గిన ఆర్సీబీకి రూ.20 కోట్ల భారీ ప్రైజ్‌మనీ దక్కింది. రన్నరప్ గుజరాత్‌కు రూ.13 కోట్లు దక్కాయి.**

ఐపీఎల్ 2026 సీజన్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్సీబీ) విజేతగా నిలిచింది. అద్వితీయమైన ప్రదర్శనతో డిఫెండింగ్ ఛాంపియన్‌గా టైటిల్ నిలబెట్టుకుంది. సమష్టి ప్రదర్శనతో అసాధారణమైన విజయాన్ని సొంతం చేసుకుంది. విరాట్ కోహ్లీ విజయ గర్జనతో ఆర్సీబీ వరుసగా రెండో టైటిల్‌ను ముద్దాడింది. అహ్మదాబాద్ వేదికగా ఆదివారం ఏకపక్షంగా సాగిన ఫైనల్లో సమష్టిగా రాణించిన ఆర్సీబీ 5 వికెట్ల తేడాతో గుజరాత్ టైటాన్స్‌ను ఓడించింది. పేలవ బ్యాటింగ్‌తో టైటిల్ గెలుచుకునే సువర్ణవకాశాన్ని గుజరాత్ టైటాన్స్ చేజార్చుకుంది. ప్లే ఆఫ్స్‌లో నాలుగు మ్యాచ్‌లకు నాలుగు ఏకపక్షంగానే ముగియడం అభిమానులను తీవ్రంగా నిరాశపర్చింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన గుజరాత్ టైటాన్స్ 20 ఓవర్లలో 8 వికెట్లకు 155 పరుగులే చేసింది. వాషింగ్టన్ సుందర్(37 బంతుల్లో 5 ఫోర్లతో 50 నాటౌట్) ఒక్కడే అజేయ హాఫ్ సెంచరీతో రాణించగా.. మిగతా బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. ఆర్సీబీ బౌలర్లలో రసిక్ సలామ్(3/27) మూడు వికెట్లు తీయగా.. భువనేశ్వర్ కుమార్, జోష్ హేజిల్‌వుడ్ రెండేసి వికెట్లు తీసారు.

### ఉపాధ్యాయులకు టెట్ తప్పనిసరి

- కీలక తీర్పు వెలువరించిన సుప్రీంకోర్టు
- ఆగస్టు 31 వరకు గడువు పొడిగింపు



టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ను విధుల్లో ఉన్న ఉపాధ్యాయులకు తప్పనిసరి చేస్తూ గతంలో ఇచ్చిన తీర్పుపై దాఖలైన సమీక్ష పిటిషన్లను సుప్రీంకోర్టు శుక్రవారం కొట్టివేసింది. అయితే టెట్ అర్హత సాధించేందుకు ఉపాధ్యాయులకు ఇచ్చిన గడువును 2028 ఆగస్టు 31 వరకు పొడిగించింది. న్యాయమూర్తులు జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ మన్మోహన్‌లతో కూడిన ధర్మాసనం ఈ మేరకు తీర్పు వెలువరించింది. పిల్లలకు నాణ్యమైన విద్య అందించడం రాజ్యాంగబద్ధమైన హక్కు అని, ఉపాధ్యాయుల సేవల కంటే విద్యార్థుల భవిష్యత్తు ముఖ్యమని కోర్టు స్పష్టం చేసింది. 2009లో విద్యా హక్కు చట్టం (ఆర్టీఈ) అమల్లోకి రాకముందు నియమితులైన ఉపాధ్యాయులు కూడా టెట్ అర్హతను తప్పనిసరిగా పొందాలని గతంలో

మిగతా 2లో..

### జూన్ 16 నుండి టెట్

**టెట్ పరీక్షల షెడ్యూల్ విడుదల!**

తెలంగాణ ఉపాధ్యాయ అర్హత పరీక్ష రాసే అభ్యర్థులకు విద్యాశాఖ కీలక అప్‌డేట్ ఇచ్చింది. టెట్ ఆన్‌లైన్ పరీక్షల పూర్తి షెడ్యూల్‌ను ఎస్‌సీఈఆర్‌టీ డైరెక్టర్, టెట్ కన్వీనర్ ఆదివారం విడుదల చేశారు. మొత్తం 10 సెషన్లలో, 5 రోజుల పాటు ఆన్‌లైన్ పద్ధతిలో ఈ పరీక్షలు జరగనున్నాయి. జూన్ 16, 2026 నుండి జూన్ 22, 2026 మధ్య ఈ ఎగ్జామ్స్ నిర్వహించనున్నారు. ప్రతిరోజు రెండు షిఫ్టుల్లో పరీక్షలు జరుగుతాయి. మొదటి సెషన్ ఉదయం 9:00 గంటల నుండి ఉదయం 11:30 గంటల వరకు, రెండో సెషన్ మధ్యాహ్నం 2:00 గంటల నుండి సాయంత్రం 4:30 గంటల వరకు జరగనున్నాయి. జూన్ 16, 2026: షిఫ్ట్ 1 లో పేపర్-1 (ఇంగ్లీష్/తెలుగు మీడియం) --

మిగతా 2లో..

## కొత్త గూడలో సామూహిక

# గృహప్రవేశాలు

## నేడు కుమ్రం భీం-ఆసిఫాబాద్ జిల్లాకు సీఎం రేవంత్ రెడ్డి

### రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల కు శ్రీకారం

### ఏర్పాట్ల పరిశీలనకు వందే భా రత్ ట్రైన్ లో నేడు కాగజ్ న గర్‌కు మంత్రి జూపల్లి



**రూ.112.14 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం**

**సీఎం పర్యటన సందర్భంగా భద్రతా నిర్వహణ**

**జిల్లాలో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు**

ఆదిలాబాద్ బ్యూరో, మే 31(ప్రజాజ్యోతి): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సో మవారం కుమ్రం భీం ఆసిఫా బాద్ జిల్లాలో పర్యటించను న్నారు. కొత్తగూడలో తొలి వి డత కింద నిర్మించిన ఇందిర మ్మ ఇళ్ల లబ్ధిదారులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సా మూహిక గృహప్రవేశ కార్య క్రమంలో పాల్గొన నున్నారు. అనంతరం కాగజ్‌నగర్ ఎక్స్ రోడ్డు వద్ద నిర్వహించే బహి రంగ సభలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చే స్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం రెండో విడతకు శ్రీకారం చుట్ట నున్నారు. ఈ పర్యటనకు సం బంధించిన ఏర్పాట్లు తుది ద శకు చేరుకున్నాయి. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదివారం కాగజ్ నగర్‌కు చే రుకుని ఏర్పాట్లను క్షేత్రస్థా యి లో

మిగతా 2లో..

### ఖర్గేతో టీపీసీసీ చీఫ్, సీఎం భేటీ..

**ఎస్ఐఆర్, మంత్రివర్గ విస్తరణపై చర్చ**

హైదరాబాద్ మీదుగా గుల్బర్గాకు వెళ్తున్న ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆదివారం శంషాబాద్ ఎయిర్‌పోర్టులో కాసేపు ఆగారు. టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్, సీఎం రేవంత్‌రెడ్డి, ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షీ నటరాజన్, ప్రభుత్వ సలహాదారు వేణుగోపాల్‌రావు,

మిగతా 2లో..



## సామాజిక ఉద్యమంగా ఇందిరమ్మ ఇళ్ల పథకం

- అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు
- చరిత్రలో ఎన్నడూ లేని విధంగా కేటాయింపు
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యాఖ్యలు

ఏడు దశాబ్దాల స్వతంత్ర భారతదేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా పేదల సొంతింటి కలలను నెరవేర్చడానికి తెలంగాణ ప్రభుత్వం భారీ గృహ నిర్మాణ కార్యక్రమాన్ని అమలు చేస్తోంది. ఉచితంగా 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయంతో చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా తెలంగాణ రాష్ట్రం దేశానికే మార్గదర్శకంగా నిలుస్తోందని రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో సాగుతున్న ఈ పథకం కేవలం గృహ నిర్మాణ కార్యక్రమం మాత్రమే కాకుండా, పేద కుటుంబాల జీవితాలను మార్చేసే ఒక సామాజిక ఉద్యమంగా మారిందని ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ ఆలోచనలు, సూచనల మేరకు మొదటి విడతలో రాష్ట్రవ్యాప్తంగా

మిగతా 2లో..

### నేడు జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్ష ఫలితాలు

దేశంలోని ప్రఖ్యాత ఐఐటీల్లో సీట్ల భర్తీకి నిర్వహించిన జేఈఈ అడ్వాన్స్‌డ్ 2026 ఫలితాలు సోమవారం (జూన్ 1) విడుదల కానున్నాయి. ఈ మేరకు ఐఐటీ రూర్కీ ప్రకటన వెలువరించింది. సోమవారం ఉదయం 10 గంటలకు అధికారిక వెబ్‌సైట్‌లో స్కోర్‌కార్డులు, ఆలిండియా ర్యాంకులను విడుదల చేస్తారు. డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఈ ఏడాది దేశ వ్యాప్తంగా మొత్తం లక్ష 80 వేల మంది విద్యార్థులు జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్ష రాశారు. వీరికి 17న

మిగతా 2లో..

## మూడో డిస్కమ్ రైతులపాలిట శాపం

- సాగు, తాగునీటి ప్రాజెక్టులకు కోతలే
- ఉచిత విద్యుత్ ఇస్తేనే ఓట్లు అడుగు
- సీఎం రేవంత్‌రెడ్డి ప్రమాణం చేయాలి
- మాజీ మంత్రి హరీశ్‌రావు డిమాండ్

మూడో డిస్కమ్ రైతులపాలిట శాపం గా మారనున్నది.. ఈ డిస్కమ్ వల్ల సాగు, తాగునీటి ప్రాజెక్టులకు కరెంట్ కోతలు తప్ప వు. దమ్ముంటే రైతులకు 24గంటల ఉచిత విద్యుత్ ఇస్తేనే వచ్చే ఎన్నికల్లో ఓట్లు అడుగుతానని సీఎం రేవంత్‌రెడ్డి ప్రమాణం చేయాలి' అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ హరీశ్‌రావు చాలెంజ్ చేశారు. పగలు మాత్రమే ఉండే సోలార్ పవర్‌తో 24గంటల కరెంట్ ఎలా ఇస్తారో రేవంత్‌రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. 24గంటల ఉచి త కరెంట్ కోసమే కొత్త డిస్కమ్ ఏర్పాటు చేస్తున్నామని నిన్న ముఖ్యమంత్రి చెప్పడం పచ్చి అబద్ధం అని మండిపడ్డారు. ప్రస్తుతం రాష్ట్రంలో రైతులకు రోజుకు 13గంటలకు మించి కరెంట్ ఇవ్వడం లేదని, రైతు డిస్కమ్ ఏర్పాటుతో 7-8గంటలే ఇచ్చేందుకు కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. గుజరాత్‌లో 7గంటలు, కర్ణాటకలో 8గంటల మాత్రమే వస్తున్న బడే భాయ్ మోదీ విధానాలను అమ లు చేసేందుకు చోటా భాయ్ యత్నిస్తున్నారని విమర్శించారు. రైతు డిస్కమ్‌లో సౌర విద్యుత్ మాత్రమే ఇస్తామని జీవో నెంబర్ 8లో పేర్కొన్నారని..

మిగతా 2లో..



# సంపాదకీయం

## ద్రవిడ పార్టీల మనుగడ కష్టమే

తమిళనాడు రాజకీయాలు రసవత్తర మలుపులు తిరుగుతున్నాయి. మద్దతుల ఇచ్చిన అన్నా డిఎంకె ఎమ్మెల్యేలు మళ్లీ పళనిస్వామి చెంతకు చేరారు. మేమంతా మీ వెంటే అని ప్రకటించారు. ఈ ప్రభుత్వం ఎక్కువ కాలం మనలేదని డిఎంకె నేత స్టాలిన్ ఇప్పటికే శాపనార్థాలు పెట్టారు. ఈ స్థితిలో కాంగ్రెస, లెఫ్, ముస్లిం పార్టీల మద్దతు బొటాబొటిగా ఉంది. దీంతో మరో ఐదేళ్లపాటు లాక్కురావడం అంత సులభం కాదు. ఎందుకంటే ఐదారు సీట్ల మద్దతుతో వారి గొంతెమ్మ కోర్కెలు తీర్చడం సిఎం విజయ్‌కు తలనొప్పిగా పరిణమించవచ్చు. ఈ క్రమంలో సొంతగా బలం కోసం టివికె అధినేత, సిఎం కొత్త ఎత్తులు వేస్తున్నట్లు తెలుస్తోంది. ద్రవిడ పార్టీలకు చెక్ పెట్టడంతో పాటు తమిళనాట పాతుకు పోయేందుకు రాజకీయంగా ఎత్తులు వేస్తున్నట్లు పరిస్థితులు తెలియచేస్తున్నాయి. చిల్లర పార్టీలతో కలిసి నడిచేకంటే సొంతగా బలం సమకూర్చుకోవడం ఉత్తమమని ఆయన భావనలో ఉన్నారు. అందుకే ఇటీవల అన్నాడిఎంకెకు చెందిన నలుగురు ఎమ్మెల్యేలు రాజీనామా చేసి విజయ్ పంచన చేరారు. వారు ఉప ఎన్నికల్లో టివికె పార్టీ పక్షాన గెలిస్తే సొంతబలం పెరగవచ్చు. ఇలా సొంత బలం కోసం అవసరమైన ఇతర పార్టీల్లోని ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి గెలిపించుకోవాలన్న ఎత్తుగడలో సిఎం విజయ ఉన్నట్లు సమాచారం. ఓవైపు ప్రజాసంక్షేమ కార్యక్రమాలు చేస్తూ ప్రజల్లో అభిమానం పెంచుకోవడంతో పాటు, పార్టీ బలాన్ని పెంచుకునేలా టివికె చీఫ్ ఎత్తుడగులు సాగుతున్నాయి. అధికారంలో ఉంది మన ప్రభుత్వమే అని డీఎంకే అధినేత ఎం.కె.స్టాలిన్ పార్టీ కార్యకర్తలతో అన్నట్లు విస్తృత ప్రచారంలో ఉంది. మరో సందర్భంలో విజయ్ ప్రభుత్వం కూలిపోయేందుకు సిద్ధంగా ఉందని ఆయనే వెల్లడించారు. ఈ మాటల్ని అనుసరించి.. టీవీకే ప్రభుత్వాన్ని తాను నియంత్రించేస్థాయిలో ఉన్నారని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇది టీవీకేకు మింగుడు పడటంలేదు. మరోవైపు అన్నాడీఎంకే చీలికల కారణంగా మద్దతుగా నిలిచిన 25 మందిలో కొందరు మంత్రి పదవుల్ని ఆశించినట్లు ప్రచారంలో ఉంది. మంత్రివర్గ విస్తరణలో వారికెలాంటి స్థానం లేకపోవడం, కాంగ్రెస్ లో ఇద్దరికి దక్కడంతో పాటు డీఎంకే కూటమిలోని ఐయూఎంఎల్, వీసీకేకు చెరొక మంత్రిపదవి ఇవ్వడంతో అన్నాడీఎంకే చీలిక శ్రేణులు అసంతృప్తిగా ఉన్నట్లు తేలింది. డీఎంకే అధిపత్యం తగ్గించే వ్యూహంలో.. అన్నాడీఎంకే చీలిక ఎమ్మెల్యేలు తమవైపు ఉండటాన్ని లాభంగా మలచుకోవాలని టీవీకే చూస్తోంది. తమ పార్టీలోకి రావాలంటే రాజీనామాలు చేయాలనే షరతు విధించినట్లు విశ్వసనీయంగా చెబుతున్నారు. ఇందులో భాగంగానే నలుగురు రాజీనామా చేసి టీవీకేలో చేరారు. రాజీనామాలు చేసేందుకు మరికొందరు అన్నాడీఎంకే చీలికవర్గం ఎమ్మెల్యేలు సిద్ధమవుతున్నట్లు సమాచారం. టీవీకేకు అసెంబ్లీ ఎన్నికల్లో మ్యాజిక్ ఫిగర్ రాకపోవడంతో.. ఆ పార్టీకి మద్దతిచ్చే ప్రక్రియలో రెండు ప్రధాన కూటములు ఎవరి ఆట వారు ఆడుతున్నట్లు కనిపిస్తోంది. ఇప్పుడు విజయ్ కొత్త ఆట మొదలుపెట్టారు. పలువురు ఎమ్మెల్యేలతో రాజీనామాలు చేయించి విజిల్ గుర్తుపై బరిలోకి పంపి.. వారిని గెలిపించి.. ఇతర పార్టీల మద్దతు లేని సొంత ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసే దిశగా అడుగులు వేస్తున్నారు. ఇటీవల అసెంబ్లీలో జరిగిన బల ప్రదర్శనలో టీవీకే ప్రభుత్వం అనూహ్య మద్దతు కూడగట్టుకుంది. ఏకంగా 144 ఎమ్మెల్యేల బలాన్ని అందుకుంది. ఈ సంఖ్యలోనే అనేక వ్యూహాలు కనిపిస్తున్నట్లు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. టీవీకేపై ఆధిపత్యం కోసం ఇటు డీఎంకే కూటమి, అటు అన్నాడీఎంకే ఓ వర్గం అంతర్గత వ్యూహాల్ని రచించినట్లు తెలుస్తోందంటున్నారు. అంతర్గత నిర్ణయాల కారణంగా తమ కూటమిలోని వీసీకే, ఐయూఎంఎల్, సీపీఐ, సీపీఎం పార్టీలకు చెందిన 8 సీట్లను టీవీకే మద్దతుగా ఇచ్చారు. మరోవైపు టీవీకేతో జట్టుకట్టిన కాంగ్రెస్‌కు 5 సీట్లు, ఏఎంఎంకే నుంచి బయటికి వచ్చి స్వతంత్ర అభ్యర్థిగా మద్దతిచ్చిన కామరాజ్ ఓటు కలిపి.. టీవీకేకు 119 సీట్ల వచ్చింది. కోర్టు ఆంక్షలతో తిరపత్తూర్ ఎమ్మెల్యే ఓటింగ్‌కు పాల్గొనలేదు, తిరుచ్చి తూర్పుస్థానం ఖాళీగా ఉండటం, స్పీకర్ ఓటు లెక్కలోకి లేకపోవడంతో టీవీకే బలం 105గా ఉంది. ఇతరుల మద్దతుతో ఓటింగ్‌కు ముందే మ్యాజిక్ ఫిగర్ దాటినట్లు అంచనాలు వచ్చాయి. ఇక అసెంబ్లీలో ఓటింగ్ జరుగుతున్న క్రమంలో అన్నాడీఎంకే చీలికవర్గం నుంచి అనూహ్యంగా మరో 25 ఓట్లు దక్కాయి. దీంతో బలం 144కు చేరింది. రెండు కూటముల నుంచి టీవీకేకు బలం అందడంతో వచ్చే 6నెలలదాకా ప్రభుత్వం కూలడానికి ఉన్న అడ్డంకులన్నీ తొలగిన్నట్లైంది. మద్దతు పార్టీల సంగతి అటుంచితే.. ఇప్పటికిప్పుడు టీవీకే నెమ్మదిగా బలపడుతోంది. సొంతంగా 107 స్థానాలు దగ్గరున్నాయి. 5 కాంగ్రెస్, ఒక స్వతంత్రతో పాటు ప్రస్తుతం ఖాళీగా ఉన్న 5 అసెంబ్లీ స్థానాల్లో గెలిస్తే.. 118 స్థానాల బలమొస్తుంది. అన్నాడీఎంకే చీలిక వర్గంలోని మరికొందరు రాజీనామాలకు సిద్ధపడి టీవీకే గుర్తుపై పోటీ చేసే అవకాశమొస్తే మ్యాజిక్ ఫిగర్ 118ని దాటి స్థిరమైన ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసే అవకాశముందని రాజకీయ విశ్లేషకుల్లో చర్చ సాగుతోంది. తిరుచ్చి ఈస్ట్‌లో విజయ్‌కు 91,381 ఓట్లు వచ్చాయి. ఈయన డీఎంకేపై 27,416 ఓట్లతో గెలిచారు. ఇక్కడ అన్నాడీఎంకే చీలికవర్గ బలం తోడైతే అవలీలగా లక్ష ఓట్లు దాటొచ్చనేది అంచనా. రాజీనామాలు చేసిన స్థానాల్లో.. చెంగల్పట్టు జిల్లా మదురాంతకం(ఎస్సీ), తిరునెల్వేలి జిల్లా అంబాసముద్రం కలుపుకుని ఇప్పుడు తొలి 3 స్థానాల పార్టీలు టీవీకేవైపు ఉండటంతో ఇక్కడ లక్షన్నర ఓట్లకు తగ్గని బలముంది. 4 రాజీనామా స్థానాల్లో తిరిగి టీవీకే అభ్యర్థి గెలిచే అవకాశాలు సమృద్ధిగా ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. ఇలా మరిన్ని స్థానాలు విజయ్‌కి తోడై అవలీలగా, ఒంటరిగా టీవీకే ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని, తద్వారా డీఎంకే ప్రభావాన్ని లేకుండా చేయడంతో పాటు స్వేచ్ఛగా పాలన అందించే దిశగా అడుగులు వేసే అవకాశాన్ని టీవీకే పరిశీలిస్తోంది. ఈ సమీకరణాలతో విజయ్ రాష్ట్రంలో మరింత బలపడాలని చూస్తున్నారు. అదే జరిగితే ద్రవిడ పార్టీలకు మనుగడ కష్టమే.

## నేడు జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్ష ఫలితాలు

మొదటిపేజీ తరువాయి..

పలు పరీక్ష కేంద్రాల్లో ఈ పరీక్ష నిర్వహించారు. అయితే ఇందులో ఈసారి 45 వేల వరకు విద్యార్థులు అర్హత సాధించే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. జేఈఈ అడ్వాన్స్‌డ్ క్వశ్చన్ పేపర్ కఠినంగా వచ్చినందున ఈసారి కటాఫ్ కూడా భారీగా తగ్గే అవకాశం ఉందని జ్యోష్యం చెబుతున్నారు. గతేడాది (2025)లో కౌన్సెలింగ్ అర్హత కోసం కటాఫ్ మొత్తం 360 మార్కులకుగానూ 74గా నిర్ణయించారు. అయితే ఈ ఏడాది పరీక్ష మరింత కఠినంగా ఉన్నందున సుమారు 70 మార్కులు సాధించిన విద్యార్థులు కూడా అర్హత సాధించే అవకాశం ఉంది. సాధారణంగా జేఈఈ అడ్వాన్స్‌డ్ అభ్యర్థులలో సుమారు 25 నుండి 30 శాతం మంది అర్హత సాధిస్తారు. ఈ సంవత్సరం దాదాపు 45 వేల నుండి 50 వేల మంది విద్యార్థులు అర్హత సాధిస్తారని అంచనా.కాగా జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షలో వచ్చిన ర్యాంకు ఆధారంగా దేశవ్యాప్తంగా ఉన్న మొత్తం 23 ఐఐటీలలో బీ.టెక్, బీ.టెక్-ఎం.టెక్ డ్యూయల్ డిగ్రీ, బీఎస్ (సైన్స్), బీఎస్-ఎంఎస్ డ్యూయల్ డిగ్రీ వంటి కోర్సులతో సహా పలు కోర్సుల్లో సీట్లు కల్పిస్తారు.

# టెండర్ల వద్దే నిలిచిన భద్రాద్రి అభివృద్ధి

### రూ.351 కోట్ల తొలి విడత పనులపై పెరుగుతున్న భక్తుల ఆందోళన

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 31, ప్రజా జ్యోతి : దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయ అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం భారీ ప్రణాళిక రూపొందించినప్పటికీ, పనులు ఇంకా ప్రారంభం కాకపోవడం రామభక్తుల్లో ఆందోళన కలిగిస్తోంది. భద్రాద్రిని యాదాద్రి తరహాలో అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం మొత్తం రూ.586 కోట్ల మాస్టర్ ప్లాన్‌కు ఆమోదం తెలిపి, తొలి విడతగా రూ.351 కోట్లు విడుదల చేసింది. అభివృద్ధి పనులకు అవసరమైన స్థల సేకరణ పూర్తిచేయడంతో పాటు, శ్రీరామనవమి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన కూడా చేశారు. ఆలయ ఆగమశాస్త్ర నియమాలకు అనుగుణంగా చిన్న జీయర్ స్వామి ఆధ్వర్యంలో 15 ఉపాలయాల్లోని 72 దేవతామూర్తులను తాత్కాలికంగా ఇతర ప్రాంతానికి తరలించి జీర్ణోద్ధరణ అనుజ్ఞ కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం పనుల అమలు బాధ్యతలను ఆర్ అండ్ బి శాఖకు అప్పగించారు. అయితే ఆన్‌లైన్ టెండర్లను ఆహ్వానించినప్పటికీ తొలి విడత టెండర్లకు కాంట్రాక్టర్ల నుంచి స్పందన రాకపోవడంతో ప్రక్రియ నిలిచిపోయింది. దీంతో అధికారులు రెండోసారి టెండర్లను ఆహ్వానించారు. ప్రస్తుతం అందరి దృష్టి ఈ టెండర్లపైనే ఉంది. ఇదిలా ఉండగా జూన్ నుంచి వర్షాకాలం ప్రారంభం కానుండటం, జూలై-ఆగస్టు నెలల్లో గోదావరి వరదల ప్రభావం ఉండే అవకాశం ఉండటంతో పనులు మరింత ఆలస్యమయ్యే పరిస్థితులు కనిపిస్తున్నాయి. మరోవైపు రాబోయే ఏడాది గోదావరి పుష్కరాలు జరగనున్న నేపథ్యంలో అప్పటికి అభివృద్ధి పనులు పూర్తవుతాయా లేదా అనే చర్చ భక్తుల్లో సాగుతోంది. పుష్కరాల సమయంలో లక్షలాది మంది భక్తులు



భద్రాచలానికి తరలివచ్చే అవకాశం ఉండటంతో, అప్పటికి కనీసం తొలి విడత పనులైనా పూర్తికావాలని రామభక్తులు కోరుకుంటున్నారు. ప్రభుత్వం ఇప్పటికే నిధులు విడుదల చేసి, అవసరమైన అన్ని ప్రక్రియలను పూర్తి చేసిన నేపథ్యంలో ఇప్పుడు టెండర్ల ప్రక్రియ సజావుగా పూర్తై నిర్మాణ పనులు ప్రారంభమవుతాయా లేదా అన్నదే ఆసక్తికరంగా మారింది. ప్రస్తుతం భద్రాద్రి భవిష్యత్తు టెండర్ల ఫలితాలపైనే ఆధారపడి ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# కొత్త గూడలో సామూహిక గృహప్రవేశాలు

మొదటిపేజీ తరువాయి..

పరిశీలించారు. మధ్యా హ్నం ఒంటి గంటకు సికిం ద్రాబాద్ రైల్వే స్టేషన్ నుంచి వందే భారత్ రైలులో బయ లుదేరి సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో కాగజ్ న గర్‌కు చేరుకోనున్నారు. అనం తరం సభా ప్రాంగణం, పార్కిం గ్, హెలిపాడ్, ఇతర ఏర్పాట్ల ను క్షేత్ర స్థాయిలో పరిశీలించి అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఇందిరమ్మ ఇళ్ల తొ లి విడతలో రాష్ట్రవ్యాప్తంగా 4.50 లక్షల ఇళ్ల నిర్మాణ ప్రక్రి య ప్రారంభమైంది. రెండో వి డతలో మరో 2.50 లక్షల ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం లక్ష్యం గా పెట్టుకుంది. ఈ కార్యక్రమా న్ని ముఖ్యమంత్రి ఆసిఫాబాద్ జిల్లా నుంచే ప్రారంభించ నుం డడం ప్రాధాన్యం సంతరించు కుంది. సీఎం పర్యటన సంద ర్భంగా పలు అభివృద్ధి పను లకు శంకుస్థాపనలు, ప్రారం భోత్సవాలు కూడా నిర్వహిం చనున్నట్లు అధికారులు తెలి పారు. భారీ సంఖ్యలో ప్రజలు హాజరయ్యే సభకు జిల్లా యంత్రాంగం విస్తృత ఏర్పా ట్లు చేపట్టింది. ప్రజా ప్రతి నిధు లు, అధికారులు ఏర్పాట్ల ప ర్యవేక్షణలో నిమగ్నమయ్యా రు.

## ఉపాధ్యాయులకు టెట్ తప్పనిసరి

మొదటిపేజీ తరువాయి..

2025 సెప్టెంబర్ 1న ఇచ్చిన తీర్పులో సుప్రీంకోర్టు పేర్కొంది. పదవీ విరమణకు ఐదేళ్లకు పైగా సమయం ఉన్న ఉపాధ్యాయులు నిర్దిష్ట గడువులోపు టెట్ ఉత్తీర్ణులు కాకపోతే ఉద్యోగంలో కొనసాగేందుకు అర్హులు కాదని తెలిపింది. అలాగే పదోన్నతులు కోరుకునే ఉపాధ్యాయులు తప్పనిసరిగా టెట్‌లో ఉత్తీర్ణత సాధించాలని పేర్కొంది. ఈ తీర్పును వ్యతిరేకిస్తూ వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు, ఉపాధ్యాయ సంఘాలు, వ్యక్తిగత ఉపాధ్యాయులు కలిపి సుమారు 70 సమీక్ష పిటిషన్లు దాఖలు చేశారు. టెట్‌ను ఇన్‌సర్వీస్ టీచర్లకు తప్పనిసరి చేయడం వల్ల వేలాది మంది ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదం ఉందని, విద్యా వ్యవస్థపై ప్రతికూల ప్రభావం పడుతుందని వారు వాదించారు. అయితే ఈ వాదనలను సుప్రీంకోర్టు తిరస్కరించింది. విద్యా హక్కు చట్టం అమల్లోకి వచ్చి 15 ఏళ్లకు పైగా గడిచిందని, ఈ కాలం టెట్ అర్హత పొందడానికి సరిపోతుందని పేర్కొంది. టెట్ అర్హత లేని ఉపాధ్యాయులను కొనసాగించడం వల్ల రాబోయే తరాల విద్యా ప్రమాణాలు దెబ్బతింటాయని కోర్టు అభిప్రాయపడింది. ఉపాధ్యాయుల సమస్యల పట్ల సానుభూతి ఉన్నప్పటికీ, కేవలం భవిష్యత్తుపై భయాందోళనలు ఉండటం మాత్రమే తీర్పును పునఃసమీక్షించడానికి కారణం కాదని ధర్మాసనం స్పష్టం చేసింది. విద్యా హక్కు చట్టం పిల్లల ప్రయోజనాలను కేంద్రంగా చేసుకుని రూపొందించబడిందని, అందుకే విద్యా ప్రమాణాలను కాపాడేందుకు టెట్ అర్హత ఉపాధ్యాయులకు తప్పనిసరి చేస్తున్నట్లు సుప్రీంకోర్టు తేల్చిచెప్పింది.

## ఖర్గేతో టీపీసీసీ చీఫ్, సీఎం భేటీ..

మొదటిపేజీ తరువాయి..

ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్ ఖర్గేను కలిశారు.తెలంగాణలో రాజకీయాలు, పార్టీ పరిస్థితి, ఎస్ఐఆర్ సహా పలు కీలక అంశాలపై చర్చించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. పార్టీ క్యాడర్ బలోపేతం, ప్రభుత్వం-పార్టీ మధ్య సమన్వయం, క్యాబినెట్ విస్తరణ, మంత్రుల శాఖల్లో మార్పుపై చర్చించినట్లు తెలిసింది. జూన్ రెండో వా రంలో మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ జరిగే అవకాశాలున్నట్లు తెలిపాయి. ఖర్గేతో మ హేశ్‌కుమార్ గౌడ్ 15 నిమిషాలు సమావేశమవడం ప్రాధాన్యత సంతరించుకున్నది.

## మూడో డిస్కమ్ రైతులపాలిట శాపం

మొదటిపేజీ తరువాయి..

ఆ విద్యుత్తుతో ఎత్తిపోతల ప్రాజెక్టుల మోటర్లు ఎలా నడుస్తాయని ప్రశ్నించారు. ఆర్పీడీసీఎల్ ఏర్పాటును వెంటనే రద్దు చేసి, రైతులకు 24గంటల కరెంట్ ఇవ్వకపోతే బీఆర్ఎస్ పక్షాన పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆదివారం సిద్దిపేట జిల్లాకేంద్రంలోని తన క్యాంప్ కార్యాలయంలో హరీశ్‌రావు మీడియా సమావేశం నిర్వహించారు. రాష్ట్ర విద్యుత్తురంగ భవిష్యత్తుపై ఆయన పలు కీలక అంశాలతో పాటు సాక్ష్యాలను వెల్లడించారు. హరీశ్‌రావు మాట్లాడుతూ ఆర్పీడీసీఎల్ ఏర్పాటుతో లిఫ్ట్ ఇరిగేషన్, మిషన్ భగీరథ ప్రాజెక్టులకు కరెంట్ కష్టాలు తప్పవని తేల్చిచెప్పారు. ఆర్పీడీసీఎల్ తో రైతులకు ఉచిత విద్యుత్ రాకపోగా, అది వ్యవసాయరంగానికి ఉరితాడుగా మారబోతుందని ఆవేదన వ్యక్తంచేశారు. ఈఆర్సీ ముందు జరిగిన బహిరంగ విచారణలో కాంగ్రెస్ అధికారికంగా రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి ద్వారా రైతాంగానికి 3గంటల కరెంట్ చాలు అని చెప్పించిందని, గతంలో రేవంత్ అదే మాట అన్నారని గుర్తుచేశారు. కొత్త డిస్కమ్ ఏర్పాటుచేయాలనే ప్రభు త్వం నిర్ణయం వల్ల రాష్ట్రంలోని కాళేశ్వరం, దేవాదుల, నెట్టెంపాడు, కల్వకుర్తి, భీమా, కోయిల్ సాగర్, సీతమ్మసాగర్ లాంటి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులన్నీ ప్రమాదంలో పడుతాయని హరీశ్‌రావు తేల్చిచెప్పారు.

## సామాజిక ఉద్యమంగా ఇందిరమ్మ ఇళ్ల పథకం

మొదటిపేజీ తరువాయి..

4 లక్షలకు పైగా ఇళ్లను మంజూరు చేశామని మంత్రి పొంగులేటి తెలిపారు. గతేడాది ఫిబ్రవరి మూడో వారంలో నారాయణపేట జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన చేయగా, కేవలం 13 నెలల కాలంలోనే లక్ష ఇళ్ల నిర్మాణం పూర్తయింది. మరో రెండు నెలల్లో ఇంకో 2 లక్షల ఇళ్లను పూర్తి చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. ఈ ఆర్థిక విజయవంతమైన ప్రణాళిక దేశానికే ఒక రోల్ మోడల్‌గా నిలుస్తుందని చెప్పారు.

ఇందిరమ్మ ఇళ్ల పథకం రెండవ విడత కార్యక్రమానికి జూన్ 1న ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండలం కొఠారి గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అధికారికంగా పునాది పడనుంది. అలాగే కొత్తగూడలో జరిగే సామూహిక గృహప్రవేశాల కార్యక్రమంలో కూడా పాల్గొంటారు. రెండో విడతలో 2.5 లక్షల ఇళ్ల మంజూరుతో కలుపుకుని, రెండు విడతల్లో కలిపి ఒక్కో నియోజకవర్గానికి 5500 నుండి 6500 ఇళ్లను కేటాయించినట్లు అవుతుందని మంత్రి పొంగులేటి వివరించారు. ఐటీడీఏ



(xుణూ) పరిధిలోని గిరిజన నియోజకవర్గాలకు అదనంగా మరో 500 నుండి 1500 ఇళ్లను మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను క్యూర్ పరిధిలో లక్ష ఇళ్లకు, రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలలో 2.50 లక్షల ఇళ్లకు కలిపి మొత్తం 3.50 లక్షల ఇళ్ల మంజూరుకు పరిపాలనా అనుమతులు లభించాయి. మొదటి విడతలో ఎదురైన అనుభవాలను పరిగణనలోకి తీసుకుని, మరింత పటిష్టంగా రెండో విడతను అమలు చేయాలని ఇప్పటికే అధికారులను ఆదేశించినట్లు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. దేశంలోని చాలా రాష్ట్రాలు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే పరిమిత నిధులతోనే గృహ నిర్మాణాలు చేపడుతుంటే, తెలంగాణ ప్రభుత్వం మాత్రం సొంత నిధులతో పేదవాడి ఇళ్లకు పూర్తి భరోసా ఇస్తోందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కేంద్రం కేవలం రూ.72 వేలు, పట్టణాల్లో రూ.1.50 లక్షలు మాత్రమే ఇస్తున్నప్పటికీ, తెలంగాణ ప్రభుత్వం ఒక్కో లబ్దిదారునికి రూ.5 లక్షల భారీ సహాయాన్ని అందిస్తోందని స్పష్టం చేశారు. గతంలో వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పటి నుండి 2013 వరకు అమలు చేసిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ఇళ్లు మంజూరై ఇప్పటికీ అసంపూర్తిగా ఉన్న ఇళ్లను పూర్తి చేయడానికి ఈ రెండో విడతలో ఆర్థిక సాయం అందిస్తామని మంత్రి పొంగులేటి ప్రకటించారు. అలాగే 2023 లో గృహలక్ష్మి పథకంలో ఇళ్లు మంజూరై పూర్తి చేసుకోలేకపోయిన వారికి కూడా ఈ విడతలో నిర్మాణం పూర్తి చేయడానికి నిధులు ఇస్తామన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వ ఇందిరమ్మ పథకంలో కేవలం రూ.20 వేల వరకు ఆర్థిక సాయం పొంది ఆగిపోయిన వారికి కూడా ఈ విడతలో ఇళ్ల మంజూరు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని వివరించారు.

## నేటి నుంచి కనీస వేతనాలు అమలు

మొదటిపేజీ తరువాయి..

కనీస వేతనాల చట్టం పరిధిలోకి కొత్తగా పది రంగాలను చేర్చడంతో మొత్తం ఉపాధి రంగాల సంఖ్య 77కు పెరిగింది. వివిధ రంగాలకు, వేర్వేరు వేతనాలు కాకుండా అందరికీ ఒకే విధమైన వేతనాల కోసం ప్రభుత్వం ఏకీకృత నమూనా ప్రవేశ పెట్టింది. ఈ కొత్త ఉత్తర్వులతో కార్మికులకు భారీగా ప్రయోజనం కలగనుంది. మారుతున్న కాలంతో పాటు మార్కెట్లో విపరీతంగా పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలు, ద్రవ్యోల్బణం, జీవన వ్యయాన్ని దృష్టిలో ఉంచుకుని తెలంగాణ కార్మిక ఉపాధి శాఖ వేతన నిర్మాణంలో కీలకమైన సవరణలను ప్రవేశపెట్టింది. గతంలో అమలులో ఉన్న పాత జోనల్, ప్రాంతీయ పరిమితుల విధానాలను పూర్తిగా రద్దు చేస్తూ, కార్మికులు చేసే పని, వారి నైపుణ్యాల ఆధారంగా సరికొత్త సమాన వేతన పద్ధతిని రాష్ట్రవ్యాప్తంగా అమలులోకి తీసుకువచ్చింది. ప్రభుత్వం పెంచిన వేతనాలు నేటి నుంచి అమల్లోకి రానున్నాయి. గ్రామ పంచాయతీలు, పురపాలికలు, మున్సిపల్ కార్పొరేషన్ల వారీగా మూడు జోన్లుగా విభజించి, ఆయా జోన్లలో నైపుణ్య కేటగిరీల వారీగా కనీస వేతనాలను కార్మిక శాఖ ఖరారు చేసింది. మున్సిపల్ కార్పొరేషన్లను జోన్-1, మున్సిపాలిటీలను జోన్-2గా, గ్రామాలు, ఇతర ప్రాంతాలు జోన్-3గా ప్రకటించింది. కొత్తగా హైస్కిల్డ్ కేటగిరిని చేర్చి జోన్-1లో కనీస వేతనాన్ని రూ. 20 వేలుగా పెంచింది. అన్‌స్కిల్డ్ కేటగిరిలో జోన్-1లో రూ.16 వేలు, జోన్-2లో రూ.15 వేలు, జోన్-3లో రూ.14 వేలకు వేతనాలు ఇవ్వాలని నిర్ణయించారు. సెమీ స్కిల్డ్ విషయానికి వస్తే జోన్-1లో రూ.17 వేలు జీతం, జోన్-2లో రూ.16 వేలు, జోన్-3లో రూ.15 వేలకు వేతనాలకు సవరించారు. స్కిల్డ్ కేటగిరిలో జోన్-1లో రూ.18,500, జోన్-2లో రూ.17,500 , జోన్-3లో రూ. 16,500లకు జీతం పెంచారు. హైలీ స్కిల్డ్ కేటగిరిలో జోన్-1లో రూ.20 వేలు, జోన్-2లో రూ.19 వేలు, జోన్-3లో రూ.18 వేలకు వేతనాలు సవరించారు. కొత్తగా ఈ-కామర్స్, కొరియర్ సర్వీసు, దేవాలయాలు, మసీదులు, చర్చిలు, సామాజిక సంస్థల కార్యాలయాలు, పబ్లిక్ పార్కులు, వాటర్ థీమ్ పార్కులు, వినోద ఆహ్లాద పార్కులు, మొబైల్ టవర్ మెయింటెనెన్స్, కేబుల్ టీవీ నెట్‌వర్క్ సంబంధిత రంగాలు, హస్తకళల సంస్థలు, బోర్వెల్ డ్రిల్లింగ్-నిర్వహణ, రెడీమిక్స్ కాంక్రీటు యూనిట్లు, అల్యూమినియం, టిన్ ఉత్పత్తుల యూనిట్లు, ఎల్పీజీ స్టోరేజ్, పంపిణీ ఏజెన్సీలను కొత్తగా చేర్చారు. దాదాపు 14 ఏళ్ల తర్వాత రాష్ట్రంలో వేతనాలు పెరగడం శుభసూచకంగా చెప్పుకోవచ్చు.ప్రస్తుతం కార్మిక రంగంలో పొందుతున్న వేతనాలు కొత్తగా అమల్లోకి వచ్చిన కనీస వేతనాల కన్నా ఎక్కువగా ఉంటే ఎక్కువగా ఉంటే మాత్రం కొనసాగించాలి. వారాంతపు సెలవులు, పబ్లిక్ హాలిడేస్‌లో పనిచేస్తే ఆ కార్మికుడికి సాధారణ వేతనంపై ఆ రోజుకి డబుల్ వేతనం చెల్లించాలి. చేసే పని సమానంగా ఉంటే లింగవివక్ష లేకుండా మహిళలకు, పురుషులకు సమాన వేతనాలు ఇవ్వాలి. రోజుకి 8 గంటల కన్నా అదనంగా పనిచేస్తే ఆ ఉద్యోగికి ఆ పనిగంటల సమయానికి తగ్గట్లుగా వేతనం చెల్లించాలి. కాంట్రాక్టర్లు, సర్వీసు ఏజెన్సీల ద్వారా కార్మికులు పనిచేస్తుంటే వారందరికీ కనీస వేతనాలు అమలయ్యేలా చెల్లించేలా ప్రధాన యజమాని తప్పకుండా బాధ్యత తీసుకోవాలి.

## మళ్లీ పెరిగిన కమర్షియల్ సిలిండర్ ధర

మొదటిపేజీ తరువాయి..

పెరిగింది. అయితే, గృహ అవసరాలకు ఉపయోగించే డొమెస్టిక్ ఎల్పీజీ సిలిండర్ ధరలలో ఎలాంటి మార్పులు చేయకపోవడం సామాన్యులకు ఊరట కలిగిస్తోంది. సవరించిన ధరల ప్రకారం, ఢిల్లీలో 19 కిలోల కమర్షియల్ ఎల్పీజీ సిలిండర్ ధర రూ. 42 పెరగడంతో రిటైల్ ధర సిలిండర్‌కు రూ. 3,113.50 కి చేరింది. అలాగే హైదరాబాద్‌లో రూ.52 మేర పెరగడంతో కమర్షియల్ సిలిండర్ ధర రూ.3,367 అయింది. కోల్‌కతాలో 19 కిలోల కమర్షియల్ ఎల్పీజీ సిలిండర్ ధర రూ. 53.50 పెరగడంతో రిటైల్ ధర రూ. 3,255.50 కి చేరుకుంది. ఈ తాజా ధరల పెంపు వల్ల కమర్షియల్ ఎల్పీజీపై ఎక్కువగా ఆధారపడే రెస్టారెంట్లు, హోటళ్లు, క్యాటరింగ్ సర్వీసులు, చిన్న తరహా ఆహార వ్యాపార సంస్థలు తీవ్రంగా ప్రభావితం అవుతాయి. కమర్షియల్ సిలిండర్ ధరలు పెరిగితే ప్రత్యక్షంగా కాకపోయినా, పరోక్షంగా సామాన్యుడికి భారంగా మారుతుంది. హోటల్, రెస్టారెంట్స్ లలో ఫుడ్ ఐటమ్స్ ధరలు మరోసారి పెరగనున్నాయి. ఈ సవరించిన ధరలు జూన్ 1 నుండి అమలులోకి వచ్చాయి. గ్యాస్ కంపెనీలు సరిగ్గా నెల రోజుల తర్వాత కమర్షియల్ సిలిండర్ ధరలు పెంచాయి. అంతకుముందు మే 1న కమర్షియల్ ఎల్పీజీ సిలిండర్ల ధరలను భారీగా పెంచారు. మే నెలలో ఏకంగా రూ. 993 మేర పెంచారు. తాజాగా 42 మేర పెరిగింది. ఏప్రిల్ నెలలో 215 రూపాయలు, మార్చిలో 144 రూపాయల మేర 19 కేజీల కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధర పెంచడం తెలిసిందే.

## జిల్లా కాంగ్రెస్ పార్టీలో మాదిగలకు జరుగుతున్న అన్యాయంపై ముఖ్యమంత్రి నేటి సభలో స్పందించాలి

**– ఎమ్మార్పీఎస్ అదిలాబాద్ జిల్లా అధ్యక్షులుఆరెల్లి మల్లేష్ మాదిగ**

**ఆదిలాబాద్ బ్యూరో మే 31,(ప్రజా జ్యోతి) :** ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీలో మాదిగలకు జరుగుతు న్న అన్యాయం పై నేడు ఉమ్మ డి ఆదిలాబాద్ జిల్లా పర్యటన కు వస్తున్న ముఖ్యమంత్రి రే వంత్ రెడ్డి స్పందించాలని ఎ మ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఆరెల్లి మల్లే ష్ మాదిగ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అదిలాబాద్ జిల్లాలో ఇటీవల నియమించిన జిల్లా కమిటీలో, మండల అధ్యక్ష, ఎస్సీ సెల్, నామినేటెడ్ ఇతర అనేక పదవులలో కాంగ్రెస్ పార్టీలో రెండు మూడు దశాబ్దాలుగా కొనసాగు తున్న మెజార్టీ జనాభా గలిగిన మాదిగ సామా జిక వర్గానికి చెందిన నాయ కులకు అవకా శాలను అసలే కల్పించకుండా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఉద్దేశపూర్వ కంగా అణిచి వేశారని అన్నా రు. కేవలం జెండాలు మోసే కార్యకర్తలుగా మాత్రమే గుర్తిం చడం సిగ్గు చేటుగా భావిస్తున్నాం అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాను దత్తత తీ సుకున్న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు నేడు వస్తున్నందున తమ పార్టీలో మాదిగలకు జ రుగుతున్న రాజకీయ అణిచి వేత, వివక్షత అన్యాయంపై స్పందించాలని డిమాండ్ చేశా రు. ఇదే నిర్లక్ష్యాన్ని కొనసాగిస్తే జిల్లా వ్యాప్తంగా, కాంగ్రెస్ పార్టీ అంతం మాదిగల పంతం, అనే దిశగా తమ పోరాటాన్ని ముందుకు తీసుకు పోతామని హెచ్చరించారు. ఈ సమావే శంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు వినయ్, ఎల్లన్న, మనోజ్, నవీన్, కిరణ్, ఇస్తా రి, రాజు, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల్ జిల్లా వ్యాప్తంగా నేటి నుండి 30 పోలీస్ యాక్ట్ అమలు

**– ముందస్తు అనుమతి లేకుండా ప్రజా బహిరంగ కార్యక్రమాలు, సభలు, ర్యాలీలు నిషేధం**
**– జూన్ 30 వ తేది వరకు జిల్లా అంతటా 30 పోలీస్ యాక్ట్ 1861 నిబంధనలు వర్తిస్తాయి**
**– ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు**
**– జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల**



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, మే 30, (ప్రజా జ్యోతి) :** నిర్మల్ జిల్లాలో శాంతి భద్రతల దృష్ట్యా, ప్రశాంతతను పెంపొందించేందుకు నేటి నుండి జూన్ 30,2026 వరకు, జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఉత్తర్వుల ప్రకారం జిల్లా అంతటా 30 పోలీస్ యాక్ట్ 1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఒక ప్రకటనలో తెలిపారు. ఈ 30 పోలీస్ ఆక్ట్ 1861 అమలులో ఉన్నందున జిల్లాలో సబ్ డివిజనల్ పోలీస్ అధికారి లేదా పోలీస్ ఉన్నత అధికారుల నుంచి అనుమతి లేకుండా ఎటువంటి పబ్లిక్ మీటింగులు, ఊరేగింపులు,ధర్నాలు జరుపరాదు. నిషేదిత ఆయుధములు అయిన కత్తులు, చాకులు, కర్రలు, జెండా కర్రలు, దుడ్డుకర్రలు, తుపాకులు ప్రేలుడు పదార్థములు, నేరమునకు పురిగొల్పే ఎటువంటి ఆయుధములను వాడరాదు. ప్రజలకు ఇబ్బంది, చిరాకు కలిగించేందుకు దారితీసే పబ్లిక్ మీటింగ్ లను మరియు జనసమూహం పోగు అవుట వంటివి నిషేధం. రాళ్ళను జమ చేయుట, ధరించి సంచరించుట వంటివి నిషేధం. లౌడ్ స్పీకర్ లు, డీజే లు వంటివి కూడా ఈసమయంలో నిషేధము. నియమాలు ఎవరైనా ఉల్లంఘించిన 30 పోలీస్ యాక్ట్ 1861 కింద శిక్షార్హులు అవుతారని ఎస్పీ పేర్కొన్నారు.

## బాల్యం చెత్తకుండీలోనా! బాల్యం చేతిలో చీపురు!







**మంచిర్యాలరూరల్ మే31(ప్రజాజ్యోతి) :** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్‌లో శానిటేషన్ విభాగం పనితీరుపై ఇప్పటికే ప్రజల్లో అసంతృప్తి వ్యక్తమవుతుండగా,ఆలస్యంగా శానిటేషన్ విధుల్లో బాలకార్మికుల నియామకానికి సంబంధించిన ఆరోపణలు మరింత వివాదానికి దారితీస్తున్నాయి.బాల్యాన్ని పాఠశాలల్లో గడపాల్సిన వయస్సులో కొందరు బాలురు శానిటేషన్ పనుల్లో నిమగ్నమవుతున్నట్లు కనిపించడం స్థానిక ప్రజలను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. నగరంలోని పలు ప్రదేశాలలో బాలురు పారిశుద్ధ్య పనులు నిర్వర్తించడం ప్రభుత్వ యంత్రాంగం పనితీరుపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక చట్టాలు అమలు చేస్తున్నాయి.బాలల హక్కుల పరిరక్షణ కోసం ప్రత్యేక నిబంధనలు తీసుకొచ్చి,వారిని ప్రమాదకరమైన శారీరక శ్రమతో కూడిన పనుల్లో నియమించకుండా కఠిన చర్యలు చేపడుతున్నాయి.అలాంటి పరిస్థితుల్లో ఒక ప్రభుత్వ స్థానిక సంస్థ పరిధిలోనే బాలకార్మికులు పనిచేస్తున్నారనే ఆరోపణలు రావడం ఆందోళన కలిగిస్తోంది.అసలు ఈ బాలురు ఎవరూ?వారిని ఏ విధానంలో పనిలోకి తీసుకున్నారు?కాంట్రాక్టు సంస్థల ద్వారా వచ్చారా?లేక నేరుగా విధులు నిర్వహిస్తున్నారా?అనే అంశాలపై ఇప్పటివరకు స్పష్టత లేకపోవడం అనుమానాలకు తావిస్తోంది. ఒకవేళ నిజంగానే బాలకార్మికులు విధులు నిర్వహిస్తుంటే,సంబంధిత అధికారులు దీనిని ఎందుకు గుర్తించలేకపోయారనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి.గుర్తించినా చర్యలు తీసుకోకపోవడానికి కారణాలేమిటనే అంశం కూడా చర్చనీయాంశంగా మారింది.ప్రభుత్వ నిబంధనలను అమలు చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉంటుంది.అదే అధికారులు చట్ట ఉల్లంఘనలను చూసీ చూడనట్లు వ్యవహరిస్తే ప్రజలకు ఎలాంటి సందేశం వెళ్తుందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.ఒకవైపు బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూనే,మరోవైపు ప్రభుత్వ వ్యవస్థలోనే ఇలాంటి ఆరోపణలు రావడం విరుద్ధ పరిస్థితిని సూచిస్తోందని సామాజిక వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ఈ వ్యవహారంపై జిల్లా యంత్రాంగం వెంటనే స్పందించి వాస్తవాలను వెలికితీయాల్సిన అవసరం ఉంది. బాలకార్మికుల నియామకం జరిగిందా లేదా అనే విషయాన్ని నిర్ధారించేందుకు సమగ్ర విచారణ చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.ఒకవేళ ఆరోపణలు నిజమని తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు సంబంధిత బాలలకు విద్యా, సంక్షేమ అవకాశాలు కల్పించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. మంచిర్యాల కార్పొరేషన్ అభివృద్ధి, పారదర్శకత,ప్రజా విశ్వాసం కోసం పనిచేయాల్సిన సమయంలో ఇలాంటి వివాదాలు తలెత్తడం బాధాకరమని స్థానికులు అభిప్రాయపడుతున్నారు చట్టాలను కాపాడాల్సిన వ్యవస్థే చట్టాలకు విరుద్ధంగా వ్యవహరిస్తోందా అనే అనుమానాలకు తెరదించాలంటే అధికారులు వెంటనే స్పందించి నిజానిజాలు ప్రజల ముందుంచాల్సిన అవసరం ఎంతైనా ఉంది.ఈ ఘటన పై జిల్లా కలెక్టర్ స్పందించి కార్పొరేషన్ అధికారుల పై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## ఉద్యోగుల మే నెల వేతనం నుండి ఈ హెచ్ ఎస్ కోసం 1.5% వేతనాన్ని బలవంతంగా మినహాయింపు చేయడం అన్యాయం

**– విధివిధానాలు రూపొందించ కుండా మినహా యించిన వేత నాన్ని ఉద్యోగుల ఎ కౌంటుకు జమ చేయాలి– టిపిటిఎఫ్**

**ఆదిలాబాద్ బ్యూరో, మే 31 (ప్రజా జ్యోతి) :** ప్రభుత్వం ఎంప్లాయిస్ ఆరోగ్య పథకం కోసం ఉద్యోగుల మే నెల వేతనం నుండి ఒకటి పాయింట్ ఐదు శాతం మిన హాయిస్తూ పేస్లిప్స్ జనరేట్ చే శారు. ఆరోగ్య పథకానికి సంబంధించి విధివిధానాలు రూ పొందించకుండా, కనీసం డ్రా యింగ్ అధికారులకు సమా చారం ఇవ్వకుండా ప్రభుత్వం దొడ్డిదారిన ఉద్యోగుల వేతనం నుండి 1.5 శాతం మినహా యింపు చేయడాన్ని టిపిటిఎ ఫ్. జిల్లా అధ్యక్షుడు మోతె శ్రీ నివాస్ జిల్లా ప్రధాన కార్యద ర్శి బి. వృకోధర్ లు తీవ్రంగా ఖండించారు. రాష్ట్రం లోని ఏ హాస్పిటల్స్ లో ఈ ఆరోగ్య పథకాన్ని అమలు చేస్తున్నారనే స్పష్టత లేదని, భార్యాభర్తలు ఉద్యోగులైన సందర్భాలలో, తల్లిదండ్రులు ఉద్యోగులైన సందర్భాల్లో, వేతన మినహాయింపులు ఏ విధంగా చేస్తార నే నిబంధనలు రూపొందించ కుండానే ప్రతి ఉద్యోగం నుండి మినహాయింపు చేశారని అ న్నారు. ఇది అక్రమమైన చర్యగా భావిస్తున్నామని అన్నారు. హెల్త్ కార్డులు జారీ చేయకుం డా, టీచర్ల సమ్మతి తీసుకో కుండా మినహాయించిన 1.5 శాతం వేతనాన్నీ ఉద్యోగుల



ఎకౌంటుకు వెంటనే జమ చే యాలని వారు డిమాండ్ చే శారు. లేనట్లయితే ప్రభుత్వ అసంబద్ధ విధానాలపైన టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తామని టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మోతే శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి. బివృకొదర్ హెచ్చరించారు.

## ఓట్లు గల్లంతు కాకుండా చూడటంలో బీ ఎల్‌ఏ-2ల పాత్ర కీలకం

**– పెద్ద పల్లి ఎంపీ, ఆదిలాబాద్ జిల్లా ఇంఛార్జి గడ్డం వంశీకృష్ణ – కేంద్రం ఎస్ ఐఆర్ పేరుతో విప క్ష ఓట్ల తొలగింపుఅడ్డుకోవాలి**
**– కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు ఎమ్మె ల్యే వెడ్మ బొజ్జు, డిసిసి అధ్య క్షుడు నరేష్ జాదవ్ దిశా నిర్దేశం**







**ఆదిలాబాద్ బ్యూరో, మే 31 (ప్రజా జ్యోతి) :** ఓట్లు గల్లంతు కాకుండా చూ డటంలో బి ఎల్ఎ2 ల పాత్రా కీలకమని,కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఎస్ ఐ ఆర్ ముసు గులో ఎలక్షన్ కమీషన్ అండ తో ప్రతి పక్షాల ఓట్లని ఏరివే సే చర్యలు చేపడు తుందని, పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎ న్నికల్లో ఈ విధంగానే అధి కారం దక్కించుకుందని ఆది లాబాద్ పార్ల మెంట్ ఇన్చార్జ్ పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ విమర్శించారు. ఆదివారం ఆదిలాబాద్ పట్టణంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ బీఎల్ఏ-2 ల సమావేశానికి ఆయన ము ఖ్య అతిథిగా హాజరయ్యారు. తమిళనాడు, బెంగాల్ ముఖ్యమంత్రులు ఎన్నికల్లో తక్కు వ మెజారిటీ తో పరాభవం చెందడానికి ఎస్ ఐ ఆర్ కార ణమన్నారు. ఉద్దేశ పూర్వకం గా ప్రతిపక్ష పార్టీ ల అనుకూల ఓట్లను ఏరవేతతోనే వారు ఓటమి చెందారన్నారు. ప్రధా నమంత్రి మోడీ ప్రజలకు ఇంధ నం పొదుపు చేయాలని తెలు పుతూ భారీ కాన్వాయిలు వేసుకొని తిరుగు తున్నారని, వి మానాల ద్వారా ప్రపంచం ప ర్యటన చేస్తూ మెలోడీ చాక్లె ట్లు పంచుతున్నారని ఎద్దేవా చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నుండి దేశంలో ప్రజా స్వామ్య రక్షణ కోసం అంబే ద్కర్ ఇచ్చిన ఓటు హక్కును కాపాడడం కోసం కాంగ్రెస్ కా ర్యకర్తలు పోరాడాలని పిలుపునిచ్చారు. ఎన్నిక లేవైనా కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని సూచించారు. బీజేపీ ఎస్ఐఆర్‌తో తమకు అనుకూలం కాని ఓట్లు ఏరివేసే పని చే స్తుందని, తమ బూత్‌లలో ఓట్ల తొలగింపు జరగకుండా బీఎల్వోలు జాగ్రత్తలు తీసు కో వాలని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. ఈ విషయం లో ఎట్టిపరిస్థితులలో నిర్లక్ష్యం పనికి రాదన్నారు. బీజేపీ చే స్తున్న రైతు భరోసా యాత్ర దండుపాళ్యం యాత్రగా విమ ర్శించారు. రైతులను మాయ మాటలతో తప్పుదోవ పట్టిస్తు న్నారని అన్నారు. అటు కాం గ్రెస్ పార్టీ కార్యకర్తల కష్టం వల్లే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందని డీసీసీ అధ్యక్షుడు నరేష్ జాదవ్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఎస్ఐఆర్‌లో ఓట్లు గల్లంతు కాకుండా చూసుకోవడంలో బిఎల్ఎ ల పాత్ర కీలకమని ఆ యన తెలిపారు. అసెంబ్లీ ఇం చార్జి కంది శ్రీనివాస రెడ్డి మా ట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి యే లక్ష్యంగా తెలంగాణ కాం గ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అ సెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి అన్నారు. ఆదిలాబాద్ ప ట్టణంలో పార్టీ నిర్వహించిన బీఎల్ఏ-2ల సమావేశానికి ఆయన హాజరయ్యారు. బీ ఎల్ఏ-1 అంటే డీసీసీ అధ్యక్షు డని బీఎల్ఏ-2 బూత్ లెవెల్ ఏజెంట్లు అని విడమర్చి చె ప్పారు. ఎస్ ఐఆర్ ప్రత్యేక ఓటర్ జాబితా సవరణ పేరు తో కేంద్రంలోని బీజేపీ ప్రభు త్వం తమకు అనుకూలంగా లేని ప్రతిపక్షాల ఓట్లు తొలగిం చే చర్యలు చేపడుతుందని దీన్ని బీఎల్ఏ-2లు సమర్ధ వంతంగా అడ్డుకోవాలని పి లుపునిచ్చారు. రానున్న ఎం పిటీసీ, జడ్పీటీసీ అనంతర ఎమ్మెల్యే, ఎంపీ, ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కలి సికట్టుగా పనిచేయాలని తెలి పారు.

సీసీఐ విషయంలో స్థా నిక ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఆదిలాబాద్ ప్రజలను మోసం చేసారని విమర్శించారు. బీజేపీ ఎమ్మెల్యేగా ఉండి సీసీఐని పునరుద్దరించలేక పోయారన్నారు. సీసీఐని తుక్కుకింద అమ్మడం ఆయన ఫెయిల్యూర్‌గా అభివర్ణించారు. రాజకీ యాలలో తొందరపాటు పనికి రాదని సహనంగా వేచి చూస్తే అందరికి పదవులు అవకాశాలు వస్తాయన్నారు. పార్టీని నమ్ముకొని పని చేయాలన్నా రు. ప్రభుత్వ ఎన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నా అవి పూర్తిగా ప్రజల్లోకి చేరేలా శ్రేణులు ప్రచారం కల్పించాల ని కోరారు. బీజేపీ కుట్ర పూరిత ఓట్ల తొలగింపును అడ్డుకుని పార్టీ విజయానికి దోహద పడాని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అబ్జర్వర్లు రమేష్, అబ్దుల్లా కొ త్వాల్, మున్సిపల్ చైర్ పర్స న్ బండారి అనూష, గ్రంథాల య చైర్మన్ మల్లెపూల నర్స య్య, బోథ్ అసెంబ్లీ ఇంచార్జి ఆడె గజేందర్, ఆదిలాబాద్, జైనథ్ మార్కెట్ కమిటీ చైర్మ న్లు బోరంచు శ్రీకాంత్ రెడ్డి, అ ల్లూరి అశోక్ రెడ్డి, కుమ్రం స త్యవతి కోటేశ్వర్, ఆత్మ కమి టీ చైర్మన్ గిమ్మసంతోష్ రావు, నాయకులు సాజీద్ ఖాన్, అ ల్లూరి సంజీవ రెడ్డి, గంద్రత్ సుజాత, అడ్డి భోజారెడ్డి, తది తరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమ కారుల సంక్షేమం కొరకు నియమించిన కమిటీ సభ్యులు

**– సంబంధిత ఉన్నతాధి కారుల సమీక్ష సమావేశంలో – ఉద్యమకారుల సమాచార సేకరణ తదితర అంశాలపై చర్చ జరిగింది**
**– తెలంగాణ ఉద్యమ కారుల వేదిక రాష్ట్ర వైస్ చైర్మన్ తోడేటి శంకర్ గౌడ్**



**మే 30, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి :** తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల వేదిక రాష్ట్ర వైస్ చైర్మన్ శంకర్ గౌడ్ పత్రిక ప్రకటన విడుదల చేస్తూ చరవాణి పై మాట్లాడుతూ వారు తెలిపిన వివరాల ప్రకారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం కొరకు నియమించిన కమిటీ శనివారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఉద్యమకారుల సంక్షేమ కమిటీ చైర్మన్ డా. కె. కేశవరావు అధ్యక్షతన సమావేశం నిర్వహించా రని తెలిపారు. ఈ కమిటీలోఉద్యమకారుల సంక్షేమ కమిటీ సభ్యులు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ ఎం.కోదండరామ్, మాజీ ఎమ్మెల్సీ ఎస్.రాములు నాయక్, మోతే శోభన్ రెడ్డిలు సంబంధిత ఉన్నతాధికారులతో జరిపిన ఈ సమావేశంలో ఉద్యమకారుల విధి, విధానాలు, సమాచార సేకరణ తదితర అంశాలపై చర్చించారని తెలిపారు.తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు, గౌరవం కోసం ప్రభుత్వం ఈ నెల 15వ తేదీన జీవో ఆర్.టి. నంబర్:679 జారీ చేశారని అన్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు కమిటీ సచివాల యంలో మొదటి సారి నేడు సమావేశమైనట్లు తెలియజేశారు. జూన్ 4వ తేదీన అన్ని పార్టీల ప్రతి నిధులతో అఖిలపక్ష సమావేశం నిర్వహించి తగు సూచనలు, సలహాలు స్వీకరించాలని కమిటీ నిర్ణయించిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అనాడు ఉద్యమంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా పాల్గొన్న ఉద్యమ కారులందరినీ గుర్తించి ప్రభుత్వం సముచితంగా గౌరవించడం ప్రభుత్వ లక్ష్యమని కమిటీ చైర్మన్ డా.కె.కేశవరావు తెలిపారని అన్నారు. అమరవీరుల కుటుంబాలు,తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమ లలో క్షేత్రస్థాయిలో ఉద్యమంలో పాల్గొన్న వారి వివరాలు సేకరించి పారదర్శకంగా అర్హుల జాబితా తయారీకి తగు కార్యాచరణ రూపొందిం చాలని అధికారులను కమిటీ ఆదేశించిందని అన్నారు. ఉద్యమ కారుల గుర్తింపు ప్రమాణాలు, జైలు శిక్షలు, అనుభ వించి నవారు, పలు పోలీస్ కేసుల నమోదు, ఉద్యమంలో పాల్గొన్న మేధావులు, కళాకారులు, రచయితలు, ఉద్యోగులు, జర్నలిస్టులు, అడ్వకేట్ లు,విద్యార్థులు,ఆర్టిసి కార్మికులు, సింగరేణి కార్మికులను గుర్తించి, సముచితంగా గౌరవించాలన్నది ప్రభుత్వ లక్ష్య మని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపా రని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ఉద్యమ కారులను గుర్తించడం, అలాగే వారి సేవలు, త్యాగాలకు తగిన గౌరవం కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ కమిటీని ఏర్పాటు చేసిందని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన లో విశేష కృషి చేసిన ఉద్యమకారులకు ప్రభుత్వం తరఫున తగిన గౌరవం,గుర్తింపు అందేలా సిఫార్సులు చేయాలని కమిటీ నిర్ణయించిందని అన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షల మేరకు ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. ఉద్యమకారుల సమాచార సేకరణలో ఎటువంటి విమర్శలకు తావు లేకుండా ఉద్యమంలో పాల్గొన్న వారందరిని గుర్తించి సముచితంగా గౌరవించి ప్రభుత్వం ద్వారా సంక్షేమం అందిస్తామని అన్నారు. ఉద్యమకారులను గౌరవించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారని అన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శి సిక్తా పట్నాయక్, హోం శాఖ ముఖ్యకార్యదర్శి శిఖా గోయల్, జి.ఎ.డి కార్యదర్శి రఘునందన్ రావు, జి.ఎ.డి ప్రోటోకాల్ డైరెక్టర్ హరీష్, సాంస్కృతిక శాఖ డైరెక్టర్ నర్సింహా రెడ్డి, న్యాయ శాఖ కార్యదర్శి పాపి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల వేదిక రాష్ట్ర వైస్ చైర్మన్ తోడేటి శంకర్ గౌడ్ తెలిపారు.

## సింగరేణిలో అంతర్గత 50 నాన్-ఎగ్జిక్యూటివ్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

**మంచిర్యాల, 31, మే (ప్రజా జ్యోతి) :**
సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్‌సీసీఎల్) అంతర్గత అర్హత కలిగిన ఉద్యోగుల నుండి నాన్-ఎగ్జిక్యూటివ్ కేడర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ను తాజాగా విడుదల చేసింది. మొత్తం 50 ఖాళీలను రిక్రూట్‌మెంట్ ద్వారా భర్తీ చేయనున్నట్లు సర్క్యులర్‌లో పేర్కొంది. భర్తీ చేయనున్న పోస్టుల్లో ఫిజియోథెరపిస్ట్ (2), డైటీషియన్ (2), ఫార్మసిస్ట్ (19), రిఫ్రాక్షనిస్ట్ (1), జూనియర్ టెక్నీషియన్ (ఎక్స్-రే) (6), జూనియర్ టెక్నీషియన్ (ల్యాబ్) (15), ఈసీజీ/2డీ ఎకో/టీఎంటీ/హోల్టర్ టెక్నీషియన్ (3), హెల్త్ ఎడ్యుకేటర్ (2) పోస్టులు ఉన్నాయి. ఈ పోస్టులకు సంబంధించిన అర్హతలు, ఎంపిక విధానం మరియు ఇతర నిబంధనల వివరాలతో సర్క్యులర్ జారీ చేసినట్లు సంస్థ వెల్లడించింది. అర్హత కలిగిన అంతర్గత అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించింది. దరఖాస్తు ప్రక్రియ పూర్తిగా ఆన్‌లైన్ విధానంలో నిర్వహించబడుతుంది.

అభ్యర్థులు జూన్ 3, 2026 మధ్యాహ్నం 12 గంటల నుంచి జూన్ 16, 2026 సాయంత్రం 5 గంటల వరకు సంస్థ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. అనంతరం దరఖాస్తు ప్రింట్‌తో పాటు అవసరమైన విద్యార్హతలు, అనుభవం మరియు ఇతర ధ్రువపత్రాల జిరాక్స్ ప్రతులను జతచేసి తమ గనులు లేదా శాఖల అధిపతుల ద్వారా పంపించాలి. హార్డ్‌కాపీ దరఖాస్తులు జనరల్ మేనేజర్ (పర్సనల్), ఈఈ అండ్ ఆర్‌సీ, కొత్తగూడెం కార్యాలయానికి జూన్ 23, 2026 లోపు చేరేలా సమర్పించాలని స్పష్టం చేసింది. ఆన్‌లైన్ దరఖాస్తుతో పాటు హార్డ్‌కాపీ సమర్పణ కూడా తప్పనిసరి అని యాజమాన్యం వివరించింది.

సంస్థలోని అన్ని గనులు, శాఖల అధిపతులు ఈ నోటిఫికేషన్‌కు విస్తృత ప్రచారం కల్పించి అర్హులైన ఉద్యోగులకు సమాచారం చేరేలా చర్యలు తీసుకోవాలని సింగరేణి యాజమాన్యం ఆదేశించింది. అర్హులైన ఉద్యోగులు సింగరేణిలో 50 నాన్-ఎగ్జిక్యూటివ్ పోస్టులకూ జూన్ 3 నుంచి 16 వరకు ఆన్‌లైన్ దరఖాస్తులు చేసుకుని జూన్ 23లోపు హార్డ్‌కాపీలు తప్పనిసరిగా సమర్పించాలి.

## నాగభూషణ పాఠశాల పూర్వ విద్యార్థి ఆకాష్ అగ్నివీర్‌గా ఎంపిక

**ఆకాష్‌ను సన్మానించిన ఖపాఠశాల ప్రిన్సిపల్**



**బాసర మే 31 (ప్రజా జ్యోతి) :** బాసర మండల కేంద్రంలోని నాగభూషణ పాఠశాల పూర్వ విద్యార్థి, మైలాపూర్ కు చెందిన ఎల్లిగడ్డల ఆకాష్ (2023-2024 బ్యాచ్) ఇండియన్ ఆర్మీలో అగ్నివీర్ ఉద్యోగానికి ఎంపికయ్యాడు. దీంతో నాగభూషణ పాఠశాల ప్రిన్సిపల్ జె.బాబురావు, ఉపాధ్యాయులు ఆదివారం ఆకాష్ ను అభినందించారు. ఆకాష్ మరియు అతని తల్లి తల్లిదండ్రులను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..తమ పాఠశాల పూర్వ విద్యార్థి దేశ సేవ కోసం భారత సైన్యంలో అగ్నివీర్ కు ఎంపికవ్వడం గర్వంగా ఉందని చెప్పారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ విజయంతో ఇతర యువకులకు కూడా ప్రేరణ లభిస్తుందని పేర్కొన్నారు.

## పట్టుదలతో శ్రమించి ఆర్మీ ఉద్యోగం సాధించిన కృష్ణ



**నేరడిగొండ, మే 31 (ప్రజా జ్యోతి) :** ఆర్మీ ఫలితాల్లో మండలంలోని కుప్టి గ్రామానికి చెందిన యువకుడు సత్తా చాటాడు. శనివారం రాత్రి వెలువడిన ఫలితాల్లో గ్రామానికి చెందిన బాధా వెంకటరమణ, పుష్పలత దంపతుల కుమారుడు బాధాకృష్ణ యాదవ్ ఆర్మీ జవాన్‌గా ఉద్యోగం సాధించాడు. ఒక సామాన్య వ్యవసాయ కుటుంబానికి చెందిన యువకుడు ఆర్మీ ఉద్యోగానికి ఎంపిక కావడంతో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు తీవ్ర ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఉద్యోగం సాధించిన కృష్ణ యాదవ్ మాట్లాడుతూ.. చిన్నప్పటి నుండి తన తల్లిదండ్రులు వ్యవసాయం చేస్తూ, ఎంతో కష్టపడి తనని చదివించారని గుర్తుచేసుకున్నాడు. వారి కష్టానికి ప్రతిఫలం దక్కాలనే పట్టుదలతో, కఠిన శ్రమతోనే ఈ ఉద్యోగం సాధించినట్లు తెలిపాడు. భవిష్యత్తులో దేశ సేవలో భాగస్వామ్యం కావడం ఎంతో గర్వంగా ఉందన్నాడు. ఆర్మీ జవాన్‌గా ఎంపికైన కృష్ణను కుప్టి గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు మరియు స్థానిక యువకులు ఘనంగా అభినందించారు.

## పోచమ్మ చెరువుకు గండి కొట్టడంపై బీజేపీ ధర్నా

**దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలి**



**మంచిర్యాల, 31, మే (ప్రజా జ్యోతి) :** మంచిర్యాల పట్టణంలోని పోచమ్మ చెరువుకు గుర్తు తెలియని వ్యక్తులు గండి కొట్టడంతో చెరువులోని నీరు పెద్ద ఎత్తున వృథాగా బయటకు పోతుండటాన్ని నిరసిస్తూ భారతీయ జనతా పార్టీ నాయకులు కాంతారావు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం చెరువు కట్టపై ధర్నాను నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ సీనియర్ నాయకుడు తుల మధుసూదన్ రావు మాట్లాడుతూ, గతంలో కూడా ఇదే ప్రాంతంలో చెరువుకు గండి కొట్టిన ఘటన జరిగిందని, అప్పట్లో ప్రజా ఆందోళనల నేపథ్యంలో అధికారులు స్పందించి గండిని పూడ్చారని గుర్తు చేశారు. అయితే గండి కొట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకోకపోవడం వల్లే తిరిగి అదే ఘటన పునరావృతమైందని అన్నారు. కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు చెరువులను లక్ష్యంగా చేసుకుని కుట్రలు పన్నుతూ, జల వనరులను పూర్తిగా అంతరించిపోయేలా చేసే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికే పోచమ్మ చెరువు కొంత మేర ఆక్రమణలకు గురైందని, చెరువు పూర్తి విస్తీర్ణమైన 64 ఎకరాలు 39 గుంటలను అధికారులు గుర్తించి, అక్రమ కట్టడాలను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. ధర్నా జరుగుతున్న సమయంలోనే ఇరిగేషన్ శాఖ ఇంజనీర్లు, మున్సిపల్ కమిషనర్ స్పందించి గండిని పూడ్చేందుకు జేసీబీని పంపించి పనులు ప్రారంభించడం అభినందనీయమని తెలిపారు. అయితే గండి కొట్టిన వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, దోషులను కఠినంగా శిక్షించేలా చర్యలు తీసుకోవాలన్నారు .రాజకీయ అండ లేకుండా చెరువుల ఆక్రమణలు, పూడ్చివేతలు, గండి కొట్టడం, చెరువు మట్టిని అక్రమంగా తరలించడం వంటి ఘటనలు జరగవని పేర్కొంటూ, దీనికి స్థానిక ప్రజాప్రతినిధులే పూర్తి బాధ్యత వహించాలని అన్నారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతమైతే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు బొలిశెట్టి తిరుపతి, కాంతాల శ్రీనివాస్ రెడ్డి, మున్నా రాజా సిసోడియా, పర్వతాల నరసయ్య, కాసెట్టి నాగేశ్వరరావు, బోయిని హరికృష్ణ, చిట్యాల వెంకటేశ్వర్లు, బానోతు దాస్య, సోమ రాములు, గుండా సురేష్, తుల మధుసూదన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ ఉత్తరాది మఠంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి హోమం

-అధికమాసంలో హోమం చేయడం వల్ల సమస్త పాపాలు తొలుగుతాయి:పండిత్ యోగేష్ చార్యులు

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మే 31 (ప్రజా జ్యోతి): అధికమాసంలో 33 కుండాల ద్వారా ఈ విశేష శ్రీ లక్ష్మీనరసింహస్వామి హోమం నిర్వహించడం వల్ల సమస్త పాపాలు తొలగిపోయి, కోరిన కోరికలు నెరవేరుతాయని మఖ్తల్ ఉత్తరాది మఠం వ్యవస్థాపకులు పండిత్ యోగేష్ చార్యులు అన్నారు. ఆదివారం అధికమాసం సందర్భంగా నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణ కేంద్రంలోని బ్రాహ్మణ వాడలో గల అతి పురాతనమైన ఉత్తరాది మఠంలో శ్రీ శ్రీ ఉత్తరాది





మఠాధిపతులైన శ్రీ శ్రీ సత్యాత్మ తీర్థ శ్రీపాదుల వారి ఆదేశానుసారం అధిక మాస నియమకుడైన శ్రీ ఆనంద పురుషోత్తముడి ప్రీత్యర్థం 33 కుండాలలో అనగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి హోమం మరియు రమాసహిత సత్యనారాయణ స్వామి పూజలను అత్యంత వైభవంగా నిర్వహించారు. అధికమాసం సందర్భంగా ఉత్తరాది మఠంలో 40 హోమ గుండాలను ఏర్పాటు చేసి 40 మంది దంపతులు మడి ఆచారంతో హోమాలను నిర్వహించారు.

ఈ సందర్భంగా ఉత్తరాది మఠం వ్యవస్థాపకులు పండిత్ యోగేష్ చార్యులు మాట్లాడుతూ విష్ణుమూర్తికి అత్యంత ప్రీతికరమైన అధికమాసంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి హోమం చేయడం వల్ల సమస్త పాపాలు తొలగిపోయి, కోరిన కోరికలు నెరవేరుతాయని, కుటుంబంలో సుఖశాంతులు వెల్లివెరిస్తాయన్నారు. అధికమాసంలో చేసే ప్రతి ధర్మ కార్యానికి అధిక ఫలితం లభిస్తుందని,మూడు సంవత్సరాలకు ఒకసారి వచ్చే ఈ పురుషోత్తమ మాసంలో చేసే ఏ ధర్మ కార్యక్రమమైనా, దానమైనా వేయింతల ఫలితాన్ని ఇస్తుందని,ఈ పూజలు మరియు హోమాల ద్వారా లోకరక్షణార్థం, గ్రామ సుభిక్షం కోసం మనం చేపట్టిన ఈ సంకల్పం పరిపూర్ణమై, సర్వజనులకు ఆ భగవానుని అనుగ్రహం కలగాలని కోరడం జరిగింది అన్నారు. ఈ సంవత్సరం ఉత్తరాది మఠంలో 40 మన్య సూక్తి హోమాలను 40 మంది దంపతులచే భక్తిశ్రద్ధలతో నిర్వహించడం చాలా ఆనందంగా ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు, బ్రాహ్మణ మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గద్వాలలో అవగాహన ర్యాలీ


గద్వాల మే 31(ప్రజా జ్యోతి ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లా న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని అదివారం గద్వాల బస్టాండ్ ప్రాంతంలో విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో పొగాకు ఉత్పత్తుల వినియోగం వల్ల కలిగే




దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా న్యాయ సహాయక న్యాయవాదులు వి.రాజేందర్,బి.శ్రీనివాసులు,డి.లక్ష్మణస్వామి మాట్లాడుతూ,పొగాకు వినియోగం వల్ల గుండె సంబంధిత వ్యాధులు,ఊపిరితిత్తుల క్యాన్సర్,శ్వాసకోశ సమస్యలు వంటి అనేక ప్రాణాంతక వ్యాధులు వచ్చే ప్రమాదం అధికంగా ఉంటుందని తెలిపారు.ముఖ్యంగా యువత,విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు.ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతి సంవత్సరం మే 31న,ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని నిర్వహిస్తూ ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు చర్యలు చేపడుతోందని పేర్కొన్నారు.పొగాకు ఉత్పత్తుల వినియోగం వ్యక్తిగత ఆరోగ్యానికే కాకుండా కుటుంబ ఆర్థిక పరిస్థితులపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతుందని వివరించారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ అసిస్టెంట్ డిపో మేనేజర్ వెంకట రాముడు గౌడ్,అడ్వకేట్ మధుసూదన్ రావు తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమం ముగింపులో ప్రజలు పొగాకు ఉత్పత్తుల వినియోగాన్ని పూర్తిగా మానుకుని ఆరోగ్యాన్ని కాపాడు కోవాలని పిలుపునిచ్చారు.

## పౌర్ణమి వేళ వైభవంగా జమ్ములమ్మ అవ్వ పల్లకి సేవ

గద్వాల మే 31(ప్రజా జ్యోతి ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల నియోజకవర్గ పరిధిలోని జమ్మిచేడు గ్రామంలో ఉన్న జమ్ములమ్మ అవ్వ దేవాలయంలో పౌర్ణమి సందర్భంగా జమ్ములమ్మ అవ్వ పల్లకి సేవ అంగరంగ వైభవంగా నిర్వహించారు. దేవాదాయ శాఖ అధికారి పురేందర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం భక్తుల కోలాహలంతో,ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తిశ్రద్ధల నడుమ ఘనంగా సాగింది.ప్రత్యేక పూజలు,మహా మంగళహారతులు,మంగళ వాయిద్యాల మధ్య జమ్ములమ్మ అవ్వ పల్లకిని ఆలయ ప్రాంగణంలో ఊరేగించారు.ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదాలు పొందారు.పల్లకి సేవతో ఆలయ పరిసరాలు భక్తి పారవశ్యంతో కళకళలాడాయి.ఈ కార్యక్రమంలో మాజీ ఆలయ చైర్మన్,దేవాదాయ శాఖ అధికారులు,ఆలయ సిబ్బంది,గ్రామ పెద్దలు,ప్రజా ప్రతినిధులు,భక్తులు పాల్గొన్నారు. పౌర్ణమి రోజున జమ్ములమ్మ అవ్వను దర్శించుకోవడం ద్వారా కుటుంబాలకు సుఖ శాంతులు,ఆయురారోగ్యాలు,ఐశ్వర్యాలు కలుగుతాయని భక్తులు విశ్వసిస్తున్నారని తెలిపారు.ఆలయ అభివృద్ధి,భక్తుల సౌకర్యాల మెరుగుదలకు దేవాదాయ శాఖ నిరంతరం కృషి చేస్తోందని అధికారులు పేర్కొన్నారు.భక్తులు ఇదే విధంగా ఆలయ కార్యక్రమాల్లో పాల్గొని ఆధ్యాత్మిక సంప్రదాయాలను పరిరక్షించాలని ఆలయ ఈఓ పురేందర్ కుమార్ కోరారు.



## కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి వెన్నెముక

- బూత్, గ్రామ కమిటీల బలోపేతంతో పార్టీ మరింత పటిష్టం
- సంక్షేమ పథకాల అమలులో గ్రామ కమిటీల పాత్ర కీలకం
- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శివసేన రెడ్డి, ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

వనపర్తి ప్రతినిధి, మే 31 (ప్రజాజ్యోతి): కాంగ్రెస్ పార్టీ సంస్థాగత బలోపేతానికి బూత్ స్థాయి నుంచి పార్టీని మరింత పటిష్టం చేయడమే జిల్లా, మండల కమిటీల ప్రధాన లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శివసేన రెడ్డి అన్నారు.

ఆదివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా ఎగ్జిక్యూటివ్ రివ్యూ కమిటీ సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా శివసేన రెడ్డి మాట్లాడుతూ, పార్టీ పటిష్టత కోసం నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. గ్రామ స్థాయిలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు



చేరేలా గ్రామ, బూత్, సంస్థాగత కమిటీలు కీలక పాత్ర పోషించాలని సూచించారు. పార్టీ కోసం నిబద్ధతతో పనిచేసే వారికి ప్రాధాన్యత ఉంటుందని, కొత్తగా ఎన్నికైన మండల అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు బాధ్యతాయుతంగా పనిచేయాలని కోరారు. అనంతరం కొత్తగా నియమితులైన పట్టణ, మండల కమిటీ సభ్యులను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు తిరుపతయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి బ్రహ్మచారి, కొత్తగా ఎన్నికైన పట్టణ, మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళాభ్యున్నతే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- మహిళల సంక్షేమం, అభివృద్ధికి కాంగ్రెస్ కట్టుబడి ఉంది
- ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి, డిసిసి శివసేనరెడ్డి

పెబ్బేరు, మే 31 (ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో మహిళల సామాజిక, ఆర్థిక అభ్యున్నతే కాంగ్రెస్ ప్రభుత్వ పరమావధి అని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



అన్నారు. ఆదివారం పెబ్బేరు మండల కేంద్రంలోని సహారా ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేన రెడ్డితో కలిసి పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళల సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తొలి సంతకాన్ని ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించే పథకంపైనే చేశారని గుర్తు చేశారు. వనపర్తి నియోజకవర్గానికి సంబంధించి ఇప్పటివరకు ఆర్టీసీకి రూ.30.29 కోట్లు చెల్లించామని తెలిపారు. రేషన్ కార్డులు లేని కుటుంబాలకు కొత్త కార్డులు మంజూరు చేస్తున్నామని, వనపర్తి నియోజకవర్గంలో ఇప్పటికే 37,500 కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేసినట్లు చెప్పారు. రేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి నాణ్యమైన సన్న బియ్యం అందిస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. మహిళల ఆర్థిక సాధికారత కోసం వడ్డీ లేని రుణాలు, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల్లో బాధ్యతలు, ఆర్టీసీ బస్సులు, సోలార్ ప్లాంట్ల నిర్వహణలో అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో సూపర్ మార్కెట్లు, రైస్ మిల్లులు, గోదాముల నిర్వహణలో కూడా మహిళల భాగస్వామ్యాన్ని పెంచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు. ప్రభుత్వం పంపిణీ చేస్తున్న ఇందిరమ్మ చీరలు నాణ్యతతో ఉండటంతో మహిళలు సంతోషంగా స్వీకరిస్తున్నారని పేర్కొన్నారు. రూ.200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించి పేద కుటుంబాలకు ఉపశమనం కల్పించామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చూసి ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయని, ప్రజలకు అందుతున్న ఫలితాలే వారికి సమాధానం చెబుతాయని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ సుమిత్ర ఎల్లారెడ్డి, మార్కెట్ యార్డు అధ్యక్షురాలు ప్రమోదిని రెడ్డి, ఉపాధ్యక్షుడు విజయవర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు దయాకర్ రెడ్డి, మండల అధ్యక్షుడు రాంరెడ్డి, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## శివ భక్తులకు ఆహ్వానం

కొల్లాపూర్ మే 31 ప్రజా జ్యోతి

కొల్లాపూర్ పట్టణ పరిధిలో ఉన్న అన్నపూర్ణ అపరేశ్వర స్వామి దేవస్థానం దగ్గర కొత్తగా తయారు చేసిన రథం, కాలనీ ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా ప్రసిద్ధి చెందిన శివాలయం శివపార్వతులకు రథోత్సవం ఆలయ కమిటీ. ఎప్పటినుండో రాజు సురభి రాజ్యపాలనలో శ్రీ అన్నపూర్ణ అమరేశ్వర స్వామి వారి దేవాలయము నందు ఎంతో పేరు ప్రఖ్యాతలు గడిచిన శివ పార్వతుల దేవాలయం. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో ఏ దేవాలయం దగ్గర లేని ఎత్తులో మన కొల్లాపూర్ శివాలయం దగ్గర (తేరు)రథం ఉండెను. ఇది దాదాపుగా 50 నుండి 60 సంవత్సరాల క్రితం ఎంతో అంగరంగ వైభవోపేతంగా బ్రహ్మోత్సవాలను, పట్టణంలో శివరాత్రి మహోత్సవాలను ఘనంగా నిర్వహించేది అని చరిత్ర చెబుతుంది. దాతల సహకారంతో శిథిలావస్థకు చేరుకున్న కొల్లాపూర్ శివాలయమును సర్వాంగ సుందరంగా ఆలయ కమిటీ తీర్చిదిద్దుకుంటున్నాము. శిథిలమైన రథం(తేరు) స్థానంలో శ్రీ అన్నపూర్ణ అమరేశ్వర స్వామి వారి ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు కాల్వగడ్డ ప్రభాకర్ శెట్టి 20 లక్షల రూపాయల, వ్యయంతో 23 అడుగుల ఎత్తులో 10 అడుగుల వెడల్పులో నూతన తేరు అన్నపూర్ణ అమరేశ్వర స్వామి వారి కమిటీ ఆధ్వర్యంలో



చేయుటకు ఆరు లక్షల రూపాయలు అడ్వాన్స్ గా ఆలయ కమిటీకి ఇచ్చారు. అట్టి రథోత్సవము పట్టణ పురవీధుల గుండా బయలుదేరుటకు ప్రధాన అడ్డంకిగా విద్యుత్ వైర్లు ఉన్న. విద్యుత్తు లైను తేరు బయలుదేరు వీధుల గుండా రెండు వైపులా ఏర్పాటు చేయుట కొరకు కొల్లాపూర్ పురపాలక సంఘము చైర్ పర్సన్ & వైస్ చైర్మన్ మరియు కార్యవర్గమునకు వినతి పత్రం అందించుట కొరకు గాను రేపు అనగా సోమవారం రోజున ఉదయం 11 గంటలకు శివమాలదారులు 100 మంది మరియు గతంలో శివమాల ధరించిన శివభక్తాదులు అందరు కూడా పెద్ద ఎత్తున తరలివచ్చి అంగరంగ వైభవంగా జరిగే శివరాత్రి మహోత్సవాలకు రథోత్సవానికి విజయవంతంగా జరుగుట కొరకు ఈ సామాజిక మాధ్యమ ప్రకటనను ఆహ్వానంగా భావించి తప్పనిసరిగా శివాలయం దగ్గరికి తరలి రావలసిందిగా ఆలయ కమిటీ విజ్ఞప్తి.అన్నపూర్ణ అమరేశ్వర స్వామి వారి ఆలయ అభివృద్ధి కమిటీ కొల్లాపురం.

## రజక సంఘ నూతన నాయకులకు మహబూబ్‌నగర్‌లో ఘన సన్మానం

- రాష్ట్ర వాషర్ మ్యాన్ కార్పొరేషన్ చైర్మన్, వైస్ చైర్మన్‌లకు ఘన స్వాగతం

మహబూబ్‌నగర్, మే 31 (ప్రజా జ్యోతి బ్యూరో ) : మహబూబ్‌నగర్ నగరంలోని న్యూ టౌన్ ప్రాంతంలో రజక సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన రాష్ట్ర వాషర్ మ్యాన్ కార్పొరేషన్ చైర్మన్ అజయ్ కుమార్, వైస్ చైర్మన్ బంగారు బాబులకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. నాయకులు, కార్యకర్తలు పూలమాలలు, శాలువాలతో సన్మానించి అభినందనలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీ సంజీవ్ ముదిరాజ్, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ ఓబెదుల్లా కొత్వాల్, మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీ ఆనంద్ కుమార్ గౌడ్, చంద్రకుమార్ గౌడ్, బెక్కరి మధు, రజక సంఘ నాయకుడు భరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. రజక సంఘ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమం ప్రారంభంలో పద్మావతి కాలనీలోని వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో జరిగిన సభలో నూతన చైర్మన్, వైస్ చైర్మన్‌లను సత్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రజక సంఘ సంక్షేమం, అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన నాయకులు తమ పదవీకాలంలో రజక వర్గ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. రజక సంఘ ఐక్యత, అభివృద్ధికి ఈ కార్యక్రమం వేదికగా నిలిచిందని, నాయకులు మరియు కార్యకర్తల్లో నూతన ఉత్సాహాన్ని నింపిందని పలువురు అభిప్రాయపడ్డారు.



## చెన్నై పోటీల్లో తెలంగాణ జట్ల ప్రతిభ

- మహిళల జట్టుకు తొలి స్థానం
- పురుషుల జట్టుకు రన్నరప్ ఘనత

మహబూబ్‌నగర్, మే 31 ( ప్రజా జ్యోతి బ్యూరో ) : చెన్నైలో నిర్వహించిన జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో తెలంగాణ రాష్ట్ర జట్లు అద్భుత ప్రతిభ కనబరిచాయి. రాష్ట్ర జట్టు కెప్టెన్ ఎన్. కృష్ణ నాయకత్వంలో మహిళల జట్టు తొలి స్థానం సాధించగా, పురుషుల జట్టు రెండవ స్థానాన్ని కైవసం చేసుకోవడం అభినందనీయమని పలువురు నాయకులు ప్రశంసించారు. రాష్ట్ర జట్టు తరఫున శ్రీను, నవీన్, దివాకర్, వెంకటేష్, పరమేష్, రామ్ చరణ్, దుర్గా సాయి, సాయిరాం, శివ, ఈశ్వర్, గౌతమ్ తదితర క్రీడాకారులు ప్రతిభ కనబరిచారు. పోటీల్లో తెలంగాణ జట్టు తొలి మ్యాచ్‌లో పుదుచ్చేరిపై 7–0 తేడాతో ఘన విజయం సాధించింది. అనంతరం కేరళ జట్టును 6–2తో ఓడించింది. మరో మ్యాచ్‌లో తమిళనాడుపై 5–1 తేడాతో గెలిచి ఫైనల్‌కు చేరుకుంది. ఫైనల్ మ్యాచ్‌లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ జట్ల మధ్య హోరాహోరీ పోరు సాగగా, చివరికి ఏపీ జట్టు 4–2 పాయింట్ల తేడాతో విజయం సాధించింది. దీంతో తెలంగాణ పురుషుల జట్టు రన్నరప్‌గా నిలిచింది. ఈ సందర్భంగా క్రీడాకారులను అభినందిస్తూ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏపీ మిథున్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, సత్తూరు చంద్రకుమార్ గౌడ్, ప్రవీణ్ టెన్ని, జహీర్ అక్తర్, మక్సుద్, మహమ్మద్ రియాజ్ తదితరులు రాష్ట్ర జట్టు కెప్టెన్ ఎన్. కృష్ణను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.




## కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు 13 డిక్లరేషన్లు

ఆరు గ్యారంటీలు నాలుగు వందల ఇరవై హామీలతో ప్రజలను మోసం చేసి గద్దెను ఎక్కిన కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం కాంగ్రెస్‌ను బొంద పెట్టడానికి ప్రజలు గ్రామాలలో సిద్ధంగా ఉన్నారు

కొల్లాపూర్ మే 31 ప్రజా జ్యోతి

నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజక వర్గం పెంట్లవెల్లి మండల కేంద్రం లో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల జేఏసీ జిల్లా కన్వీనర్ కారంగి బ్రహ్మయ్య ప్రెస్ మీట్ సమావేశంలో మాట్లాడారు చిన్న కాంట్రాక్టర్లకి ఇచ్చిన నిధులు టెండర్లపై శ్వేతపత్రం విడుదల చేయాలి అని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు,చిన్న కాంట్రాక్టర్లను రోడ్లపైకి తెచ్చిన ఈ జీవో 17 రద్దయ్యే వరకు బడుగు బలహీన వర్గాలకు కాంట్రాక్టులు దక్కే వరకుమా పోరాటం ఆపేది లేదు.2028లో తెలంగాణ రాష్ట్రంలో భారత రాష్ట్ర సమితి పార్టీ ప్రభుత్వమే వస్తుంది. ఆ ప్రభుత్వం లో 50 వేల మందిని కాంట్రాక్టర్లుగా తీర్చిదిద్దుతాం మని ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీల జేఏసీ జిల్లా కన్వీనర్ కారంగి బ్రహ్మయ్య మాట్లాడారు, మొన్న జరిగిన ఇందిరా పార్క్‌లో నిర్వహించిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ జేఏసీ కాంట్రాక్టర్ల మహాధర్నాలో పాల్గొన్న బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం పై మాట్లాడారు. ఎన్నికలకు ముందు 13 డిక్లరేషన్లు, 6 గ్యారంటీలు, 420 హామీలతో మాయమాటలు చెప్పి గద్దెనెక్కిన కాంగ్రెస్. అధికారం లోకి వచ్చాక అన్ని వర్గాలను నట్టేట ముంచిందని మా ప్రియతమ నాయకుడు కేటీఆర్ ప్రజా పాలన ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. ఎన్నికల ముందు చేవెళ్ల కామారెడ్డి డిక్లరేషన్ల పేరుతో ప్రభుత్వ



కాంట్రాక్టులలో ఎస్సీలకు 18 శాతం, ఎస్టీలకు 12 శాతం, బీసీలకు 42 శాతం (మొత్తం 72 శాతం) రిజర్వేషన్లు ఇస్తామని నమ్మబలికారని కేటీఆర్ గుర్తు చేశారు. కానీ అధికారం లోకి వచ్చాక 72 శాతం కాదు గదా, 72 పైసలు కూడా ఈ వర్గాలకు ఇవ్వకుండా అడ్డగోలు జీవోలను తెచ్చారని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో చివరికి గురుకుల పాఠశాలల్లో స్థానిక చిన్న కాంట్రాక్టర్లు సరఫరా చేసే కూరగాయలు, చికెన్, పాలు, బ్రెడ్ వంటి వాటిని కూడా దక్కకుండా చేస్తూ 'జీవో నెం.17' (GO 17) తీసుకువచ్చి, ఆ టెండర్లను పెద్ద కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టేందుకు కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. చిన్న కాంట్రాక్టర్లను రోడ్లపైకి తెచ్చిన ఈ జీవో 17 రద్దయ్యే వరకు, బడుగు బలహీన వర్గాలకు కాంట్రాక్టులు దక్కేవరకు పోరాటం ఆపేది లేదని జిల్లా కన్వీనర్ కారంగి బ్రహ్మయ్య మాట్లాడారు. ఇవాళ రాష్ట్రంలో కాంట్రాక్టులు కేవలం ఇద్దరికే దక్కుతున్నాయని రేవంత్ రెడ్డి బామ్మర్దికి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కొడుకుకే అన్ని కాంట్రాక్టులు ఇస్తున్నారని ఆరోపించారు.

సొంత నియోజకవర్గం కొడంగల్–నారాయణపేట ఎత్తిపోతల పథకానికి సంబంధించిన రూ. 4 వేల కోట్ల కాంట్రాక్టును తన అనుయాయులకే ఇచ్చుకున్నారని రాష్ట్ర ప్రభుత్వా న్ని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో కేవలం వాళ్ల బంధువులకే కాకుండా బీజేపీ ఎంపీ సీఎం రమేష్‌కు రూ.1300 కోట్ల కాంట్రాక్టులు ఇస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి ఇప్పటివరకు రూ.4 లక్షల కోట్ల అప్పు చేశారని అందులో రూ. 4 అయినా ఎస్సీ, ఎస్టీ, బీసీ కాంట్రాక్టర్లకు ఇచ్చారా అని జిల్లా కన్వీనర్ బ్రహ్మ య్య ప్రశ్నించారు. చిన్న కాంట్రాక్టర్లకు విడుదల చేసిన నిధులు మరియు చేసిన అప్పులపై శ్వేతపత్రం విడుదల చేసే దమ్ము రేవంత్ సర్కార్‌కు ఉందా అని మొన్న జరిగిన సభలో మా ప్రియతమ నాయకుడు కేటీఆర్ డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేమెంట్ కోటాలో గద్దెనెక్కారని, ఆయన ఒక రెగ్యులర్ సీఎం కాదని కేవలం రెన్యూవల్ సీఎం అని మాట్లాడారు మాట్లాడారు . ఢిల్లీ కాంగ్రెస్ హైకమాండ్‌కు నెలనెలా కప్పం (డబ్బులు) పంపి తన కుర్చీని కాపాడుకుంటున్నారని, ఢిల్లీకి బ్యాగులు మోసుకుంటూ పోయినన్ని రోజులు మాత్రమే ఆయన ఉద్యోగం ఉంటుందని వ్యాఖ్యానించారు. తెలంగాణా బడుగులకు తీవ్ర అన్యాయం జరుగుతున్నా ఢిల్లీ హైకమాండ్ మౌనంగా ఉండటానికి ఇదే కారణమన్నారు. ఈ ద్రోహానికి రేవంత్ రెడ్డితో పాటు రాహుల్ గాంధీని మల్లికార్జున ఖర్గేని కూడా నిలదీయాలని పిలుపునిచ్చారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ గారు సంపద సృష్టించాలి–పేదలకు పంచాలి అనే దృక్పథంతో పనిచేశారన్నారు. నాడు చిన్న చిన్న కాంట్రాక్టర్లను ఆదుకుని గౌరవంగా నిలబెట్టారని గుర్తు చేశారు. కేసీఆర్ అప్పులు చేసి 1000కి పైగా గురుకులాలు కట్టించి 6.50 లక్షల మంది బడుగు విద్యార్థులకు ఒక్కొక్కరిపై రూ.1.20 లక్షల నుండి రూ.1.25 లక్షల వరకు ఖర్చు పెట్టి కార్పొరేట్ స్థాయి ఉచిత విద్య, బూట్లు బట్టలు నాణ్యమైన భోజనం అందించారని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల జిల్లా కన్వీ నర్ కారంగి బ్రహ్మయ్య పేర్కొన్నారు. అప్పులతోనే కాళేశ్వరం ప్రాజెక్టు కట్టారని జిల్లాకో మెడికల్ కాలేజీ నర్సింగ్ కాలేజీ తెచ్చారని 24 గంటల కరెంట్, కేసీఆర్ కిట్, 15 లక్షల మంది ఆడబిడ్డలకు మేనమామ కట్నంగా కళ్యాణలక్ష్మి కింద ఆర్థిక సాయం అందించారని ఆయన తెలిపారు. రైతులకు రూ.72 వేల కోట్ల రైతుబంధు సాయాన్ని నేరుగా ఖాతాల్లో వేశారని గుర్తు చేశారు. ముఖం బాగాలేక అద్దం పగులగొట్టుకున్న చందంగా. తాము చేతగాక కేసీఆర్ అప్పులు చేశాడని రేవంత్ రెడ్డి అవాకులు చవాకులు పేలుతున్నాడని మండిపడ్డారు. హద్దుమీరి మాట్లాడితే ఊరుకునేది లేదని తెలంగాణ తెచ్చిన మహానుభావుడు కేసీఆర్ అని యావత్ తెలంగాణ రాష్ట్ర గర్వంగా చెప్పుకుంటున్నారు. రాష్ట్రంలో మక్కలు వడ్లు కొనుగోలు కాక రైతులు తీవ్ర ఆగ్రహంతో గ్రామాలలో ఉన్నారని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పై ధ్వజమెత్తారూ. ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో ఎలక్షన్లు ఎప్పుడు పెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వానికి కర్రుకాల్చి వాతపెట్టి బొంద పెట్టాలని గ్రామాలలో ప్రజలు ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. మొన్న జరిగిన మైనర్ బాలికకు అన్యాయం జరిగితే ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వదిలిపెట్టకుండా పోరాటం చేసి బాధిత కుటుంబానికి అండగా నిలిచారని ఆయన ప్రభుత్వానికి డిమాండ్ చేశారు, బడుగు వర్గాల సమస్యలపై అధికారులకు మంత్రులకు వినతిపత్రాలు ఇవ్వాలని ఒకవేళ వాళ్ళు వినకపోతే భవిష్యత్తులో జంతర్ మంతర్ లేదా ఢిల్లీ వేదికగానైనా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల జేఏసీ పోరాడుతామన్నారు. 2028లో తప్పకుండా మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే వస్తుందని నాడు 10 వేల మంది కాదు దాదాపు 50 వేల మంది బడుగు బలహీన వర్గాల యువకులను కాంట్రాక్టర్లుగా తీర్చిదిద్దే బాధ్యతను బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ తీసుకుంటారని అభయమిచ్చారు.

## కృష్ణ మండలంలో మూడు ప్రీ ప్రైమరీ స్కూళ్లకు అనుమతి

"మండల విద్యాధికారి శ్రీ నిజాముద్దీన్"(ప్రజా జ్యోతి) మే/31/2026తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచే లక్ష్యంతో తీసుకువచ్చిన ప్రీ ప్రైమరీ పాఠశాలలను కృష్ణ మండలంలో ముడుమాల,హిందూపూర్,కున్సీ గ్రామాలకు మంజూరైనట్లు పేర్కొన్నారు.జూన్ 12 నుండి 3 సంవత్సరాల నుండి 6 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు అడ్మిషన్లు కల్పించి ఆట పాటలతో ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యాబోధన చేయిస్తామన్నారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల ప్రదానోపాధ్యాయులు ప్రభుత్వ ఆదేశానుసారం తగు ఏర్పాట్లు చేయాలని సూచించారు. అదేవిధంగా ఆయా గ్రామాల విద్యార్థుల తల్లిదండ్రులు ప్రీ ప్రైమరీ తరగతులను సద్వినియోగం చేసుకోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆశయాలను నెరవేర్చుటకు ప్రతి ఒక్కరు కృషి చేద్దామని ఒక ప్రకటనలో తెలియజేశారు...



## డాక్టర్ పట్టా అందుకున్న నారగాని దివ్య

సామాన్య కుటుంబం నుంచి వైద్యురాలిగా ఎదిగిన యువతి



**పరకాల, మే 31, (ప్రజా జ్యోతి):** హనుమకొండ జిల్లా నడికూడ మండల కేంద్రానికి చెందిన నారగాని అనిత--రమేష్ దంపతుల కుమార్తె నారగాని దివ్య వైద్య విద్యను విజయవంతంగా పూర్తిచేసి డాక్టర్ పట్టా అందుకున్నారు. కర్ణాటక రాష్ట్రంలోని శ్రీ సత్యసాయి కాలేజ్ ఆఫ్ హోమియోపతిక్ మెడికల్ సైన్సెస్ అండ్ హాస్పిటల్‌లో హోమియోపతి వైద్య విద్యను అభ్యసించిన ఆమె ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో డాక్టర్ పట్టాను స్వీకరించారు. సామాన్య మధ్యతరగతి కుటుంబానికి చెందిన తాను కష్టపడి వైద్యురాలిగా ఎదగడం ఆనందంగా ఉందని దివ్య తెలిపారు. భవిష్యత్తులో పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. దివ్య డాక్టర్ పట్టా పొందిన సందర్భంగా గ్రామస్తులు, బంధుమిత్రులు ఆమెను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## తలసేమియా చిన్నారుల కోసం రక్తదాన శిబిరం





**హనుమకొండ జిల్లా ప్రతినిధి, మే 31, (ప్రజా జ్యోతి) :** తలసేమియా బాధిత చిన్నారులకు అవసరమైన రక్తాన్ని అందించేందుకు ఎన్ఎస్ఎస్ ఫౌండేషన్ వరంగల్ ఆధ్వర్యంలో ఆదివారం హనుమకొండలోని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ సెంటర్‌లో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి అనిశెట్టి వెంకటేష్ కుమార్తె విశిష్ట కావేరి పుట్టినరోజు సందర్భంగా ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఈ.వి. శ్రీనివాస్‌రావు శిబిరాన్ని ప్రారంభించి రక్తదాతలకు ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తలసేమియా బాధిత చిన్నారులకు నిరంతరం రక్తం అవసరమవుతుందని, యువత స్వచ్ఛందంగా రక్తదానం చేసి వారి ప్రాణాలను కాపాడేందుకు ముందుకు రావాలని కోరారు. రక్తదానం మహాదానమని, ఒక యూనిట్ రక్తం పలువురి జీవితాలకు ఆశాకిరణంగా నిలుస్తుందని పేర్కొన్నారు. సింగపూర్‌లో అమలులో ఉన్న విధానాన్ని ఆదర్శంగా తీసుకుని, రక్తదాతలకు మూడు నెలల తర్వాత తిరిగి రక్తదానం చేసే అర్హత వచ్చినప్పుడు ఎస్ఎంఎస్ ద్వారా సమాచారం అందించే విధానాన్ని హనుమకొండ రెడ్ క్రాస్ బ్లడ్ సెంటర్‌లో కూడా అమలు చేసే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు తెలిపారు. తలసేమియా బాధితులను ఆదుకునేందుకు శిబిరాన్ని నిర్వహించిన ఎన్ఎస్ఎస్ ఫౌండేషన్ ప్రతినిధులను అభినందించారు. ఎన్ఎస్ఎస్ ఫౌండేషన్ చైర్మన్ నాగవెల్లి నరేందర్ మాట్లాడుతూ తలసేమియా చిన్నారుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదాన శిబిరాలు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ఫౌండేషన్ చైర్‌పర్సన్ నాగవెల్లి సరిత, రెడ్ క్రాస్ వైద్యులు డా. మొహమ్మద్ తాహెర్ మసూద్, కన్నె రాజు, జి. రవి, రెడ్ క్రాస్ సిబ్బంది గుల్లెపెల్లి శివకుమార్, జగదీశ్వర్, పురుషోత్తం, వినయ్, చిన్న పోశాలు, రక్తదాతలు, స్వచ్ఛంద సేవకులు పాల్గొన్నారు.

**జూన్ 2న రాష్ట్ర అవతరణ వేడుకలు :** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను జూన్ 2న ఉదయం 7 గంటలకు హనుమకొండలోని రెడ్ క్రాస్ ఆవరణలో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. జిల్లా అదనపు కలెక్టర్, రెడ్ క్రాస్ సొసైటీ ఉపాధ్యక్షుడు ఎన్. రవి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. శాశ్వత సభ్యులు, వాలంటీర్లు, సేవా కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## సంగెంలో "ప్రతిభ" వెలుగులు..!

- మండల కేంద్రంలో కన్నులపండువగా 'ప్రతిభ పురస్కారాల' ప్రధానోత్సవం
- 300వందల మంది విద్యార్థులు తల్లిదండ్రులకు ఘన సన్మానం
- టాప్ స్కోరర్లకు దిశానిర్దేశం చేసిన జస్టిస్ లింగాల నరసింహారెడ్డి,రవీందర్ నాయక్,వాసం సురేందర్







**సంగెం,మే31(ప్రజాజ్యోతి) :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం పదవ తరగతి,ఇంటర్మీడియట్ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించి ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు,వారి తల్లిదండ్రులకు దాతల సహాయ సహకారాలతో ఏర్పాటు చేసిన "ప్రతిభ పురస్కార అవార్డు" సన్మాన కార్యక్రమం అత్యంత ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మండలంలోని ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలలు,కళాశాలల నుంచి సుమారు 300 మంది విద్యార్థులు,వారి తల్లిదండ్రులు,పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు.?ఈ సందర్భంగా ప్రతిభ చాటిన విద్యార్థులను,వారిని తీర్చిదిద్దిన తల్లిదండ్రులను ముఖ్య అతిథుల సమక్షంలో శాలువాలు,జ్ఞాపికలు(షీల్డ్స్),మెడల్స్ మరియు మహనీయుల జీవిత చరిత్ర పుస్తకాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన బీహార్ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి, మాజీ క్యాట్ చైర్మన్ లింగాల నరసింహారెడ్డి,తెలంగాణ రాష్ట్ర వైద్య విద్యాశాఖ డైరెక్టర్ బానోతు రవీందర్ నాయక్,మాజీ డీజీపీ వాసం సురేందర్ మాట్లాడుతూ..గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో అద్భుతమైన ప్రతిభ దాగి ఉందని,దానిని గుర్తించి ప్రోత్సహించడానికి దాతలు ముందుకు రావడం ఎంతో అభినందనీయమన్నారు. విద్యార్థులు కేవలం మార్కులకే పరిమితం కాకుండా మహనీయుల జీవిత చరిత్రలను చదివి స్ఫూర్తి పొందాలని,క్రమశిక్షణతో కూడిన చదువుతో సమాజంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించి,గురువులను గౌరవిస్తూ మండల కీర్తిని జాతీయ స్థాయిలో చాటాలని పిలుపునిచ్చారు. ఈ సన్మాన వేడుకలో ప్రజా సేవకుడు ఈ కార్యక్రమ నిర్వాహకుడు పులి రాజశేఖర్ గౌడ్,తహసిల్దార్ తోట రవీందర్,స్థానిక సర్పంచ్ పేర్ల లలిత రమేష్,ఉప సర్పంచ్ ఆగపాటి రాజు,కుంటపల్లి సర్పంచ్ పెంతల సువర్ణ,గాంధీనగర్ సర్పంచ్ శ్రీనివాస్,మాజీ సర్పంచులు కందగట్ల నరహరి,గుండేటి ఎల్లయ్య, నాయకులు కుంటపల్లి ఉమాశంకర్, మునుకుంట్ల కోటేశ్వర్,రౌతు కోటేశ్వర్, బొజ్జ సురేశ్, గన్ను సంపత్, డాక్టర్ కావటి విజయ్ కుమార్,చింతం లింగమూర్తి, మునుకుంట్ల రాజు, ఇప్పకాయల రవి, మెట్టుపల్లి కుమారస్వామి, చంద్రారెడ్డి, రాజేందర్ రెడ్డి, రవిశంకర్, కుమారస్వామి, యార బాలకృష్ణ, ఇప్పకాయల మనోహర్, బిట్ల లక్ష్మణ్, నల్ల శంకర్, చందర్, నేరెళ్ల రాజేందర్, పోశాల రాజేష్, బైకాని భవాని, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, యువకులు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ధాన్యం కొనుగోళ్లు త్వరగా పూర్తి చేయాలి

- కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యాన్ని వెంటనే గోదాములు, మిల్లులకు తరలించాలి - జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**జనగామ జిల్లా ప్రతినిధి, మే 31 (ప్రజాజ్యోతి) :** జిల్లాలో కొనసాగుతున్న వరి కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సజావుగా కొనుగోళ్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. ఆదివారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో ధాన్యం కొనుగోళ్ల పురోగతిపై అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోంతో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి, కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని సంబంధిత అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటివరకు 27141 రైతుల వద్ద నుంచి 167976.430 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయగా, అందులో ఇప్పటికే 160544.830 మెట్రిక్ టన్నులను మిల్లులకు తరలించడం జరిగిందని, 26097 మంది రైతుల ఖాతాల్లోకి రూ. 312 కోట్లు జమ చేయడం జరిగిందన్నారు 136426.280 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఓపీఎంఎస్ లో నమోదు చేయడం జరిగిందన్నారు. ప్రతి మిల్లు, కేంద్రం వారీగా కొనుగోలు వివరాలు, మిల్లులకు తరలించిన ధాన్యం వివరాలు, అలాగే మిల్లుల వద్ద ఎంత అన్లోడింగ్ పెండింగ్ ఉంది అని నిశితంగా సమీక్షించారు. ధాన్యం రవాణా, నిల్వ, అన్లోడింగ్, కొనుగోలు కేంద్రాల నిర్వహణలో ఎటువంటి జాప్యం లేకుండా అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. జిల్లాలో ప్రస్తుతం 271 లారీలు అందుబాటులో ఉండగా, వాటిలో 106 లారీలు రైస్ మిల్లుల వద్ద ఆగి ఉన్నట్లు వివరించారు. గోదాములు, రైస్ మిల్లుల వద్ద నిలిచిపోయిన లారీలను వెంటనే అన్‌లోడ్ చేసి, తిరిగి కొనుగోలు కేంద్రాలకు పంపించాలని ఆదేశించారు. గోదాముల నిల్వ సామర్థ్యానికి అనుగుణంగా ధాన్యం నిల్వలను నిర్వహించాలని సూచించారు. డీఎం సీఎస్, డీసీఎస్ఓ, డిప్యూటీ తహసీల్దార్లు సమన్వయంతో లారీల కేటాయింపు చేపట్టి, రవాణా అవుతున్న ధాన్యంలో 80 శాతం ట్యాగ్ చేసిన రైస్ మిల్లులకు, 20 శాతం గుర్తించిన గోదాములకు తరలించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కాంటాలను ఎటువంటి జాప్యం లేకుండా పూర్తి చేయాలన్నారు. అదనంగా 50 ట్రాక్టర్లను ధాన్యం రవాణాకు వినియోగంలోకి తీసుకురావాలని జిల్లా రవాణా అధికారిని ఆదేశించారు. జఫర్‌గఢ్, చిల్పూర్ మండలాల్లోని పలు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ముగింపు దశకు చేరుకున్నందున, ఆయా మండలాల తహసీల్దార్లు రవాణా ఏర్పాట్లను నిశితంగా పర్యవేక్షించి, ధాన్యం తరలింపులో ఎటువంటి అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు లక్ష్యాలను నిర్దేశిత సమయంలోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాల పనితీరుపై అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ పర్యవేక్షించాలన్నారు. ఈ సమావేశంలో డీఆర్‌డీవో భాస్కర్, పౌరసరఫరాల సంస్థ డీఎం హతిరామ్, జిల్లా మార్కెటింగ్ అధికారి రామకృష్ణ, డీసీఎస్ఓ సురేష్ రెడ్డి, రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ గౌడ్, ఇతర సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మండుటెండలో మజ్జిగతో ఊరట..

- వీరశైవ సంఘం సేవలకు ప్రజల ప్రశంసలు - స్వచ్ఛంద సేవతో ఆకట్టుకున్న వీరశైవ లింగాయత్ సంఘం
- మజ్జిగ సేవ రోజు 500 మందికి చల్లని మజ్జిగ పంపిణీ







**హనుమకొండ మే 31 (ప్రజా జ్యోతి) :** హనుమకొండ చౌరస్తా లోకల్ బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో మండుటెండలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు వీరశైవ లింగాయత్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మజ్జిగ పంపిణీ సేవా కేంద్రం విశేష ఊరటనిచ్చింది. చల్లని మజ్జిగను సేవించిన చిరు వ్యాపారులు, ప్రయాణికులు, స్థానిక ప్రజలు సంఘం ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలుపుతూ సేవలను అభినందించారు. మే 8వ తేదీ నుంచి మే 31 వరకు మొత్తం 24 రోజుల పాటు కొనసాగిన ఈ కార్యక్రమంలో ప్రతిరోజూ సుమారు 500 మంది వరకు మజ్జిగను సేవించి సంతృప్తి వ్యక్తం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. మండుతున్న ఎండల మధ్య ప్రజలకు ఉపశమనం కలిగించిన ఈ సేవ కార్యక్రమం అందరికీ ఆదర్శప్రాయమని స్థానిక వ్యాపార వర్గాలు పేర్కొన్నాయి. దాతల సహకారం, సంఘం ప్రతినిధుల సమన్వయంతో గత మూడు సంవత్సరాలుగా ఈ స్వచ్ఛంద సేవ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నామని సంఘం ప్రతినిధులు తెలిపారు. ఆదివారం 31తో మజ్జిగ పంపిణీ సేవా కార్యక్రమాన్ని ముగిస్తున్న సందర్భంగా సహకరించిన ప్రతి దాతకు, సంఘం సభ్యులకు, ప్రత్యక్షంగా-పరోక్షంగా తోడ్పడిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా చలివేంద్రం నిర్వహించేందుకు అనుమతి ఇచ్చిన ఆర్టీసీ లోకల్ డిపో మేనేజర్ ధరమ్ సింగ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఆదివారం నిర్వహించిన కార్యక్రమానికి అయోధ్య ఫారన్ ఎడ్యుకేషన్ చైర్మన్ మద్దెల ప్రశాంత్, దర్గా వాస్తవ్యులు శీలం రంజిత్ కుమార్-అనూష దంపతులు స్వచ్ఛందంగా దాతలుగా స్పాన్సర్ చేయడం అభినందనీయమని నిర్వాహకులు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు పట్నం శెట్టి వీర సోమయ్య, నానం రాజయ్య, పెనాల సమ్మయ్య, కమ్మల సర్వేశ్వరరావు, పట్నం శెట్టి గౌరీ శంకర్, దుర్గం సమ్మయ్య, సాయం ఉష జ్ఞానేశ్వర్, సాయం ఈశ్వరయ్య, మారెళ్ళ ఉమా గంగాధర్, ఉప్పు శివకుమార్ (సునీల్), హనుమకొండ జిల్లా జంగమ సమాజం వర్కింగ్ ప్రెసిడెంట్ కోగిలవాయి మఠం సురేష్ బాబు, శ్రీమతి కోగిలవాయి ఉమ, మఠం రాజేష్, జూలపల్లి మఠం సతీష్ తదితరులు పాల్గొన్నారు. గత 24 రోజులుగా నిర్వహించిన ఈ సేవా కార్యక్రమానికి సంఘం గౌరవ సలహాదారు గుండవరం విధుమౌళి సమన్వయకర్తగా వ్యవహరించారు.

# వేయి స్తంభాల దేవాలయంలో చిన్మయ అమృత యాత్రకు ఘన స్వాగతం

- చిన్మయ మిషన్ అమృత మహోత్సవాల్లో భక్తి వైభవం
- ఆలయ ప్రధాన అర్చకులు గంగు ఉపేందర్ శర్మ



**హనుమకొండ మే 31 (ప్రజా జ్యోతి) :** హనుమకొండలోని చారిత్రక శ్రీ రుద్రేశ్వర స్వామి వేయి స్తంభాల దేవాలయంలో ఆదివారం చిన్మయ మిషన్ స్థాపనకు 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నిర్వహిస్తున్న అమృత మహోత్సవాల్లో భాగంగా "చిన్మయ అమృత యాత్ర" ఘనంగా చేరుకుంది.

ఈ సందర్భంగా స్వామి చిన్మయానంద వారిచే స్థాపించబడిన చిన్మయ మిషన్ అమృత ఉత్సవాల నేపథ్యంలో శ్రీ సువిరానంద స్వామి, శ్రీ తురీయానంద యజ్ఞానంద స్వామిలకు ఆలయ అధికారులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం ఉత్తిష్ఠ గణపతి దర్శనం కల్పించి, శ్రీ రుద్రేశ్వర స్వామికి పంచామృత అభిషేకం నిర్వహించారు. తదనంతరం ఆలయ నాట్య మండపంలో జరిగిన గురువందన కార్యక్రమంలో స్వామీజీలు అనుగ్రహ భాషణం చేశారు. ఈ సందర్భంగా స్వామి చిన్మయానంద చేసిన ఆధ్యాత్మిక, సామాజిక సేవలను స్మరించుకున్నారు. 1992 డిసెంబర్ 2న ఐక్యరాజ్యసమితిలో "సంక్షోభంలో గ్రహం" అంశంపై స్వామి చిన్మయానంద ప్రసంగించారని, అదే ఏడాది అమెరికా పత్రిక హిందూఇజం టుడే "హిందూ ఆఫ్ ది ఇయర్"గా సత్కరించిందని వివరించారు. అలాగే 1993లో చికాగోలో జరిగిన పార్లమెంట్ ఆఫ్ వరల్డ్ రిలిజియన్స్ శతాబ్ది సమావేశాల్లో హిందూ మత అధ్యక్షుడిగా ఎంపికయ్యారని తెలిపారు. మానవాళి, హిందూ ధర్మానికి చేసిన నిస్వార్థ సేవలకు గుర్తింపుగా 1993 ఆగస్టు 8న వాషింగ్టన్‌లో విశ్వహిందూ పరిషత్ నిర్వహించిన వరల్డ్ విజన్ కార్యక్రమంలో ఆయనను సత్కరించినట్లు పేర్కొన్నారు. 2017 మే 8న భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్వామి చిన్మయానంద జన్మ శతాబ్ది సందర్భంగా స్మారక ?100 నాణెం విడుదల చేసిన విషయాన్ని గుర్తు చేశారు. స్వామీజీలు మాట్లాడుతూ, దశాబ్దాల క్రితమే స్వామి చిన్మయానంద దేశవ్యాప్తంగా పర్యటిస్తూ హిందూ ధార్మిక చైతన్యాన్ని పెంపొందించారని, సోమనాథ్ దేవాలయం నుంచి కన్యాకుమారి వరకు పాదయాత్ర నిర్వహించి సమాజంలో ఐక్యత, ధార్మికత, ఆధ్యాత్మిక చైతన్యాన్ని వ్యాప్తి చేశారని తెలిపారు. భక్తి, జ్ఞానం, వైరాగ్యం, ధార్మికత ద్వారా హిందువులలో చైతన్యం నింపడమే ఈ అమృత యాత్ర లక్ష్యమని, కుల, వర్గ విభేదాలను విస్మరించి శాంతి, అహింస సిద్ధాంతాలతో సమాజాన్ని మేల్కొల్పడమే యాత్ర ఉద్దేశమని స్వామీజీలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి డి. అనిల్ కుమార్, ఆలయ ప్రధాన అర్చకులు గంగు ఉపేందర్ శర్మ, ఆలయ సిబ్బంది పాల్గొని స్వామీజీలకు శేష వస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు. అనంతరం పెద్ద సంఖ్యలో విచ్చేసిన భక్తులకు స్వామీజీలు ప్రసాద వితరణ చేశారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

- ఇరవై ఏళ్ల తర్వాత ఒక్కచోట చేరిన 2005-06 పదో తరగతి బ్యాచ్..
- గురువులకు ఘన సన్మానం..

పాఠశాలకు వాటర్ రిఫ్రిజిరేటర్ బహుకరణ ప్రకటన




**పర్వతగిరి, మే 31 (ప్రజాజ్యోతి) :** కాలం ఎంత దూరం తీసుకెళ్లినా పాఠశాల జ్ఞాపకాలు, స్నేహ బంధాలు ఎన్నటికీ చెరిగిపోవని మరోసారి నిరూపితమైంది. వరం గల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2005-06 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం ఆనందోత్సాహాల నడు మ ఘనంగా జరిగింది. దాదాపు ఇరవై ఏళ్ల అనంతరం ఒక్కచోట చేరిన విద్యార్థులు తమ బాల్య స్నేహాలను గుర్తు చేసుకుంటూ భావోద్వేగ క్షణాలను ఆస్వాదించారు. కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. అనంతరం పూర్వ విద్యార్థులు తమకు విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులను పూలమా లలు, శాలువాలతో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. గురువులు కూడా తమ పూర్వ విద్యార్థులను చూసి ఆనందం వ్యక్తం చేస్తూ, వారి ప్రస్తుత జీవిత ప్రస్థానాల గురించి తెలుసుకొని అభినందిం చారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు దేవేందర్ రావు, విద్యాసాగర్, పాక రమేష్, పద్మజ, రాజమణి మాట్లాడుతూ పాఠశాల రోజులలో విద్యార్థులతో గడిపిన అనుభవాలను గుర్తు చేసుకున్నారు. విద్యార్థులు సమాజంలో ఉన్నత స్థానాలకు ఎదగడం తమకు ఎంతో గర్వకారణ మని పేర్కొన్నారు. జీవితంలో ఎంత ఎత్తుకు ఎదిగినా విద్యను అందించిన గురువులను, చదివిన పాఠశాలను మరువకూడదని సూచించారు. పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ, చిన్ననాటి జ్ఞాపకాలు, తరగతి గదుల్లో జరిగిన సరదా సంఘటనలు, ఉపాధ్యాయుల బోధన, ఆటపాటలు, స్నేహితులతో గడిపిన మధుర క్షణాలను గుర్తు చేసుకుని భావోద్వేగానికి గురయ్యారు. చదువు పూర్తయ్యాక ఉద్యోగాలు, వ్యాపారాలు, కుటుంబ బాధ్యతలతో వివిధ ప్రాంతాల్లో స్థిరపడినా, తమ అందరినీ కలిపింది మాత్రం పాఠశాల అనుబంధమేనని పేర్కొన్నారు. పాఠశాల అభివృద్ధికి తమవంతు బాధ్యతగా ప్రస్తుత విద్యార్థుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని వాటర్ రిఫ్రిజిరేటర్‌ను పాఠశాలకు బహుకరిస్తామని ప్రకటించారు. ఈ నిర్ణయాన్ని ఉపాధ్యాయులు, ప్రస్తుత విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ప్రస్తుత ప్రధానోపాధ్యా యులు నవీన్ కుమార్ మాట్లాడుతూ, పూర్వ విద్యార్థులు పాఠశాల పట్ల చూపుతున్న ప్రేమ, బాధ్యతాభావం ఆదర్శనీయమని కొనియాడారు. భవిష్యత్తులో కూడా పాఠశాల అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపాధ్యాయులు దేవేందర్ రావు, విద్యాసాగర్, పాక రమేష్, పద్మజ, రాజమణి, అటెండర్ మల్లయ్య, ప్రస్తుత ప్రధానోపాధ్యాయులు నవీన్ కుమార్‌తో పాటు 2005-06 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం అందరూ కలిసి గ్రూప్ ఫోటోలు దిగుతూ ఆనాటి జ్ఞాపకాలను పదిలపరుచుకున్నారు. ఎక్కడో పుట్టి.. ఎక్కడో పెరిగి.. చదువులమ్మ ఒడిలో కలిసిన స్నేహితులు.. ఇరవై ఏళ్ల తర్వాత మళ్లీ ఒక్కచోట చేరడం నిజంగా అపూర్వ అనుభూతి" అంటూ పలువురు పూర్వ విద్యార్థులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సమ్మేళనం స్నేహబంధాల చిరస్థాయితనాన్ని, గురు-శిష్య సంబంధాల గొప్పతనాన్ని ప్రతిబింబించింది.

## పలు బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**రాయపర్తి మే 31 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలో ఇటీవల వివిధ అనారోగ్య కారణాల తో వివిధ గ్రామలలో మృతి చెందిన వారి కుటుంబాలను ఆదివారం పరామర్శించి ప్రగాఢ సానుభూతిని అందించారు. ఈ సందర్భంగా కాట్రపల్లి' గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కర్నె సోమయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా, వారి నివాసానికి వెళ్లి చిత్ర పటానికి నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించినారు. అలాగే కొండూరు గ్రామంలో ఇటీవల మృతి చెందిన శాస్త్ర బోయిన యాకయ్య తల్లి ముత్తమ్మ నా ఆరోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం పోతిరెడ్డి పెల్లి గ్రామంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకురాలు పల్లె నర్సమ్మ అనారోగ్యంతో మృతిచెందగా ఆమె చిత్రపటా నికి పూలమా లలు వేసి ఘనంగా నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు, కార్య కర్తలు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరానికి పోటెత్తిన భక్తులు

పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టిన పోలీస్ శాఖ



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మే 31 (ప్రజా జ్యోతి) :** సరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా ఆదివారం రోజు న కాళేశ్వరనికి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చిన నేపథ్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పటిష్ట భద్రతా, ట్రాఫిక్ ఏర్పాట్లు చేపట్టడం జరిగిందని జిల్లా ఎస్పి సిరి శెట్టి సంకీర్త్ అన్నారు. ఈ సందర్భంగా దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన క్యూ లైన్లలోని భక్తులను ఎస్పీ పర్యవేక్షించరు. పుష్కర ఘాట్, త్రివేణి సంగమం వద్ద భక్తుల రద్దీ అధికంగా ఉండటంతో ఎస్పీ స్వయంగా డ్రోన్ సహాయంతో పరిస్థితిని పర్యవేక్షించి భక్తుల సంఖ్యను అంచనా చేశారు. భక్తుల వాహనాలకు ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేసి వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించరు. భక్తులు సురక్షితంగా పుష్కర స్నానాలు ఆచరించేలా పోలీస్



సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహిస్తూ అవసరమైన సూచనలు అందించాలని ఎస్పీ సంకీర్త్ అన్నారు.

## కొంక మల్లయ్య కుటుంబనికి ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి సహాయం



**రాయపర్తి మే 31 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం పెరికేడు గ్రామంలో నిరుపేద కుటుంబనికి చెందిన కొంక మల్లయ్య ఇటీవల వడదెబ్బతో మరణించగా ఆదివారం వారి కుటుంబ సభ్యులను రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు పరామర్శించి, ఫౌండేషన్ తరపున ఆ కుటుంబనికి 100 కేజీల బియ్యం, 5 కేజీల ఆయిల్ క్యాన్ ను పంపిణి చేసినఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపతి శ్రీనివాస్ రెడ్డి. ఈ సహాయంను వారి కుటుంబ సభ్యులకు అందించిన రాయపర్తి మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, ఐత రామ్ చందర్, మాజీ సర్పంచ్ చిన్నల రాజబాబు, మాజీ ఎంపీటీసీ బండి రాజబాబు, గ్రామ పార్టీ మాజీ అధ్యక్షుడు బొమ్మెర వీరస్వామి, గ్రామ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి అమ్జద్ పాషా, వార్డు మెంబర్ ఆకారపు దేవి, పార్టీ ముఖ్య నాయకులు పుట్ట అశోక్, నిమ్మల రాజు, కోలుకొండ మధు, బండి నర్సయ్య, బండి ఎల్లయ్య, పుట్ట ప్రభాకర్, గ్రామస్థులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఐకెపి వివోఏల నిరవధిక సమ్మెకు బీజేపీ పార్టీ మద్దతు



**రుద్రూర్,మే 31(ప్రజా జ్యోతి)**
రుద్రూర్ మండల కేంద్రంలోని మండల సమీకృత కార్యాలయం ఎదుట ఐకెపి వివోఏలు చేపట్టిన నిరవధిక సమ్మె ఆదివారం నాటికి ఏడవ రోజుకు చేరుకుంది. ఈ సమ్మెకు బీజేపీ పార్టీ శ్రేణులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వివోఏలకు కనీస వేతనం రూ.26వేలు అమలు చేయాలని,పని భారం తగ్గించాలని, అర్హులైన వారికి సీసీలుగా పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు.అలాగే జీఓ 58ను సవరించి, వివోఏలకు రూ.20 లక్షల వరకు సాధారణ మరియు ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగుతుందని హెచ్చరించారు. ఈ సమ్మెలో అధ్యక్షురాలు జరిన, ఉపాధ్యక్షురాలు జిజియా భాయ్, కార్యదర్శి జి.స్వరూప, సహాయ కార్యదర్శి నాగరాణి, కోశాధికారి లావణ్య, జ్యోతి, బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు ఆలపాటి హరికృష్ణ, నాయకులు ఎముల గజేందర్, కటిక రామ్ రాజ్,వడ్ల సాయినాథ్, కుమ్మరి గణేష్, ఒపల్లి సాయిప్రసాద్, తీగుళ్ల రాజా వరప్రసాద్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నిజామాబాద్ రూరల్ అసెంబ్లీ ఎగ్జిక్యూటివ్ మీటింగ్ నిర్వహించిన నిజామాబాద్ రూరల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుంపల్లి మహేంధర్






**నిజామాబాద్ రూరల్ ( ప్రజా జ్యోతి ) మే 31**
నిజామాబాద్ రూరల్ యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ఎగ్జిక్యూటివ్ మీటింగు ఈరోజు మాధవ నగర్ యూత్ కాంగ్రెస్ కార్యాలయంలో అసెంబ్లీ యువజన అధ్యక్షుడు తూంపల్లి మహేందర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రూరల్ ఇంచార్జ్ కలగడ్డ శ్రీకాంత్ పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తుంపల్లి మహేందర్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో పార్టీ బలోపేతం చేయడానికి యువజన కాంగ్రెస్ నాయకులు ముందుండాలని కోరారు. రాబోయే ఎంపీటీసీ, జడ్పిటిసి, ఎన్నికల్లో అవకాశం కల్పించాలని యువజన నాయకులకు అవకాశం కల్పించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు అలాగే సొసైటీ నామినేటెడ్ పోస్టులకు కూడా యువజన నాయకులకు అవకాశం కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో సంతోష్ నిజామాబాద్ రూరల్ వైస్ ప్రెసిడెంట్ ఇర్ఫాన్, జనరల్ సెక్రటరీలు పురుషోత్తం, భూపతి, సోయబ్, రాజు, రాఘవ, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఈశ్వర్ సింగ్ మహారాజ్ 36వ పుణ్యతిథీ



**డిచ్ పల్లి ప్రజాజ్యోతి మే 31**
డిచ్‌పల్లి మండలం నడిపల్లి తండా గ్రామంలో ఈశ్వర్ సింగ్ మహారాజ్ 36వ పుణ్యతిథి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో భక్తి వాతావరణం నెలకొంది.ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జ్ఞానేశ్వర్ మౌళి మహారాజ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు, భజనలు, హోమ



కార్యక్రమాలు చేశారు . ఆయనతోపాటు గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు.జ్ఞానేశ్వర్ మళి మారాజ్ భక్తులను ఆశీర్వదించారు.అనంతరం భోగ్ బండార నిర్వహించి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా జ్ఞానేశ్వర్ మౌళి మహారాజ్ మాట్లాడుతూ బంజారాలు సన్మార్గంలో నడిచేందుకు గురువుల అడుగుజాడల్లో నడుస్తూ సన్మార్గాన్ని అలవర్చుకోవాలని తమ జాతి అభివృద్ధికి తోడ్పడాలని మంచి చదువులు చదివి ఉన్నత స్థాయిలో ఎదగాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు గ్రామ బాదావత్ వెంకటరామ్ నాయక్, కార్బరీ బజాజ్ గులాబ్,పెద్దలు బాదావత్ రఘునాథ్, పవర్ మాంజి, సర్పంచ్ పవర్ శాంతిలాల్, ఉప సర్పంచ్ బాదావత్ గణేష్ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఉపాధి కూలీలకు రోజుకు
# 600 రూపాయలు కూలి ఇవ్వాలి: సిపిఐ డిమాండ్




**కోటగిరి, మే 31, ప్రజా జ్యోతి.**
కోటగిరి మండల కేంద్రంలోని యశశ్రీ స్కూల్లో సిపిఐ మండల విస్తృత సమావేశం ఏ.విట్టల్ గౌడ్ అధ్యక్షతన ఆదివారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్, సిపిఐ బాన్సువాడ నియోజకవర్గం ఇంచార్జ్ దుబాస్ రాములు మాట్లాడుతూ జాతీయ ఉపాధి హామీ పథకంలో ప్రవేశపెట్టిన ఫేస్ రికగ్నైజేషన్ విధానంతో



కూలీలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు యాప్ కూలి ముఖాన్ని గుర్తించలేక అధికారులు పలుమార్లు ప్రయత్నించిన ఫోటో క్యాప్చరింగ్ కాకపోవడంతో సమయం వృధా అవుతున్నది పనిచేస్తున్న కూలీలకు త్రాగునీరు ఎండలకు తట్టుకోవడానికి ఇతర ఏర్పాటు చేయడంలో విఫలమవుతున్నారు పెరిగిన ధరలను దృష్టిలో పెట్టుకొని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు సంవత్సరానికి 200 రోజుల పని కల్పించడంతోపాటు రోజుకు 600 రూపాయలు కూలి ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో రైతాంగం పండించినటువంటి వడ్లను కొనుగోలు చేసి మద్దతు ధర పెంచాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు ఈ సమావేశంలో సిపిఐ మండల నాయకులు నల్ల.గంగాధర్, సిపిఐ మండల కార్యదర్శి కొట్టే. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఏడవరోజుకు చేరిన వివో ఎలా ధర్నా

**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి ) మే 31**
ఆరాకోర వేతనాలతో జీవనం సాగించడం కష్టంగా మారిందని పేర్కొంటూ ఇందల్వాయి మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా విఓఏలు కు కనీస వేతనం వేతనం 26,000 ప్రకటించాలని జీవిత బీమా వర్తింపచేయాలని 58 జీవోను రద్దు చేయాలని అధ్యక్షురాలు అన్నారు ప్రస్తుత ధరల పరిస్థితుల్లో కుటుంబ పోషణ భారంగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటి అద్దెలు చెల్లించలేక, నిత్యావసర సరుకులు కొనలేక, పిల్లలకు మెరుగైన విద్య అందించలేక ఇబ్బందులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న వీరికి ప్రభుత్వం వెంటనే స్పందించి వివో ఎలా వేతనాలను పెంచి ఆదుకోవాలని కోరారు. అనంతరం వివో ఎలా అధ్యక్షురాలు సరళమాట్లాడుతూ విఓఏలను హెచ్ఆర్ ఉద్యోగులుగా గుర్తించి నెలకు రూ.26 వేల వేతనం చెల్లించాలని, విధి నిర్వహణలో ప్రమాదాలు సంభవించిన సందర్భాల్లో రూ.20 లక్షల ప్రమాద బీమా కల్పించాలని డిమాండ్ చేశారు. తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జె రాధిక. సువర్ణ. స్వప్న. మమత. అజిత. సౌమ్య. స్వప్న పాల్గొన్నారు



## ఆర్టీసీ డ్రైవర్ శ్రామికన్ పోస్టుల భర్తీ సర్టిఫికెట్ వెరిఫికేషన్‌లో
# ఐటిఐ సర్టిఫికెట్ ఉంటేనే అర్హులని ఇంటర్మీడియట్ ఒకేషనల్ సర్టిఫికెట్ ఉంటే అర్హులు కాదని వారిని కొట్టేశారని దరఖాస్తుదారులు



**నిజామాబాద్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి, మే 30, ప్రజా జ్యోతి.**
హైదరాబాద్ మేడ్చల్ పోలీస్ క్యాంప్ కార్యాలయంలో సర్టిఫికేషన్ వెరిఫికేషన్ లో ఆర్టీసీ తెలంగాణ రాష్ట్రంలో డ్రైవర్ శ్రమకం పోస్టుల భర్తీకి నియామకాన్ని దరఖాస్తుల స్వీకరించింది వాటిలో 20 రోజుల నుండి కండ్లకోయ మేడ్చల్ పోలీస్ ట్రైనింగ్ కాలేజీలు సర్టిఫికెట్ వెరిఫికేషన్ జరుగుతుంది. శ్రామికన్ పోస్టుల్లో ఐటిఐ, లేదా ఇంటర్మీడియట్ ఒకేషనల్ ఎలక్ట్రిషన్ సర్టిఫికెట్ రెండు సంవత్సరాలు కోర్సు చేసి ట్రైనింగ్ పొందిన వాళ్ళు ఉన్నారు ఈ వెరిఫికేషన్ లో ఈ సర్టిఫికెట్ పనికిరాదని పోలీస్ అధికారులు నిర్ధారించి నాట్ క్వాలిఫైడ్ అని పంపిస్తున్నారు. ఇది కూడా ప్రభుత్వమే ఏర్పాటు చేసిన ఇంటర్మీడియట్ ఒకేషనల్ కోర్సు ప్రవేశపెట్టింది దాదాపు ఐటిఐ తో సమానం ఈ సర్టిఫికెట్ కేంద్రంలో రైల్వేలో అప్రెంటిస్ కోసం కానీ ఉద్యోగం కోసం కానీ దరఖాస్తు చేసుకుంటే వారి స్వీకరిస్తున్నారు వీడు కూడా అదే విధంగా అప్లై చేసుకుంటే ఆర్టీసీలో కూడా స్వీకరించుకున్నారు సర్టిఫికేషన్ వెరిఫికేషన్ వచ్చేసరికి ఈ సర్టిఫికెట్ పనికి రాదని చెప్తున్నారు ఇది ఎంతవరకు న్యాయమని దరఖాస్తు చేసుకున్న వారు వాపోతున్నారు ఇంటర్మీడియట్ ఒకేషనల్ ఎలక్ట్రిషన్ సర్టిఫికెట్ తో పాలిటెక్నిక్ కళాశాలలో చదువుకుంటే రెండో సంవత్సరంలో డైరెక్టా జాయిన్ కావచ్చు అలాంటి సర్టిఫికెట్ను ఇది పనికిరాదని ఆర్టీసీ అధికారులు పోలీస్ ఎంక్వయిరీ అధికారులు చెప్పడం చాలా తప్పు లేదా సర్టిఫికెట్ల వెరిఫికేషన్ లో సంబంధిత విద్యాశాఖ అధికారులు కూడా ఉండాలని దరఖాస్తుదారులు తెలియజేశారు మేము కూడా ఎన్నో సంవత్సరాల సంధి ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్నాము దరఖాస్తు చేసుకున్నాము దరఖాస్తులు ఆన్లైన్లో చూయించింది ఇప్పుడు వేరులేమో సర్టిఫికెట్ పనికిరాదు అంటున్నారు మా పరిస్థితి ఏంటి అని ఆందోళన చెందుతున్నారు. ఇది ప్రవేశపెట్టిన కోర్సుల ప్రభుత్వం అప్పట్లో ఏ విధంగా ప్రవేశపెట్టింది సర్టిఫికెట్ పనికిరానప్పుడు మాకెందుకు మేము చదువుకోలేదా మేము గవర్నమెంట్ కాలేజీలోనే చదువుకున్నాం కదా అంటూ దరఖాస్తులు పేర్కొన్నారు వివిధ రంగాల్లో వివిధ ఉద్యోగాలు ఈ సర్టిఫికెట్ పనిచేస్తుంది ఆర్టీసీలో మట్టుకు ఎందుకు పనిచేయడం లేదని వివిధ జిల్లాల నుంచి వచ్చిన దరఖాస్తుదారులు పేర్కొన్నారు తిరిగి వారు ఏం చేయలేక సమాచార చట్టం ద్వారా ప్రశ్నిస్తామని లేదా కోర్టు నాశనం ఇస్తామని మరియు సీఎం క్యాంపు కార్యాలయం ముందల ధర్నా కూడా నిర్వహిస్తామని తెలియజేశారు ఈ సర్టిఫికెట్ పనికిరానప్పుడు మా భవిష్యత్తు ఏంటి అని ప్రశ్నిస్తున్నారు దీనికి సమాధానం చెప్పవలసిన ప్రభుత్వం ఏమి సమాధానం చెబుతుందో వేచి చూద్దాం మరియు ఆర్టీసీ సిబ్బంది అధికారులు సర్టిఫికేషన్ వెరిఫికేషన్ అధికారులు ఒకేషనల్ సర్టిఫికెట్ను ఐటిఐ ఈక్వల్గా పరిగణించాలని కోరుకుంటున్నారు లేదా కోర్టు ఆశ్రయిస్తామన్నారు ఈ పనికిరాని సర్టిఫికేట్ ఎందుకు మాకు రెండు కోట్ల పిటిషన్ వేస్తామని ఒక 100 మంది దరఖాస్తుదారులు సూచించారు మరి ఆర్టీసీ సిబ్బంది మరి సర్టిఫికేషన్ వెరిఫికేషన్ సిబ్బంది తీసుకుంటారు చూడాలని ఉంది ఈనెల 8 వరకు సర్టిఫికేషన్ వెరిఫికేషన్ నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు ఆ లోపల దీనికి సంబంధించిన ఐటిఐ ఒకేషనల్ కోర్సు ఒకటే అని ప్రభుత్వం చెప్పిన ఆర్టిసి సిబ్బంది పోలీస్ వెరిఫికేషన్ అధికారులు ఇలా ఎందుకు తెలియజేస్తున్నారు వారి దరఖాస్తులను కొట్టివేస్తున్నారు అని వారు తెలియజేశారు అలా ఉంటే ఆన్లైన్లోనే దరఖాస్తు స్వీకరించదు కదా ఆ దరఖాస్తు ఎందుకు స్వీకరించింది దానిపై విచారణ కొనసాగించాలని వారు పట్టుపట్టారు ఎలాగైనా గాని సర్టిఫికేషన్ వెరిఫికేషన్ అయ్యే లోపల సమాచార హక్కు ద్వారా సీఎం క్యాంప్ కార్యాలయానికి వెళ్లి సీఎం కలిసి అడుగుతామని వివిధ జిల్లాల నుంచి వచ్చిన దరఖాస్తుదారులు పేర్కొన్నారు. ప్రభుత్వానికి ఈ పనికిరాని సర్టిఫికెట్ మాకు ఎందుకని జరుగుతుందని సీఎం ఉ ఒదని తెలియజేస్తామన్నారు. ఎన్నో ఎందుకు ఎదురు చూస్తున్న నోటిఫికేషన్ నోటి దాకా వచ్చిన జాబును ఎదురు చూస్తూ వస్తది మా ఆశతో వేయికళ్లతో చూస్తున్నామన్నారు. ఇట్టి విషయంలో ప్రభుత్వం ఆర్టీసీ మంత్రి పొన్నాల ప్రభాకర్ సీఎం గారు కలిసి నిర్ణయం తీసుకోవాలని కోరుచున్నారు లేదా ధర్నాకు దిగడానికి సిద్ధంగా ఉన్నామని వారు తెలిపారు మాకు న్యాయం జరగాలి మాకు కూడా ఐటిఐ తో ఈక్వల్ గా తీసుకోవాలి లేకపోతే కోర్స్ ఎందుకు పెట్టారు అని అడుగుతున్నారు ఇక ఆర్టీసీ సిబ్బంది పోలీస్ వెరిఫికేషన్ ఎలాంటి చర్యలు తీసుకుంటారు దాన్ని బట్టి కోర్టులో కేసు వేసి క్యాంప్ ఆఫీస్ కార్యాలయం వద్ద ధర్నా చేసి మాకు న్యాయం జరిగేలా చూడాలని కోరుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల నుంచి వచ్చిన దరఖాస్తుదారులు పేర్కొన్నారు.


TSRTC Recruitment 2025 Notification, Last Date to Apply for 1743 Driver and Shramiks

*TSRTC Notification 2025 has been released to fill 1743 vacancies for Drivers and Shramiks posts. Interested and eligible candidates can apply online for TSRTC Recruitment 2025 till 28th October 2025 (5 pm).*




# ఐఐఐటీ బాసర 2026 ఫలితాల్లో బిబిపేట్ బాయ్స్ హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ


CHEGUNTLA DHANUSH


DUBBOLLAH ARSHINI


POORNA CHANDANA


YERRA HARSHAVARDAN


KAPPERA HARSHINI


KYATHAM HEMANTH

## ఐఐఐటీ బాసరకు ఎంపికైన ప్రతిభావంతులు - సాధించిన ఎస్ఎస్‌సి (రూజ) మార్కులు

| క్రమ సంఖ్య | విద్యార్థి పేరు | సాధించిన ఎస్ఎస్‌సి మార్కులు |
|---|---|---|
| 1 | చేగుంట్ల ధనుష్ | 570 మార్కులు |
| 2 | దుబ్బొల్ల హర్షిణి | 568 మార్కులు |
| 3 | పూర్ణ చందన | 568 మార్కులు |
| 4 | ఎర్ర హర్షవర్ధన్ | 565 మార్కులు |
| 5 | కప్పెర హర్షిణి | 562 మార్కులు |
| 6 | క్యాథం హేమంత్ | 562 మార్కులు |

**బీబీపేట్ ప్రజా జ్యోతి మే 31**
బిబిపేట్ మండల కేంద్రంలోని తిమ్మయ్య గారి సుశీల నారాయణరెడ్డి ప్రాథమిక ఉన్నత పాఠశాల విద్యార్థులు విద్యారంగంలో సరికొత్త చరిత్ర సృష్టించారు. 2026 విద్యా సంవత్సరానికి గాను ప్రతిష్టాత్మక ఐఐఐటీ బాసర మొదటి దశ ప్రవేశాల్లో ఈ పాఠశాలకు చెందిన ఆరుగురు (6) విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి సీట్లు సాధించారు. లక్ష్యం వైపు నడిపించిన గురువులు, ప్రధానోపాధ్యాయులు మూల రవీంద్రారెడ్డి ఈ అద్భుత విజయంపై పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ మూల రవీంద్రారెడ్డి మాట్లాడుతూ.. "ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రైవేట్ సంస్థలకు ఏమాత్రం తీసిపోరని మా పిల్లలు నిరూపించారు. విద్యార్థుల నిరంతర కఠిన శ్రమ, పట్టుదల, డిజిటల్ విద్యా వనరుల వినియోగం మరియు ఉపాధ్యాయ బృందం అందించిన అంకితభావంతో కూడిన మార్గదర్శకత్వమే ఈ చారిత్రాత్మక విజయానికి మూలస్తంభాలు" అని కొనియాడారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ దాత శ్రీ తిమ్మయ్యగారి సుభాష్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల కృషి అమోఘము అని ఉపాధ్యాయులను కొనియాడారు.పాఠశాల అత్యాధునిక భవన నిర్మాణ దాత శ్రీ తిమ్మయ్యగారి సుభాష్ రెడ్డి ఈ ఘనత సాధించిన ఆరుగురు విద్యార్థులను, వారిని తీర్చిదిద్దిన ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ:గ్రామీణ ప్రాంత విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి వసతులు, సరైన విద్యా అవకాశాలు కల్పిస్తే వారు అద్భుతాలు సృష్టిస్తారని ఈ రోజు రుజువైంది. నా తల్లిదండ్రుల పేరిట నిర్మించిన ఈ సరస్వతీ నిలయం నుండి ఇంతమంది ప్రతిభావంతులు ఐఐఐటీ బాసరకు ఎంపిక కావడం నాకు అత్యంత సంతోషాన్ని, గర్వాన్ని ఇస్తోంది. ఈ విజయ ప్రస్థానం ఇక్కడితో ఆగకూడదు అని విద్యార్థులంతా భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించి, సమాజానికి ఆదర్శంగా నిలవాలి అని విద్యార్థులను కొని ఆడారు. పాఠశాల అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ (రూూజ) చైర్మన్ శ్రీమతి సదాల స్రవంతి గారు విద్యార్థులకు, వారికి నిరంతరం అండగా నిలిచిన తల్లిదండ్రులకు మరియు ప్రతిభను వెలికితీసిన ఉపాధ్యాయులకు ప్రత్యేక అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలియజేశారు.గ్రామీణ ప్రాంత ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటూ, ఒకే విద్యా సంవత్సరంలో ఆరుగురు విద్యార్థులు ఐఐఐటీ సీట్లు సాధించడం పట్ల స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యాధికారులు మరియు బిబిపేట్ గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

# జలసాధన సమితి రౌండ్ టేబుల్ సమావేశం
## - గోదావరి జలాలు కామారెడ్డికి రావాలి - జలసాధన సమితి కార్యాచరణ

**కామారెడ్డి ప్రతినిధి మే 31 (ప్రజాజ్యోతి)**
రౌండ్ టేబుల్ సమావేశం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కర్షక బీఈడీ కళాశాలలో జల సాధన సమితి కామారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో 20, 21, 22 ప్యాకేజీలో భాగంగా 22వ ప్యాకేజీ పనులు సాగటం లేదని, ఆ పనులు వెంటనే ప్రారంభించాలని కామారెడ్డి లో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశం తీర్మానించింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా 21, 22 ప్యాకేజీలను మార్చినటువంటి కెసిఆర్ ప్రభుత్వం ఎట్లాంటి నిధులు వెచ్చించకుండా తాత్సారం చేసింది. ఇప్పటికే పుష్కర కాలం గడిచిపోయింది.ప్రస్తుత ప్రభుత్వం కూడా ఈ ప్రాజెక్టుకు నిధులు కేటాయించకుండా కామారెడ్డి,ఎల్లారెడ్డి ప్రాంత ప్రజలను మోసం చేస్తుందనీ అన్నారు.ఈ సమావేశంలో ప్రధాన వక్తగా మాట్లాడిన రిటైర్డ్ ఇంజనీర్ గోపాల్ కేవలం ఈ ప్రాంత ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యంతో, నిధులు ఇవ్వకపోవడంతో మాత్రమే ఈ ప్రాజెక్టు పనులు సాగటం లేదని 20వ ప్రాధాన్యతగా ఈ ప్రాజెక్టును నిర్ణయించిందని, దాని కోసం ఈ ప్రాంత ప్రజలు ఉద్యమిస్తేనే తప్ప పనులు ప్రారంభం కావని అన్నారు. కేవలం 2000కోట్లతో మాత్రమే పూర్తయ్యే ఈ ప్రాజెక్టును ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని తెలిపారు. వేలాది కోట్ల రూపాయలతో ఇతర ప్రాజెక్టులకు కేటాయించుకుంటున్న ప్రభుత్వం ఈ ప్రాజెక్టును నిర్లక్ష్యం చేస్తోందని అన్నారు. అందుకే ఈ ప్రాంత రైతాంగం ప్రభుత్వాలు చేస్తున్న మోసాల నుండి బయటపడి సరైన విధంగా ఉద్యమించాలని తెలియజేశారు.ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో మరొక వక్త రిటైర్డ్ ఇంజనీర్ లక్ష్మీనారాయణ..! మాట్లాడుతూ



కేసీఆర్ ప్రభుత్వం కాలేశ్వరం ప్రాజెక్టు పేరున తెలంగాణ డబ్బులు పూర్తిగా తన సొంతంగా వాడుకున్నాడని తన ఫామ్ హౌస్ కు చుట్టుపక్కల ఉన్నటువంటి భూములను కొనుగోలు చేసి ఆ ప్రాంతానికి కాలేశ్వరం నీళ్లు తెచ్చుకున్నాడని తెలియజేశారు. నిర్లక్ష్యంతో ఈ ప్రాంత రైతులు మోసపోతున్నారని దానికి ప్రజాప్రతినిధులు బాధ్యత వహించాలని, ఇప్పటికైనా ఈ ప్రాంత ప్రజలు రైతాంగం మేల్కొని ప్రభుత్వాల పై ఒత్తిడి తీసుకురావాలని తెలియజేశారు.ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు.హన్మండ్లు మాట్లాడుతూ గత 2005 సంవత్సరంలో బిబిపేట చెరువు నుండి నిజామాబాద్ కలెక్టరేట్ వరకు ఐక్యవేదిక ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించిన నిజామాబాద్ కలెక్టర్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు, ఈ ప్రాంతానికి గోదావరి జలాలే అత్యంత ప్రాముఖ్యమైనటువంటి విషయమని 22వ ప్యాకేజీని పూర్తి చేస్తేనే ఈ ప్రాంత రైతులు సుభిక్షంగా ఉంటారని తెలియజేశారు. అధ్యక్ష వర్గం కన్వీనర్ జగన్నాథం మాట్లాడుతూ..! ఒకప్పుడు ఈ ప్రాంతానికి నీళ్లు రావని చెప్పినటువంటి నాయకులు తాగునీరు, సాగునీరు కోసం షబ్బీర్ అలీ చేసిన ప్రయత్నాన్ని అభినందించారనీ అదేవిధంగా ఈ 22వ ప్యాకేజీకి తగిన నిధులు ఏర్పాటు చేసి పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. కో కన్వీనర్ ఫిరంగి రాజేశ్వరి మాట్లాడారు ఈ ప్రాంత ప్రజలు చాలా సమస్యలు ఎదుర్కోవడం జరుగుతుందని, ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని, తప్పక ఉద్యమిస్తేనే రైతులు బాగుపడతారని మండల కమిటీలు ఏర్పాటు చేసుకొని ఉద్యమించాలని కోరారు. కన్వీనర్ వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ 20 సంవత్సరాలుగా గోదావరి నీళ్ల కోసం ఉద్యమిస్తున్న ప్రభుత్వాలు పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని వెంటనే 22 ప్యాకేజీ పనులు ప్రారంభించాలని కోరారు.ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో సిపిఐఎం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్, జిల్లా బిఎల్ఎఫ్ నాయకులు సిరిగాద సిద్దరాములు, రిటైర్డ్ హెడ్ మాస్టర్ పీవీఎస్ఎన్ రాజు, కే శ్రీనివాస్. పి ఆంజయ్య, వెంకట లక్ష్మి, అనసూయ వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## పీఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ ముస్లాపూర్ విద్యార్థులు బాసరా ఐఐఐటికి ఎంపిక





**అల్లాదుర్గం మే 31 (ప్రజాజ్యోతి)**
అల్లాదుర్గం... మండలంలోని పీఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ ముస్లాపూర్ పాఠశాలకు చెందిన 7 మంది విద్యార్థులు బాసరా ×××లో ప్రవేశానికి ఎంపిక కావడం పాఠశాలకు గర్వకారణమని హెచ్ఎం రమేష్ అన్నారు.. సందర్భంగా మాట్లాడుతూ పాఠశాల నుండి ఎంపికైన విద్యార్థులు 1. నేహా 2. నందు 3. దుర్గప్రసాద్ 4. భువనేశ్వరి 5. సాయికుమార్ 6. నవప్రసన్న 7. అంజయ్య ను అభినందించారు. వారి కృషి, పట్టుదల మరియు ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం వల్ల ఈ విజయం సాధ్యమైందని,భవిష్యత్తులో కూడా ఉన్నత లక్ష్యాలను సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.పాఠశాల ఉపాధ్యాయ బృందం కూడా విద్యార్థులను ప్రశంసిస్తూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.. ఈ విజయం పాఠశాలలో చదువుతున్న ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. విద్యార్థుల ఈ అద్భుత విజయంపై అధికారులు, తల్లిదండ్రులు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## సాంకేతిక నైపుణ్యాలే విద్యార్థుల ప్రగతికి సోపానాలు



**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)**
మారుతున్న కాలానికి అనుగుణంగా కృత్రిమ మేధస్సు, డిజిటల్ అభ్యాసన సాంకేతికత భవిష్యత్తు విద్యావిధానానికి దిక్సూచిగా మారనున్నాయని బీవీఆర్ఐటీ విద్యాసంస్థల అధినేతలు స్పష్టం చేశారు. జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం హైదరాబాద్, తెలంగాణ ప్రభుత్వ సంయుక్త సహకారంతో నర్సాపూర్ పట్టణ సమీపంలోని బీవీఆర్ఐటీ కళాశాలలో పాఠశాల విద్యార్థుల కోసం నిర్వహించిన కృత్రిమ మేధస్సు–డిజిటల్ అభ్యాసన ఐదు రోజుల ప్రత్యేక శిక్షణా సదస్సు ఆదివారం ముగిసింది. విద్యాసంస్థల సంచాలకులు డా.కే. లక్ష్మీ ప్రసాద్, ఆచార్యులు మాట్లాడుతూ.. విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుంటూ నూతన ఆవిష్కరణల వైపు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సులో విషయ నిపుణులుగా వ్యవహరించిన సాయికిరణ్, చంద్రకళలు కృత్రిమ మేధస్సు యొక్క ప్రాధాన్యతను, నిత్యజీవితంలో వాటి ఉపయోగాలను విద్యార్థులకు ప్రయోగాత్మకంగా వివరించారు. ముగింపు వేడుకల్లో భాగంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలను అందజేశారు.



## తీరని సంతాన వేదన: మహిళ బలవన్మరణం

**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** పెళ్లయి ఇన్నేళ్లయినా పిల్లలు కలగలేదనే ఆవేదన ఓ మహిళను బలవన్మరణానికి పురిగొల్పింది. ఆదివారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని రెడ్డిపల్లి గ్రామానికి చెందిన కట్ట ఊర్మిళ (48) గత కొంతకాలంగా సంతానం లేదనే తీవ్ర మానసిక క్షోభతో బాధపడుతోంది. ఈ క్రమంలో శనివారం మధ్యాహ్నం చేనుకు వెళ్తానని ఇంటి నుంచి వెళ్లిన ఆమె, గ్రామ సమీపంలోని ఊరకుంటలో దూకి తనువు చాలించింది. సాయంత్రం కుంటలో శవం తేలుతుండటాన్ని గమనించిన స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. మృతదేహాన్ని నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా.. భార్య మరణంపై ఎలాంటి అనుమానాలు లేవని భర్త కట్ట రామయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు.

## దుర్గమ్మ నిలువ నిడలేదు తల్లి

**- ఏడుపాయల టీ జంక్షన్ వద్ద బస్ షెల్టర్ ఏర్పాటు చేయాలి**
**- భక్తుల మోర ఆలకించిదేవరు.? - ఆర్టీసీ స్పందిస్తుందా.?**

**కొల్చారం (ప్రజాజ్యోతి ) మే 31 :**
ఏడుపాయల వనదుర్గ భవాని ఆలయం కు వస్తున్న భక్తులకు నిలవ నీడ లేదు..ప్రతి నిత్యం తెలంగాణ లోనే ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వన దుర్గ భవాని మాతను దర్శించుకోవడానికి సూదుర ప్రాంతాలనుండి విచ్చేస్తున్న భక్తులకు బస్టాండ్ లేక





ఇబ్బందులకు గురవుతున్నారు. వారంతపు సెలవులు కావడం తో భక్తులు హైదరాబాద్ తో పాటు ఆయా జిల్లాల నుండే కాకుండ మహారాష్ట్ర కర్ణాటక ల నుండి అత్యధిక సంఖ్యలో వచ్చిన భక్తులు తిరిగి ప్రయాణం చేసేందుకు ఏడుపాయల టీ జంక్షన్ వద్ద బస్సు కోసం నిలువడానికి బస్ షెల్టర్ లేకపోవడంతో ప్రయాణికులు చెట్ల దగ్గర, షాపుల దగ్గర తీవ్రమైన ఎండలో వేచి ఉండాల్సిన దుస్థితి నెలకొంది . టీ జంక్షన్ వద్ద బస్సు సెంటర్ ఏర్పాటు చేసినట్లయితే ఏడుపాయల దుర్గ భవాని మాతను దర్శించుకొను టకు వస్తున్న ప్రయాణి కులకు నిలువడానికి నీడ ఉంటుందని ప్రయాణికులు, భక్తులు వాపోతున్నారు. ఇకనైనా మెదక్ ఆర్టీసీ డిపో మేనేజర్ స్పందించి ఏడుపాయల టీ జంక్షన్ వద్ద బస్సు షెల్టర్ ఏర్పాటు చేయాలని ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు.

## టోల్ ప్లాజా వద్ద రోడ్డుపై పండ్లు అమ్మకాలతో ట్రాఫిక్ జామ్

- టోల్ ప్లాజా అధికార నిర్లక్ష్యంతోనే ట్రాఫిక్ జామ్ కావడంతో పలు వాహనదారులకు ఇబ్బందులు
- మార్కెట్ కమిటీ యాడ్ ఉన్న లేనట్లుగా నిరుపయోగంగా మారింది
- ఏం లే తర్వాత మార్కెట్ కమిటీ ఏర్పాటు అయినా రోడ్లపై మార్కెట్ యార్డులు నడుస్తున్నాయి







**మనోహరాబాద్, మే 31 ( ప్రజా జ్యోతి )**
మెదక్ జిల్లా మనోహరాబాద్ టోల్ ప్లాజా వద్ద జాతీయ రహదారిపై పండ్ల అమ్మకాలతో విపరీతమైన ట్రాఫిక్ జామ్ కావడంతో పలు వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆదివారం కావడంతో నిజామాబాద్ వైపు నుంచి హైదరాబాద్ వైపు వస్తున్న భారీ వాహనాలు ట్రాఫిక్ గా జామ పలు వాహన లోకల్ వారికి ఇబ్బందులు కలిగిస్తున్నాయని పలువురు ఆరోపిస్తున్నార. ఇది ఇలా ఉ ఒడగా నిత్యం మనోహరాబాద్ టోల్ ప్లాజా వద్ద జాతీయ రహదారిపై వాహనదారులకు తప్పని తిప్పలు పట్టించుకోని నాధుడే కరువైయాడని పలువురు వాపోతున్నారు. ఇలా రోజురోజు రోడ్డుపై పండ్ల అమ్మకాలు చేస్తూ ట్రాఫిక్ జామ్ చేస్తున్నారని అయినా టోల్ ప్లాజా అధికారులు పట్టించుకోకపోవడం నిర్లక్ష్యమని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ ఏళ్ల నుంచి పెండింగ్ లో ఉండి ఇప్పుడు చైర్మన్ ఎన్నికైన తర్వాత మార్కెట్ కమిటీ లో పండ్ల అమ్మకాలు జరగకుండా రోడ్లపై ఎందుకు జరుగుతున్నాయని పలు విమర్శలు చేస్తున్నారు. ఏ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎన్నికైన చిత్తశుద్ధి లేకుండా ఇలాగనే ఉంటది అని పలువురు వాపోతున్నారు మార్కెట్ కమిటీ చైర్మన్గా ఒక రెడ్డిని ఏర్పాటు చేసినాక కూడా ఇందులో భాగంగా హిస్టారీతిలో తనదైన శైలిలో ప్రవర్తించడం సరికాదని పలువురు విమర్శిస్తున్నారు. గజ్వేల్ నియోజకవర్గం ఇన్చార్జి తూముకుంట నర్సారెడ్డి అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటూ తనదైన శైలిలో తప్పుడు అగ్రికల్చర్ కార్పొరేషన్ చైర్మన్ గా ఎన్నిక చేశారని పలు విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా మనోరాబాద్ టోల్ ప్లాజా వద్ద రోడ్డుపై దుకాణాలు ఎత్తివేసి ట్రాఫిక్ నిబంధనలు ఎత్తివేయాలని పలువురు కోరుతున్నారు ఇప్పటికైనా మార్కెట్ కమిటీ చైర్మన్ రోడ్డుపై దుకాణ సముదాయాలను ఎత్తివేసి మార్కెట్ యార్డులో ఏర్పాటు చేయాలని పలువురు కోరుచున్నారు. మార్కెట్ యార్డ్ లో అమ్మకాలు జరగకపోతే తన వంతు బాధ్యతగా తన అందిన కాడికి దోచుకున్నట్లు పలువురు విమర్శిస్తున్నారు దీంట్లో భాగంగా గజ్వేల్ నియోజకవర్గం ఇన్చార్జ్ నర్సారెడ్డి భాగం పెద్దదని పలువురు వాపోతున్నారు

## సేకరించిన ధాన్యం ఎప్పటికప్పుడు మిల్లులకు తరలింపు

- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్
- ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లు సరిపడా వాహనాలు అందుబాటులో ఉంచాలి
- 65,116 మంది రైతుల నుండి3,11,238.640 ధాన్యం కొనుగోలు
- 47,463 మంది రైతులకు 512.87 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలలో జమ
- 40 కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు పూర్తి
- మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

**మెదక్ (ప్రజాజ్యోతి ) మే 31 :**
రైతుల నుంచి సేకరించిన ధాన్యం ఎప్పటికప్పుడు మిల్లులు, గోదాములకు తరలించేలా చర్యలు తీసుకోవాలని, సంబంధిత ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లు ధాన్యం తరలించేందుకు సరిపడా వాహనాలు సమకూర్చాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ధాన్యం కొనుగోలు నిర్వహణపై కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈరోజు వరకు 65,116 మంది రైతుల నుండి 3,11,238.640 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని 47,463 మంది రైతులకు 512.87 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగిందన్నారు.ఇప్పటి వరకు 40 కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు పూర్తిచేసి ముగించడం జరిగిందని వివరించా రు.కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుంచి సేకరించిన ధాన్యానికి సంబంధించి ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ ఎప్పటికప్పుడు పూర్తి చేస్తున్నట్లు కొనుగోలు కేంద్రాల్లో రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని త్వరగా తూకం వేసి మిల్లులకు తరలించేలా పటిష్ట చర్యలు తీసు కుంటున్నట్లు రైతులకు క్షేత్ర స్థాయిలో ఇబ్బందులు



తలెత్తకుండా సమగ్ర కార్యాచరణ ద్వారా ముందుకు పోతున్నా మన్నారు... రైతులు ఆందోళన చెందకుండా ధైర్యంగా ఉండాలనీ స్పష్టం చేశారు. తూకం వేసిన ధాన్యం లోడింగ్ చేయడం కోసం హమాలీల సంఖ్య పెంచుకుని కొనుగోళ్ల ప్రక్రియ త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు చేపట్టామన్నారు.

## పదవిలో ఉన్నా లేకున్నా ప్రజల సేవలోనే

**- గణేష్ నగర్‌లో ఉచిత మెడికల్ క్యాంపు - సౌకర్యాలు కల్పించిన మాజీ కౌన్సిలర్ కెమ్మసారం ప్రవీణ్**

**సిద్దిపేట, మే 31(ప్రజాజ్యోతి):;**
ప్రజలకు సేవ చేయడం తన అదృష్టంగా భావిస్తున్నానని సిద్దిపేట 26 వ వార్డు మాజీ కౌన్సిలర్ కెమ్మసారం ప్రవీణ్ అన్నారు. సిద్దిపేట పట్టణంలోని గణేష్ నగర్‌లో విశ్వ ఆసుపత్రి, హసిని డెంటల్ ఆసుపత్రి ఆధ్వర్యంలో 26, 27 వార్డుల ప్రజల కోసం ఆదివారం ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ ప్రవీణ్ మాట్లాడుతూ గతంలో కూడా కిమ్స్ ఆసుపత్రి హైదరాబాద్ వారి సహకారంతో వార్డు ప్రజలకు ఎండోస్కోపీ, అల్ట్రాసౌండ్ వంటి పలు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ప్రస్తుతం తీవ్ర ఎండల నేపథ్యంలో ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ ఉచిత మెడికల్ క్యాంపును ఏర్పాటు చేసినట్లు





చెప్పారు.క్యాంపులో ప్రజలకు బీపీ, షుగర్ పరీక్షలతో పాటు దంత వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచిత మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఎండాకాలంలో అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లవద్దని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే శరీరానికి తగినంత నీరు అందేలా ఎక్కువగా ద్రవ పదార్థాలు తీసుకోవాలని కోరారు. రాబోయే రోజుల్లో కూడా ప్రజలకు సేవ చేయడంలో మరింత ముందు ఉంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మి, డా. యోగేష్, వార్డు సభ్యులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు

## చదువుతోనే సమాజంలో గుర్తింపు

**- బీసీ కార్పొరేషన్‌ను నిర్వీర్యం చేస్తున్న సర్కారు - మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు**



**సిద్దిపేట, మే 31 (ప్రజాజ్యోతి):-**
చదువు ద్వారానే సమాజంలో గుర్తింపు లభిస్తుందని మాజీ మంత్రి,శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు అన్నారు. చదువుకు కులం,పేదరికం అడ్డు కాదని కష్టపడి చదివితే ఏదైనా సాధించవచ్చు అన్నారు. ఆదివారం నాడు సిద్దిపేట పట్టణంలోని యాదవ సంఘం లో ఏర్పాటుచేసిన యాదవ విద్యార్థుల ప్రతిభా పురస్కార అభినందన కార్యక్రమంలో హరీష్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కష్టపడి చదివి తల్లిదండ్రులతో పాటు చదువు చెప్పిన గురువులకు మంచి పేరు తేవాలన్నారు. తమ పిల్లలు ఉన్నత స్థాయి స్థానాల్లో ఉండాలన్నదే ప్రతి తల్లిదండ్రుల కోరిక అని ఈ కోరికను ప్రతి విద్యార్థి ఇష్టంతో చదివి నెరవేర్చాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం యాదవులను పట్టించుకోవడంలేదని మాజీ కెసిఆర్ హయాంలో యాదవుల సంక్షేమానికి పెద్ద పీట వేశారన్నారు.చట్టసభల్లో సైతం అవకాశం కల్పించామని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం లో కనీసం బీసీ కార్పొరేషన్ లేదని, బీసీల అభివృద్ధికి ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ బిసి గురుకులాలను ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాటల్లో తప్ప చేతల్లో లేదన్నారు. కెసిఆర్ ప్రవేశపెట్టి అమలు చేసిన గొర్రెల పథకాన్ని నేడు కాంగ్రెస్ సర్కార్ ఏమాత్రం పట్టించుకోవడం కుల సంఘాలు జాతి అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ పురస్కారాలు, అవార్డులు అందజేయడంతో విద్యార్థుల్లో నూతన ఉత్సాహం లభిస్తుందన్నారు. యాదవ సమాజంలో సైతం విద్యార్థులు ఎంతో కష్టపడి చదివి ఉన్నత స్థాయి స్థానాల్లో నిలిచేందుకు కృషి చేయాలన్నారు.



## ప్రభుత్వ విద్యావ్యవస్థను బలోపేతం చేయాలి

**- ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు బత్తుల అభిషేక్ భాను**



**సిద్దిపేట,మే 31(ప్రజాజ్యోతి):-**
ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయటం అంటే అంటే భవిష్యత్ తరాలను కాపాడటమే అని ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు బత్తుల అభిషేక్ భాను అన్నారు. జిల్లాలోని విద్యా వ్యవస్థలో ఎన్నో సమస్యలు వెక్కిరిస్తున్నాయని సమస్యల పరిష్కారం పై దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. ఒకప్పుడు పేద, బడుగు, బలహీన వర్గాల పిల్లలకు ఆశాకిరణంగా నిలిచిన ప్రభుత్వ విద్యా వ్యవస్థ, ఇప్పుడు సిబ్బంది కొరత, ప్రైవేటీకరణ, పరిపాలనా నిర్లక్ష్యం, మౌలిక వసతుల లోపాలతో బలహీనపడుతోందన్నారు. జిల్లాలో మండల ఉద్యాధికారి పోస్టులు ఖాళీగా ఉండటం అత్యంత ఆందోళనకర విషయమని, ప్రస్తుతం అనేక మండలాల్లో ఇన్‌చార్జ్ వ్యవస్థ నడుస్తోంది. ఒక ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడికి అదనంగా ఎంఈఓ బాధ్యతలు అప్పగించడం వల్ల రెండు బాధ్యతలు కూడా సమర్థవంతంగా నిర్వహించలేని పరిస్థితి ఏర్పడుతోందన్నారు. జిల్లాలోని ప్రభుత్వ హాస్టల్స్, గురుకులాలు, కేజీబీవి పాఠశాలల్లో విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కొన్నిచోట్ల తాగునీటి సమస్య, మరుగుదొడ్ల సమస్య, సరైన భోజనం లేకపోవడం, భద్రతా లోపాలు, ఆరోగ్య సమస్యలు తీవ్రంగా ఉన్నాయి విద్యార్థుల సంఖ్య పెరుగుతున్నా వసతి గదులు మాత్రం పెరగడం లేదన్నారు.ప్రైవేటు పాఠశాలలు, కార్పొరేట్ కాలేజీలు, ఐఐటీ,నిట్ పేర్లతో నడుస్తున్న సంస్థలు విద్యను పూర్తిగా వ్యాపారంగా మార్చాయన్నారు "ర్యాంక్" పేరుతో విద్యార్థులపై మానసిక ఒత్తిడి పెంచుతూ, ప్రభుత్వ విద్యను తక్కువగా చూపించే పరిస్థితి ఏర్పడిందన్నారు. గ్రామీణ,పేద కుటుంబాల తల్లిదండ్రులు అప్పులు చేసి పిల్లలను ప్రైవేటు విద్యాసంస్థల్లో చేర్పిస్తున్నారు చివరికి అప్పుల బారిన పడుతున్నారన్నారు. ఒక విద్యార్థి చదువుకుంటే ఒక కుటుంబం మారుతుందని, ఒక గ్రామం చదువుకుంటే సమాజం మారుతుందని కానీ నేడు ప్రభుత్వ విద్యను నిర్లక్ష్యం చేయడం వల్ల పేద విద్యార్థుల భవిష్యత్తే ప్రమాదంలో పడుతోందన్నారు. ప్రభుత్వ పాఠశాలలు బలపడితేనే సామాజిక సమానత్వం సాధ్యమవుతుందన్నారు.

## ఎమ్మెల్యే టీఆర్ఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన కమిషనర్

**– మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేయాలి : ఎమ్మెల్యే టీఆర్ఆర్**



**పరిగి, మే 31 (ప్రజాజ్యోతి) :** పరిగి మున్సిపల్ కమిషనర్‌గా బదిలీపై వచ్చిన కే.మల్లేష్ హైదరాబాద్‌లోని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేసారు. సమావేశంలో పరిగి మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధి, ప్రజలకు ఉన్నతమైన పౌర సేవల అందజేత, పట్టణ పరిశుభ్రత, మౌలిక వసతుల కల్పనతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. పట్టణ ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరిస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలు అయ్యేలా కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి నూతన మున్సిపల్ కమిషనర్ కే.మల్లేష్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తూ, పరిగి మున్సిపాలిటీ అభివృద్ధికి సేవలందించాలని ఆకాంక్షించారు.

## ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి హాజరైన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి







**ఉప్పల్, మే 31, ప్రజా జ్యోతి :** శ్రీ విరాట్ విశ్వకర్మ స్వర్ణకార సంఘం, రామంతాపూర్ ఆధ్వర్యంలో నిర్వహించిన నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సంఘం అధ్యక్షుడు విరజ్బాంద్రస్వామి దేవస్థానము, శ్రీనివాసపురం, రామంతాపూర్ లో బాధ్యతలు స్వీకరించిన కార్యవర్గ సభ్యులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. స్వర్ణకారుల సంక్షేమం, వారి వృత్తి అభివృద్ధి, సామాజిక ఐక్యత కోసం సంఘాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు.సంఘం సభ్యుల ఐక్యతతో సమాజ అభ్యున్నతి సాధ్యమవుతుందని, యువత సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుండాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ప్రజా సేవలో భాగంగా ప్రతి వర్గం అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం నూతన కార్యవర్గ సభ్యులు, ప్రముఖులు, స్వర్ణకార సంఘ ప్రతినిధులు, భక్తులు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## కెసిఆర్‌ను కలిసిన ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి



**తలకొండపల్లి,మే 31 (ప్రజాజ్యోతి) :** ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో బీఆర్ఎస్ అధినేత,తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా రాష్ట్ర రాజకీయ పరిస్థితులు,పార్టీ బలోపేతం,ముఖ్యంగా కల్వకుర్తి నియోజకవర్గ రాజకీయ పరిస్థితులపై సుదీర్ఘంగా చర్చించినట్లు సమాచారం.కల్వకుర్తి నియోజకవర్గంలో పార్టీ పరిస్థితులు,ప్రజల అభిప్రాయాలు, స్థానిక నాయకత్వం పనితీరు,భవిష్యత్ రాజకీయ వ్యూహాలపై బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ గోలి శ్రీనివాస్ రెడ్డిని అడిగి తెలుసుకున్నారు.నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు గ్రామస్థాయి నుంచి సభ్యత్వ నమోదు కార్యక్రమాలను భారీ ఎత్తున చేపట్టాలని ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డికి కెసిఆర్ సూచించారు.కల్వకుర్తి నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి సారించాలని,పార్టీ కార్యకర్తలు మరియు నాయకులను సమన్వయం చేసుకుంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కేసీఆర్ సూచించినట్లు గోలి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. రాబోయే రోజుల్లో పార్టీ అభివృద్ధి, సంస్థాగత బలోపేతం కోసం కెసిఆర్ అన్ని విధాలుగా అండగా ఉంటానని గోలి శ్రీనివాస్ రెడ్డికి హామీ ఇచ్చినట్లు సమాచారం.ఈ సందర్భంగా రాష్ట్ర రాజకీయ పరిణామాలు,భవిష్యత్ ఎన్నికల వ్యూహాలు, యువతను పార్టీ వైపు ఆకర్షించే కార్యక్రమాలు,సామాజిక వర్గాల వారీగా పార్టీ విస్తరణ, ప్రజలతో మమేకమయ్యే కార్యాచరణ ప్రణాళికలపై కూడా చర్చ జరిగినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.కల్వకుర్తి నియోజకవర్గంలో పార్టీకి ఉన్న బలమైన ప్రజాభిమానం మరింత పెరిగేలా కార్యాచరణ రూపొందించాలని, ప్రతి గ్రామంలో పార్టీ కార్యకలాపాలు చురుకుగా కొనసాగించాలని కేసీఆర్ సూచించారు.ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ పార్టీని ప్రజలకు మరింత చేరువ చేయాలని ఆయన పేర్కొన్నారు.

## పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలి







**– పాత్లావత్ గట్యా నాయక్,**
**– బహుజన్ ముక్తి పార్టీ జిల్లా అధ్యక్షులు**

**పరిగి, మే 31 (ప్రజాజ్యోతి) :** పరిగి పట్టణ కేంద్రంలో బీఎంపీ జాతీయ అధ్యక్షులు దాస్ రాం నాయక్, భారత్ ముక్తి మోర్చా జాతీయ అధ్యక్షులు ములనివాసి నాయక్ వామన్ మేశ్రం పిలుపు మేరకు దేశవ్యాప్తంగా దే దక్క బండ్లు తోపోడు తో బస్టాండ్ దగ్గర నిరసన కార్యక్రమం నిర్వహించారు. పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను నిత్యవసర సరకుల రేట్లు వెంటనే తగ్గించాలని, ధరలు పెంచడం ద్వారా సామాన్య ప్రజలపై తీవ్ర ప్రభావం పడుతున్నదని, తక్షణమే డీజిల్ పెట్రోల్ ధరలను తగ్గించలని బహుజన్ ముక్తి పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు పాత్లావత్ గట్యా నాయక్ డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంకు సామజిక ప్రజా సంఘాలు, వివిధ పార్టీలు, తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక బిఆర్ఎస్ పార్టీ, మద్దతు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఎంపీ పార్టీ వికారాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు నేనావత్ హరి నాయక్, తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామన్న మాదిగ, బి ఆర్ ఎస్ పరిగి నియోజక యువ నాయకులు మంచన్ పల్లి ఆనంద్, ఎల్ హెచ్ పి ఎస్ కార్యదర్శి భారత్ ముక్తి మోర్చా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోవింద్ నాయక్, బీఎంపీ పార్టీ దోమ మండల కార్యదర్శి మూడవత్ రవీందర్, ఆటో యూనియన్ నాయకులు శ్రీనివాస్, అమర్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

## వేసవి శిక్షణా శిబిరం -2026 ముగింపు వేడుకలు









**ఉప్పల్, మే 31, ప్రజా జ్యోతి :** మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ (ఎంఎంసి) పరిధిలోని ఉప్పల్ జోన్ వారి వేసవి శిక్షణా శిబిరం (ఎస్‌సిసి) 2026–ముగింపు వేడుక, ఆదివారం ఉదయం 8:00 గంటలకు ఉప్పల్ మున్సిపల్ మైదానంలో విజయవంతంగా నిర్వహించబడింది. వేసవి శిక్షణా శిబిరంలో పాల్గొన్న విద్యార్థులు క్రమశిక్షణ, ఉత్సాహం క్రీడాస్ఫూర్తి ని ప్రదర్శిస్తూ చేసిన మార్చ్ పాస్ట్‌తో ఈ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి పలువురు విశిష్ట అతిథులు అధికారులు హాజరై కార్యక్రమాన్ని అలంకరించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా ఈటల రాజేందర్, పార్లమెంటు సభ్యులు, మల్కాజిగిరి నియోజకవర్గం బేతి సుభాస్ రెడ్డి ఉప్పల్ మాజీ శాసనసభ్యులు రాధిక గుప్తా, ఐఏఎస్ , జోనల్ కమిషనర్, ఉప్పల్ జోన్, ఎం ఎం సి హరి కృష్ణ సూపరింటెండింగ్ ఇంజనీర్, ఉప్పల్ జోన్ ఎంఎంసి శైలజ, డిప్యూటీ కమిషనర్, బోడుప్పల్ ఢ ఉప్పల్ వేనల్ గౌడ్ డీఈఈ, ఉప్పల్ సర్కిల్ బి, యం విఘ్నేష్ యాదవ్ ఇంచార్జ్ గేమ్స్ ఇన్స్పెక్టర్, ఉప్పల్ మండలం రాజ్‌కుమార్ ఏఈ, ఉప్పల్ సర్కిల్,

**యోగిత, ఐ/సి గేమ్స్ ఇన్‌స్పెక్టర్, కాప్రా & నాచారం :** వినయ్, ఐ/సి గేమ్స్ ఇన్‌స్పెక్టర్, ఘట్‌కేసర్ ఈ శిబిరం నిర్వహణలో కీలక పాత్ర పోషించిన క్రీడా సిబ్బంది సభ్యులు అనిల్, కె. మహేష్, ఎం. మహేష్, రమేష్, గణేష్, అనిల్ రెడ్డిలతో పాటు కోచ్‌లందరూ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ వేడుకలో, సమ్మర్ కోచింగ్ క్యాంప్ 2026లో విజయవంతంగా పాల్గొన్న విద్యార్థులందరికీ భాగస్వామ్య ధృవపత్రాలను పంపిణీ చేశారు. ఇంటర్–సెంటర్ టోర్నమెంట్లలో రాణించిన విద్యార్థులకు వారి అత్యుత్తమ ప్రదర్శనలకు గుర్తింపుగా మెరిట్ సర్టిఫికేట్లు పతకాలను ప్రదానం చేశారు. శిబిరం విజయవంతంగా నిర్వహించడానికి అంకితభావంతో సేవ చేసిన సహకరించిన కోచ్‌లను కూడా ధృవపత్రాలతో సత్కరించారు. సమ్మర్ కోచింగ్ క్యాంప్ 2026ను ఘనవిజయంగా మార్చడంలో క్రీడా విభాగం, కోచ్‌లు,సిబ్బంది విద్యార్థులు చేసిన కృషిని ప్రముఖులు అభినందించారు. యువ క్రీడాకారులు క్రీడలలో తమ భాగస్వామ్యాన్ని కొనసాగించాలని వారి వారి క్రీడాంశాలలో రాణించడానికి కృషి చేయాలని వారు ప్రోత్సహించారు. సమ్మర్ కోచింగ్ క్యాంప్ 2026 విజయవంతంగా ముగిసిన సందర్భంగా ధన్యవాదాల సమర్పణ జాతీయ గీతాలతో కార్యక్రమం ముగిసింది.

## ఉప్పల్ వినాయక్ నగర్‌లో రూ.60 లక్షలతో డ్రైనేజీ నిర్మాణ పనులు

**పరిశీలించిన మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి**





**ఉప్పల్, మే 31, ప్రజా జ్యోతి :** ఉప్పల్ డివిజన్ వినాయక్ నగర్‌లో రూ.60 లక్షలతో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ఆదివారం మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి పరిశీలించారు. ఇటీవల కాల నీల్లో పర్యటించిన సందర్భం గా సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు చేయిస్తానని ఇచ్చిన హామీ మేరకు ప్రస్తుతం పనులు శరవేగం గా మొత్తం రూ.60 లక్షలతో డ్రైనేజీ, నిర్మాణం పనులు జరుగుతున్నాయి రజిత పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ "కాలనీవాసుల తో కలిసి పనులను పరిశీలించాం. వర్షాకాలం లోపు డ్రైనేజీ పనులు సకాలంలో పూర్తి చేయాలని అధికారులను కోరుతున్నాం త్వరలోనే సీసీ రోడ్ల నిర్మాణ పనులు కూడా ప్రారంభం కానున్నాయి. ఇచ్చిన మాట ప్రకారం వినాయక్ నగర్ ను ఆదర్శ కాలనీగా తీర్చిదిద్దుతాం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు బకారం లక్ష్మణ్ బ్లాక్ ఎస్సీ సెల్ అధ్యక్షులు లింగంపల్లి రామకృష్ణ సల్ల ప్రభాకర్ రెడ్డి, అలుగుల అనీల్ కుమార్, తోకట రాజుకంచర్ల శ్రీను, నాగరాజు కుందాన పల్లి బాలరాజు కుందానపల్లి రాజు సింగారం వెంకటేష్, కుందానపల్లి భాగ్య, సింగారం అండాలు మామిళ్ళ పుష్ప, మామిళ్ళ మధు, కుండానపల్లి నరేందర్, యాకరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**తలకొండపల్లి, మే 31 (ప్రజాజ్యోతి) :** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామపంచాయతీకి చెందిన ఇస్రాయిపల్లి గ్రామంలో రాచాలపల్లి నరేష్ ఊరుకొండ మండల కేంద్రంలో నూతన ఇంటికి పేయింట్ వేస్తుండగా ప్రమాదవశాత్తు కరెంట్ తీగలు తగిలి కరెంట్ షాక్ తో మరణించాడు.తన అనుచరుల ద్వారా విషయం తెలుసుకున్న బిజెపి పార్టీ సీనియర్ నాయకులు ఎండి ఆరీఫ్ ఆదివారం ఇస్రాయి పల్లి గ్రామానికి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.నరేష్ కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు.అనంతరం వారికి తక్షణ సహాయంగా రూ.3 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ సీనియర్ నాయకులు జిల్లా అధికార ప్రతినిధి సూరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,బిజెపి మల్లేష్ గౌడ్,రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు శేఖర్ రెడ్డి,యాదగిరి,బిజెపి నాయకులు చందు మరియు గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే టీఆర్ఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన డీఈవో అబ్దుల్ ఘని



**పరిగి, మే 31 (ప్రజాజ్యోతి) :** నూతన జిల్లా విద్యా అధికారి (డీఈవో) నియమితులైన అబ్దుల్ ఘని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అబ్దుల్ ఘని ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేసినారు. నూతన బాధ్యతలు స్వీకరించిన అబ్దుల్ ఘనికి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి అభినందనలు తెలియజేస్తూ, విద్యా రంగ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. జిల్లా విద్యా శాఖను సమర్థవంతంగా నడిపిస్తూ విద్యార్థుల భవిష్యత్తు కోసం విశేష సేవలు అందించాలని కోరారు. ఈ సందర్భంగా డీఈవో అబ్దుల్ ఘని ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఆర్టీసీ విలీనం అపాయింటెడ్ డేట్ ప్రకటించాలంటూ ఎర్ర బ్యాడ్జీలతో నిరసన



**పరిగి, మే 31 (ప్రజాజ్యోతి) :** రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు పరిగి ఆర్టీసీ డిపోలో కార్మికులు ఎర్ర బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర అవతరణ దినోత్సవమైన జూన్ 2న ఆర్టీసీ విలీనానికి సంబంధించిన అపాయింటెడ్ డేట్‌ను ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కార్మిక నాయకులు మాట్లాడుతూ, ఆర్టీసీ ఉద్యోగుల దీర్ఘకాలిక డిమాండ్ అయిన విలీనం ప్రక్రియను పూర్తి చేసి, అపాయింటెడ్ డేట్ ప్రకటించడం ద్వారా ఉద్యోగులకు న్యాయం చేయాలని కోరారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో పరిగి డిపో నాయకులు ఎస్కే మక్బూల్, గోపాలకృష్ణ, రఘు, చంద్రయ్య, ఖలీల్ నబీ, కృష్ణ, అల్లావుద్దీన్, నాగేష్, జయమ్మ, వెంకటమ్మ, ముత్యాలు, హన్మంతు, గోపాల్, అంజిలయ్యతో పాటు గ్యారేజ్ నాయకుడు నజీర్ తదితరులు పాల్గొన్నారు. కార్మికులు తమ డిమాండ్లకు అనుకూలంగా నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు.

## ఆదివారం సెలవు లేదా!



**బషీరాబాద్ మే 31 ప్రజా జ్యోతి :** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండల ఎంపీడీవో కార్యాలయంలో పని భారం అధికంగా ఉండడంతో పంచాయతీ కార్యదర్శులు ఎంపీడీవో, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది ఆదివారం రోజున కూడా విధులు నిర్వహించారు. సాధారణంగా ప్రభుత్వ ఉద్యోగులకు ఆదివారం సెలవు దినముగా ఉన్నప్పటికీ పెండింగ్ పనులు అభివృద్ధి కార్యక్రమాలు పరిపాలన అవసరాలు నేపథ్యంలో సిబ్బంది కార్యాలయానికి హాజరై తమ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. మండలంలో కొనసాగుతున్న వివిధ ప్రభుత్వ కార్యక్రమాల అభివృద్ధి పనులు రికార్డుల నిర్వహణ తదితర పనులను సాకాలంలో పూర్తి చేయాలని ఉద్దేశంతో అధికారులు సిబ్బంది సేలువు రోజున కూడా పనిచేయడం గమనార్హం ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు సిబ్బంది కృషి చేస్తున్నారని కార్యాలయ వర్గాలు పేర్కొన్నాయి.



# బండ రావిరాల భవిష్యత్తు కోసం రాజీనామాకు సైతం సిద్ధం





**– ఏకో టౌన్ డంపింగ్ యార్డ్‌పై ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారు.**
**– బండ రావిరాల గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని సర్పంచిగా నాకు ప్రజలు పట్టం కట్టారు.**
**– నా కళ్ళ ముందే నా గ్రామం నాశనం అవుతుందంటే నాకీ పదవి ఎందుకు? – ఎకోటౌన్‌పై తమ పోరాటాన్ని ఉధృతం చేస్తాం, సర్పంచ్ కందికంటి విజయ్ కుమార్**

**అబ్దుల్లాపూర్ మెట్టు మే31(ప్రజాజ్యోతి) :** రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్టు మండలం పరిధిలోని బండ రావిరాల గ్రామపంచాయతీ నుండి గత ఎన్నికల్లో గ్రామ ప్రజలు విద్యావంతుడు, తెలివైన వ్యక్తి, బండ రావిరాల గ్రామపంచాయతీని అన్ని విధాలుగా అభివృద్ధిలోకి తీసుకువెళతాడని నమ్మి తనను గ్రామ సర్పంచిగా గెలిపించుకున్నారని,నేడు ఏకో టౌన్ డంపింగ్ యార్డ్ రూపంలో బండ రావిరాల భవిష్యత్తు అంధకారంగా మారబోతుందని, సమస్య పరిష్కారం కోసం కలిసొచ్చి రాజకీయ పార్టీలతో కలసి తమ పోరాటాన్ని ఉధృతం చేస్తామని సర్పంచ్ కందికంటి విజయ్ కుమార్ అన్నారు. శనివారం బండ రావిరాల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో సర్పంచ్ కందికంటి విజయ్ కుమార్ అధ్యక్షతన డంపింగ్ యార్డ్ వద్దు గ్రామాన్ని కాపాడుకుందాం అనే నినాదంతో గ్రామ ప్రజలతో కలసి అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పర్యావరణ ఇంజనీర్ దుబ్బ గీత మాట్లాడుతూ ఏకో టౌన్ లాంటి పెద్ద ప్రాజెక్టులను ఏర్పాటు చేసే ముందు పరిసర ప్రాంతాల ప్రజల అభి ప్రాయాలను సేకరించడం కనీస బాధ్యత అన్నారు. అభిప్రాయ సేకరణ జరిగిన తర్వాత దీనివల్ల స్థానికులకు జరిగే లాభనష్టాలను బేరీజు వేసిన తర్వాతే ముందడుగు వేయాలని ఆమె స్పష్టం చేశారు. డంపింగ్ యార్డుల ద్వారా వెలుపడే విషవాయువుల వల్ల ప్రజల ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతిం టుందని పర్యావరణం కలుషితమవుతుందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ఇందుకు సంబంధించిన ఒక కరపత్రాన్ని వాళ్లు విడుదల చేశారు.అనంతరం బండ రావిరాల గ్రామ సర్పంచ్ కందికంటి విజయ్ కుమార్ మాట్లాడుతూ ఏకో టౌన్ డంపింగ్ యార్డ్ రాకతో భూముల విలువ పూర్తిగా పడిపోతుందని పర్యావరణ కాలుష్యం నీటి కాలుష్యంతో ప్రజల ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం చూపుతుందని, ఏకో టౌన్ డంపింగ్ యార్డ్ ను ఆపే శక్తి ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి చేతుల్లోనే ఉందని, డంపింగ్ యార్డ్ ప్రతిపాదనను ప్రభుత్వం విరమించుకోకపోతే తాను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని ఒక్క మాట చెబితే డంపింగ్ యార్డ్ సమస్య తీరి పోతుందన్నారు. ఏకో టౌన్ ఏర్పాటుకు వ్యతిరేకంగా పరిసర ప్రాంతాల గ్రామపంచాయతీల తీర్మాణ ప్రతులను ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, హెచ్‌ఎండిఏ కమిషనర్, టీజీపీసీ వైస్ చైర్మన్, పిసిబి సభ్యులు సెక్రెటరీ అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో అందజేసిన నేటి వరకు వారి నుండి ఎలాంటి స్పందన లేకపోవడం దురదృష్టకరమన్నారు. పలుమార్లు స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని కలిసి తమ గోడు వెల్లబోసుకున్న ఆయన ఇచ్చిన సమాధానాలు తమను తీవ్ర నిరాశకు గురిచేశాయి అన్నారు. తమ నియోజకవర్గం నుండి ఓట్లు వేసి గెలిపించుకున్న ఎమ్మెల్యే 494 ఎకరాలు ట్రాన్స్‌ఫర్ అయిన తనకు తెలియదని ఎమ్మెల్యే చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. నియోజకవర్గం పరిధిలో ఎక్కడ చీమ చిటుకుమన్న ఎమ్మెల్యే కు సమా చారం అందుతుందని, ఇంత పెద్ద ప్రాజెక్టు ఏర్పాటుకు పావులు కదుపుతుంటే స్థానిక ఎమ్మెల్యే కు సమాచారం లేదని చెప్పడం ఆశ్చర్యంగా ఉందన్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు అధికారులు స్పందించి ఈ ప్రాజెక్టును నిలిపివేయాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో గ్రామ ప్రజల ఆరోగ్యం కోసం బండ రావిరాల గ్రామ భవిష్యత్తు కోసం తాను సర్పంచ్ పదవికి సైతం రాజీనామా చేసేందుకు వెనకడుగు వేయబోనని హెచ్చరించారు. ఏకో టౌన్ డంపింగ్ యార్డ్ బాధిత ప్రజలందరినీ ఏకతాటి పైకి తీసుకువచ్చి పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామన్నారు. తమకు న్యాయం జరగకపోతే కోర్టుకు కూడా వెళ్లేందుకు వెనకాడమన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ పార్టీ నాయకులు గ్యార మల్లేష్, దేశ్ముఖి సర్పంచ్ దుర్గం జంగయ్య యాదవ్, పిల్లాయిపల్లి సర్పంచ్ పెరుమాండ్ల మహాలక్ష్మి దానయ్య, జగత్ పల్లి సర్పంచ్ పిట్టబోయిన మహేష్ యాదవ్, అబ్దుల్లాపూర్ మెట్టు మండల ప్రెసిడెంట్ కొత్త కిషన్ గౌడ్, పిల్లాయిపల్లి మాజీ సర్పంచ్ హరీష్ యాదవ్, అభవతిని బసవయ్య, గ్రామ పెద్దలు కంది కంటి బిక్షపతి, చింతల రాజిరెడ్డి, ములుగు అర్జున్, కవాడి దయాకర్ రెడ్డి, చింతకింది మనోహర్ యాదవ్, గుండ్ల సతీష్ యాదవ్, బండ రావిరాల గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## వివోఏలకు పని భారం తగ్గించాలి

**మండల వివో ఏల సంఘం అధ్యక్షురాలు పవిత్ర**



**మోమిన్‌పేట మే 31 (ప్రజా జ్యోతి) :** గ్రామీణ పేదల అభివృద్ధి కోసం పనిచేస్తున్న వివోఏలపై రోజురోజుకూ పెరుగుతున్న పని భారం తగ్గించాలని మోమిన్‌పేట మండల వివోఏల సంఘం అధ్యక్షురాలు పవిత్ర ప్రభుత్వాన్ని కోరారు. వివిధ శాఖలకు సంబంధించిన పనులను ఒకే సిబ్బందితో నిర్వహించడం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆమె తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, సంఘాల నిర్వహణ, లబ్ధిదారుల వివరాల సేకరణ తదితర బాధ్యతలతో పాటు అదనపు పనులు అప్పగించడం వల్ల విధుల నిర్వహణలో ఒత్తిడి పెరుగుతోందన్నారు. వివోఏలకు పని భారం తగ్గించి, తగిన సిబ్బందిని నియమించాలని ఆమె డిమాండ్ చేశారు. అలాగే తమ సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివో ఏలు మల్లేశం, పోచమ్మ, రేష్మ, శశికళ, రిబిక, మమత, తదితరులు పాల్గొన్నారు.

# వడదెబ్బతో కూలీ మృతి

గొల్లపెల్లి మే 31(ప్రజాజ్యోతి)
గొల్లపెల్లి మండలం ఇబ్రహీం నగర్ గ్రామానికి చెందిన ఐలవేణి పోచయ్య కూలి పని చేస్తూ జీవిస్తుంటాడు రోజు వారిలాగానే కూలిపానికి వెళ్లి వచ్చి నీరసంతో కిందపాడిపోగా వుట ఉటిన ప్రభుత్వ హాస్పిటల్ తీసుకెళ్ళి చికిత్స చేయించగా ఆదివారం ఉదయం చనిపోవడం జరిగింది తీవ్ర ఎండల కారణంగా వడదెబ్బకు గురై మృతి చెందిన ఘటన స్థానికంగా విషాదాన్ని నింపింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం, రోజువారీ కూలీ పనులకు వెళ్లిన వ్యక్తి ఎండ తీవ్రతను తట్టుకోలేక అస్వస్థతకు గురయ్యాడు. వెంటనే కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందాడు మృతుడి మరణంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. గ్రామస్థులు సైతం తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఎండలు అధికంగా ఉన్న నేపథ్యంలో ప్రజలు అవసర మైతే తప్ప బయటకు వెళ్లవద్దని, తగినంత నీరు తాగుతూ జాగ్రత్తలు పాటించాలని వైద్యులు సూచిస్తున్నారు మృతుడి కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు



# విద్యార్థులకు,ఉద్యోగ అవకాశాలు మార్గదర్శకత్వం పై అవగాహన

ఎండపల్లి, మే 31, ప్రజా జ్యోతి
విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఉద్యోగ అవకాశాలు,మార్గద ర్శకత్వం కార్యక్రమం పై ఎండపల్లి మండలంలోని రాజారాంపల్లి గ్రామంలో ఆదివారం ప్రాథమిక పాఠశాలలో అవగాహన కార్యక్రమం




నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తుమ్మ నరేందర్ ఆధ్వర్యంలో శ్యామల సంతోష్ పర్యవేక్షణలో విసి ట్రస్ట్ తరపున నిర్వహించారు.ఇటీవల 10వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులకు ఉన్నత విద్యలో ఎలాంటి కోర్సులు ఎంపిక చేసుకోవాలి ఏ రంగాల్లో అవకాశాలు ఉన్నాయనే అంశాలపై నిపుణులు వివరించారు. ముఖ్యంగా ఇంటర్మీడియట్‌లో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, హెచ్‌ఈసీ వంటి గ్రూపుల ప్రాధాన్యత, డిగ్రీ,పాలిటెక్నిక్, ఐటీఐ, వృత్తి విద్య కోర్సులు, ప్రభుత్వ ఉద్యోగాల అవకాశాలు, ఉన్నత విద్య వాటి ద్వారా లభించే ఉద్యోగ మార్గదర్శకత్వం అవకాశాలు తదుపరి,అవకాశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్ర మానికి ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు హాజరై ,ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# గుర్తుతెలియని వ్యక్తుల దుశ్చర్య.. అగ్నికి ఆహుతైన 5 ఎకరాల పామాయిల్ తోట

రాయికల్, మే 31 (ప్రజా జ్యోతి)
రాయికల్ మండలంలోని కొత్తపేట్ గ్రామానికి చెందిన రైతు దువ్వాక విజయ్‌కు చెందిన పామాయిల్ తోటలో గుర్తుతెలియని వ్యక్తులు మంటలు పెట్టిన ఘటనలో భారీ నష్టం సంభవించింది. ఈ అగ్నిప్రమా



దంలో సుమారు 5 ఎకరాల మేర పామాయిల్ చెట్లు పూర్తిగా కాలిపోయాయి.మంటలు వేగంగా వ్యాపించడంతో తోటలో ఏర్పాటు చేసిన డ్రిప్ వ్యవస్థ, పైపు లైన్లు కూడా అగ్నికి ఆహుతయ్యాయి. దీంతో రైతు విజయ్‌కు లక్షల రూపాయల మేర నష్టం వాటిల్లినట్లు తెలుస్తోంది. సమాచారం అందుకున్న స్థానికులు మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నించినప్పటికీ అప్పటికే పామాయిల్ చెట్లు, డ్రిప్ సామగ్రి పూర్తిగా దగ్ధమయ్యాయి. ఈ ఘటనపై సంబంధిత అధికారులు విచారణ చేపట్టి, దుశ్చర్యకు పాల్పడిన వ్యక్తులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు, రైతులు కోరుతున్నారు. అగ్నిప్రమాదంతో తీవ్రంగా నష్టపోయిన రైతు దువ్వాక విజయ్‌కు ప్రభుత్వం తక్షణ ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని స్థానిక రైతులు విజ్ఞప్తి చేశారు.

# ట్రిపుల్ ఐటీలో భూపతిపూర్ విద్యార్థుల ప్రతిభ – ఐదుగురికి సీట్లు

రాయికల్, మే 31 (ప్రజా జ్యోతి)
రాయికల్ మండలం భూపతిపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఐదుగురు విద్యార్థులు ట్రిపుల్ ఐటీ (IIIT)లో సీట్లు సాధించి పాఠశాల, గ్రామానికి గర్వకారణంగా నిలిచారు. న్యాతగిరి సంజన, మామిడిపెల్లి సరస్వతి, ఆయేషా, ధనరేకుల గంగోత్రి, ధోనిపాల రాజదీపక్‌లు ట్రిపుల్ ఐటీకి ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయురాలు వెంకటరమణి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు అభినందించారు. అంకితభావంతో పనిచేస్తూ భూపతిపూర్ ప్రభుత్వ పాఠశాలను జిల్లా స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించేలా తీర్చిదిద్దిన ఉపాధ్యాయుల సేవలను సర్పంచ్ గుర్రం భావన మహేందర్ గౌడ్, ఉపసర్పంచ్ మూగల సంజీవచారి, మాజీ సర్పంచ్ జక్కుల చంద్రశేఖర్, మాజీ ఉపసర్పంచ్ అన్నవేని వేణు, పాఠశాల చైర్మెన్ అమరగొండ లావణ్య, మాజీ యాజమాన్య కమిటీ చైర్మెన్ జక్కుల రాజేంద్రప్రసాద్‌తో పాటు తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు కొనియాడారు. అలాగే ట్రిపుల్ ఐటీ సీట్లు సాధించిన విద్యార్థుల కృషి, పట్టుదలను అభినందిస్తూ వారి భవిష్యత్తు మరింత ఉన్నతంగా ఉండాలని ఆకాంక్షించారు.





# రైతు వేదికలు, వసతులు లేక అవస్థలు,?

## మౌలిక వసతులు కల్పించాలని కోరుతున్న రైతులు, స్థానికులు,

ఎండపల్లి, మే 31,ప్రజా జ్యోతి
రైతుల సౌకర్యార్థం జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం లోని కొన్ని గ్రామాల్లో నిర్మించిన,రైతు వేదికల్లో పలు సమస్యలు వేధిస్తున్నా పట్టించుకునే వారే కరువయ్యా రు. కనీసం తాగడానికి నీరు లేక, మరుగుదొడ్లు వినియోగం లోకి రాక అన్నదాతల పాట్లు అన్నీఇన్నీకావు. క్లస్టర్ పరిధిలో నిర్వహించే సమావేశాలకు వచ్చి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వివిధ గ్రామాల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అన్నదాతల సౌలభ్యం కోసం గత ప్రభుత్వం రైతు వేదికలు ఏర్పాటు చేసింది. చాలా రైతు వేదికలు గ్రామాలకు దూరంగా ఉండడంతో నీటి సరఫరా లేక ఇబ్బందులు తప్పడంలేదు. మండల వ్యాప్తంగా మహిళ ఏఈఓలు ఎక్కువగా ఉండడంతో వారు అనేక ఇబ్బందులు పడుతున్నారు. నీటి వసతి లేక.. మరుగుదొడ్డి ,ఉన్న వాటి తలుపులు పగిలి పోయి వాటికి




రక్షణ లేక నిరుపయోగంగా మారాయి. రైతు వేదికలకు తాగునీటి సమస్య .అలాగే వీటి నిర్వహణ , మరుగుదొడ్డి నిర్వహణ లాంటి సమస్య లతో స్వాగతం పలుకుతున్న యి,.అలాగే కొన్ని రైతు వేదికల్లో చుట్టూ ప్రహరి నిర్మించక పోవడం వల్ల, మందు బాబులకు అడ్డా లుగా మారుతున్న ప్రదేశాలు చూస్తూనే ఉన్నాం, ఇకనైనా ప్రభుత్వం ఉన్నతాధికారులు స్పందించి, రైతు వేదికలో కావలసిన మౌలిక సదుపాయాలు కల్పించాలని రైతులు స్థానికులు కోరుతున్నారు, మండల వ్యవసాయాధికారి మహేష్, రైతు వేదికలో సమస్యలపై , మౌళిక సదుపాయాలపై ప్రభుత్వం,ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి నివేదిస్తాం,

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తరలింపును ఖండిస్తూ నిరసన,?

## నేటి ప్రారంభోత్సవాన్ని అడ్డుకుంటామని హెచ్చరిక ?

ఎండపల్లి, మే 31,ప్రజా జ్యోతి
మండల కేంద్రంలోనీ ఎండపల్లి గ్రామానికి మంజూరైన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సమీప గ్రామం రాజారాంపల్లికి తరలింపును ఖండిస్తూ గ్రామ సర్పంచ్, మారం సునీత, గ్రామస్తులు ఆధ్వర్యంలో, కరీంనగర్ రాయపట్నం రహదారిపై రాస్తారోకో చేపట్టారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మండల కేంద్రమైన మా ఎండపల్లిగ్రామానికి ఇంతవరకు ఏ ప్రభుత్వ కార్యాలయాలు మంజూరు చేయక పోయినా ఇప్పుడు మంజూరైన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రభుత్వం మంత్రి అడ్లూరీ లక్ష్మణ్ కుమార్ ఏకపక్ష వైఖరిని ఖండిస్తూ నిరసన చేపట్టారు,స్థానికంగా ఉన్న గ్రామస్తులు పెద్దలు, సంఘాలు కలిసి సంతకాల సేకరణ చేపట్టి, తరలింపును వ్యతిరేకిస్తూ గతంలోనే ప్రజావాణిలో జగిత్యాల జిల్లా కలెక్టర్ కి ,ప్రస్తుత సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరీ లక్ష్మణ్ కుమార్ కు వినతి పత్రం అందజేయడం జరిగిందని, మండల కేంద్రం ఏర్పడడానికి అప్పటి ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు, ఎంతో కష్టపడి, మండలం ఏర్పాటు చేసుకోవడం జరిగిందని, మండల కేంద్రంలో ఏర్పాటు కాబోయే ఏ కార్యాలయం అయినా




ఏర్పాటు చేయాలని అలాగే ప్రస్తుతం మండల కేంద్రమైన ఎండపల్లి గ్రామానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మంజూరి చేయడం జరిగిందని,తీరా ఇప్పుడు ఉన్న ప్రస్తుత సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరీ లక్ష్మణ్ కుమార్,రాజారాం పల్లికి తరలించడం భావ్యం కాదని, మా గ్రామానికి మంజూరైన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మా గ్రామంలోనే ప్రారంభించాలని,విన్న విస్తున్నామని,అలా కాదని రేపు రాజరాంపల్లి లో ప్రారంభోత్సవానికి మంత్రి విచ్చేసి,ప్రారంభిస్తే దానిని అడ్డుకుంటామని హెచ్చరించారు,ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ,భారీగా మహిళలు హాజరయ్యారు,

# బస్ డిపో పనులను వేగవంతం చేసి త్వరలో ప్రారంభిస్తాం

- రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకంతో గ్రామీణ ప్రాంతాల్లో బస్సుల డిమాండ్ పెరిగింది
- ప్రజల అవసరాలకు అనుగుణంగా కొత్త ఆర్టీసీ బస్సుల కొనుగోలు
- ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారా నికి ప్రభుత్వం కట్టుబడి ఉంది
- పెద్దపల్లి బస్ డిపో స్థలాన్ని పరిశీలిం చిన రాష్ట్ర మంత్రులు

పెద్దపల్లి ప్రతినిధి, మే–31 ప్రజా జ్యోతి;
పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయనున్న ఆర్టీసీ బస్ డిపో పనులను వేగవంతం చేసి త్వరలోనే ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రతిపాదిత బస్ డిపో స్థలాన్ని రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్ విజయ రమణారావుతో కలిసి పరిశీలిం చారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, ప్రభుత్వ విప్ విజయ రమణారావు, సీనియర్ మంత్రి శ్రీధర్ బాబు విజ్ఞప్తి మేరకు ముఖ్యమంత్రి పెద్దపల్లికి ఆర్టీసీ బస్ డిపోను మంజూరు చేశారని తెలిపారు.బస్ డిపో పనులు కొంత ఆలస్యమైనప్పటికీ ప్రస్తుతం వాటిని వేగవంతం



చేసి త్వరలో ప్రారంభించేందుకు చర్యలు చేపట్టామని మంత్రి పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాలకు బస్సు కనెక్టివిటీని మరింత మెరుగు పరిచే దిశగా చర్యలు తీసుకుంటున్నామని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం అమల్లోకి వచ్చిన తర్వాత గ్రామాలకు ఆర్టీసీ బస్సులు నడపాలనే డిమాండ్ పెరిగిందని తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా కొత్త ఆర్టీసీ బస్సుల కొనుగోలు ప్రక్రియ కూడా కొనసాగుతోందని, ప్రజా రవాణా వ్యవస్థలో ఆర్టీసీని మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఆర్టీసీ కార్మికులకు సంబంధించిన అన్ని సమస్యలను పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. కార్మికులకు ఉన్న అపోహలను తొలగించుకోవా లని సూచించారు. ఉప ముఖ్యమంత్రి నాయకత్వంలో ఐదుగురు మంత్రులు, సీనియర్ అధికారులు, 40 మంది ఆర్టీసీ ప్రతినిధులతో చర్చలు జరిపి కార్మికులకు 11 శాతం పీఆర్సీ మంజూరు చేసినట్లు తెలిపారు. ఆర్టీసీ గుర్తింపు కార్మిక సంఘ ఎన్నికలు త్వరలో నిర్వహించను న్నామని, ఎన్నికైన ప్రతినిధులతో చర్చించి భవిష్యత్తులో ఆర్టీసీ విలీన ప్రక్రియను చేపట్టను న్నట్లు స్పష్టం చేశారు. విలీన ప్రక్రియలో ఎలాంటి వివాదాలు, అడ్డంకులు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని, కార్మికులు అనవసర ఆందోళన చెందవద్దని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజాప్ర తినిధులు పాల్గొన్నారు.

# త్రిబుల్ ఐటీ సీట్లు సాధించిన జడ్పిహెచ్ఎస్ విద్యార్థినులు

చొప్పదండి, మే 31 (ప్రజాజ్యోతి):
చొప్పదండి జెడ్ పి హెచ్ ఎస్ (బాలికలు) విద్యార్థినిలు ఐదుగురు త్రిబుల్ ఐటీ బాసరలో ప్రస్తుత విద్యా సంవత్సరంలో సీట్లు సాధించినట్లు ప్రధానోపా ధ్యాయులు శ్రీనివాస్ తెలిపారు. శెట్టిపల్లి సింధు ( 567 మార్కులు) ,అమిరి శెట్టి భవ్య శ్రీ( 565), రంగు లక్ష్మీ ప్రసన్న( 565), అడిగొప్పుల రక్షిత( 563) ,భూమల రక్షిత (561) త్రిబుల్ ఐటీ లో అడ్మిషన్లు పొందారు. సీట్లు సాధించిన విద్యార్థినిలను హెచ్ఎం శ్రీనివాస్ ,స్కూల్ అసిస్టెంట్ తిరుపతి అభినందించారు.




# వడ్లు కొనమని అడిగితే కేసులు పెట్టిస్తారా..? కబర్దార్ మేడిపల్లి సత్యం

## రైతుల మీద కోపం వద్దు .. బిఆర్ఎస్ నాయకులమీద ఉన్న కోపం తో రైతులను బలి చెయ్యద్దు

## నారాయణపూర్ రైతులను కాదు రిమైండ్ చేసేది వాళ్ళకి బదులు నన్ను రిమైండ్ చెయ్యండి

చొప్పదండి, మే 31 (ప్రజాజ్యోతి):
రైతులు తమ ధాన్యం కొనుగోలు ఎప్పుడు చేస్తారని ప్రశ్నించినందుకే వారిపై కేసులు నమోదు చేయడం అన్యాయమని మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గంగాధర ఎస్ఐ వంశీకృష్ణతో జరిగిన సంభాషణలో రైతులపై నమోదైన కేసుల విషయంలో తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ, వడ్లు కొనుగోలు చేయాలని అడిగిన రైతులను నేరస్థులుగా చూడటం సరైంది కాదన్నారు.ఈ సందర్భంగా ఎస్ఐ సమక్షంలోనే సీపీతో మాట్లాడినట్లు సుంకే రవిశంకర్ తెలిపారు. రైతులపై నమోదైన కేసుల విషయంలో స్పందించిన సీపీ, పూర్తి స్థాయిలో విచారణ జరిపి రైతులకు ఇబ్బంది కలగకుండా చూస్తామని, రిమాండ్ వరకు వెళ్లకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు వెల్లడించారు.రైతులు కలెక్టర్, సీపీ, ఎమ్మెల్యే సమక్షంలో ధాన్యం కొనుగోలు ఎప్పుడు జరుగు తుందని అడిగినందుకే కేసులు నమోదు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని



పేర్కొన్నారు. రైతులు ఇచ్చిన ఫిర్యాదులపైనా సమానంగా విచారణ జరిపి చర్యలు తీసుకోవా లని, చట్టం అందరికీ ఒకే విధంగా ఉండాలని కోరారు.రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం కొనుగోలు సమస్య తీవ్రంగా ఉన్న సమయంలో రైతులపై కేసులు పెట్టడం ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకువ స్తుందని హెచ్చరించారు. రైతులను వేధించే చర్యలు కొనసాగితే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని, అవసరమైతే కలెక్టరేట్ ముట్టడి వంటి కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు. "వడ్లు కొనమని అడిగితే కేసులు పెడతారా? రైతులపై నమోదైన కేసులను వెంటనే ఎత్తివేయాలి. ప్రజల సమస్యలు పరిష్కరించా ల్సింది పోయి ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టడం సరికాదు. కబర్దార్ మేడిపల్లి సత్యం" అంటూ సుంకే రవిశంకర్ హెచ్చరించారు.

# కరాటే గ్రేడింగ్‌లోవేము లవాడ విద్యార్థుల ఘనత

- 10 మందికి బ్లాక్ బెల్ట్
- 3 బ్రౌన్ బెల్టులు కైవసం
- సిపీ గౌస్ ఆలం ప్రత్యేక అభినందనలు

వేములవాడ,మే,31:ప్రజాజ్యోతి.
ఉమ్మడి జిల్లా స్థాయి బ్లాక్ బెల్ట్ కరాటే గ్రేడింగ్ పరీక్షల్లో వేములవాడ విద్యార్థులు అత్యున్నత ప్రతిభ కనబరిచి తమ సత్తా చాటారు. కరీంనగర్ పట్టణంలోని వివేకానంద స్కూల్‌లో శనివారం సాయంత్రం ఒకినావా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఈ గ్రేడింగ్ టెస్ట్ నిర్వహించారు. వేములవాడ ఒకినావా స్పోర్ట్స్ కరాటే అకాడమీ మాస్టర్ అబ్దుల్ మన్నన్ పర్యవేక్షణలో శిక్షణ పొందుతున్న విద్యార్థులు ఈ పరీక్షల్లో అద్భుత ప్రదర్శన చేశారు. మొత్తం 10 మంది విద్యార్థులు ప్రతిష్టాత్మక 'బ్లాక్ బెల్ట్' సాధించగా, మరో



ముగ్గురు విద్యార్థులు 'బ్రౌన్ బెల్ట్' కైవసం చేసుకున్నట్లు ఒకినావా మార్షల్ ఆర్ట్స్ చీఫ్ ఎగ్జామినర్ కే. వసంత్ కుమార్ వెల్లడించారు. పోలీస్ కమిషనర్ కరాటే గ్రేడింగ్‌లో ఘన విజయం సాధించిన వేములవాడ విద్యార్థులను కరీంనగర్ పోలీస్ కమిషనర్ (సీపీ) గౌస్ ఆలం ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ప్రతి ఒక్కరికీ ఆత్మరక్షణ విద్యలు ఎంతో అవసరమన్నారు. కరాటే నేర్చుకోవడం ద్వారా యువతలో క్రమశిక్షణ, శారీరక ఆరోగ్యం, ఆత్మస్థైర్యం పెంపొందుతాయని ఆయన కొనియాడారు. విద్యార్థులు ఇలాగే రాణిస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.
బ్లాక్ బెల్ట్ సాధించిన వారిలో మొహమ్మద్ అబ్దుల్ ఫర్హాన్ అబ్బాసి, పి. భాస్కర్, కే. సాయి మణిరూప్, కె. సాయి మణి హర్షిత్, ఎస్. కె. షరీన్, ఎస్. కె. తన్ హజ్, సి.హెచ్. సూర్య సుశీల్, వి. శివహిత్, వి. షిరిహాస్, మరియు జి. వివేకా శ్రీ.
బ్రౌన్ బెల్ట్ సాధించిన వారు: పి. జానవి, పి. వర్షిత్ కుమార్, సిద్దు ఉన్నారు.
ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్లు, శిక్షకులు పుల్లూరి శ్రీనివాస్, మరిపల్లి శ్రీనివాస్, కనికరపు రాజశేఖర్, కే. రాజశేఖర్ తదితరులు పాల్గొని విద్యార్థులకు సర్టిఫికెట్లు, బెల్టులను అందజేసి అభినందనలు తెలిపారు.

# బాలుడి కుటుంబాన్ని ఆదుకోవాలి

చొప్పదండి, మే 31 (ప్రజాజ్యోతి):
చొప్పదండి పట్టణపరిదిలోని 13వ వార్డుకు చెందిన 6 సంవత్సరాల బాలుడు మరిమడ్ల నితీష్ శనివారం రాత్రి వడదెబ్బ తో మృతి చెందాడని, బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని వార్డు కాంగ్రెస్ ఇంచార్జ్ సింహాచలం ప్రభాకర్ కోరారు. విరోచనాలు, వాంతులతో అవస్థ పడుతున్న బాలుడిన్ని ఆసుపత్రికి తరలించే క్రమంలో మార్గమధ్యం లోనే మృతి చెందాడని, ఈ ఘటన ఆ పేద కుటుంబంలో పెనువిషాదం నింపిందని అన్నారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.5,000 ఆర్థిక సహాయం అందించినట్లు పేర్కొన్నారు. ఆ కుటుంబానికి ధైర్యం చెప్పి భరోసా కల్పించానని,హమాలి పనిచేస్తు జీవనం సాగిస్తున్న ఆ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.



# 60 కిలోమీటర్లు ప్రయాణం... కోడెల కోసం గడ్డి తీసుకొచ్చిన భక్తులు

## నాగాయపల్లి దేవస్థానానికి పశుగ్రాసం విరాళం

వేములవాడ,మే,31:ప్రజాజ్యోతి.
వేములవాడ రూరల్ మండలం నాగాయపల్లి గ్రామంలోని శ్రీ దుబ్బ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో కోడెలకు పశుగ్రాసంగా భక్తులు విరాళం అందజేశారు. ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామానికి



చెందిన బాషవేని చంద్రయ్య–రాధ దంపతులు కుటుంబ సభ్యులు శ్రీనివాస్, స్వప్న (గుండ్లకుంట) కలిసి తమ వంతు సాయంగా 70 వరి గడ్డి కట్టలను సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు దాతల సేవాభావాన్ని అభినందించారు. కోడెల సంరక్షణకు ఈ విరాళం ఎంతో దోహదపడుతుందని తెలిపారు. దాతల కుటుంబాలకు స్వామివారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుతూ వారికి ధన్యవాదాలు తెలిపారు.

# వేములవాడ మునిసిపల్ కమిషనర్ కు సన్మానం చేసిన బీజేపీ కౌన్సిల్లర్లు

వేములవాడ,మే,31:ప్రజాజ్యోతి.
వేములవాడ మున్సిపాల్ కు బదిలి పై వచ్చిన నూతన కమిషనర్ లోకేశ్ ను బీజేపీ కౌన్సెలర్ లు కుమ్మరి శంకర్ వంగల శ్రీనివాస్



మామిండ్ల అమర్న లక్ష్మి రాజం కొండ్లపు చి న్నముత్యం మైలారం శ్రీనివాస్ రే గులరేణుక శనివారం రోజున మున్సి పల్కార్యాలయంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు

# రైతు డిస్కం పేరుతో రేవంత్ ప్రభుత్వం కొత్త నాటకం: గౌరవరపు జగదీష్




- తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న రైతు డిస్కం నిర్ణయాన్ని తెలంగాణ రక్షణ సేన (టిఆర్ఎస్) పార్టీ వ్యతిరేకిస్తుంది.
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అసమర్థ పాలనకి, రైతులు బలవుతున్నారు
- తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలి

వైరా మే 31 ప్రజా జ్యోతి

రైతు డిస్కం పేరుతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణ రైతాంగాన్ని నట్టేట ముంచే కుట్ర చేస్తోందని తెలంగాణ రక్షణ సేన (టిఆర్ఎస్) వైరా నియోజకవర్గ ఇన్చార్జి గౌరవరపు జగదీష్ మండిపడ్డారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, విద్యుత్ సంస్కరణల పేరుతో రైతు డిస్కం, రైతుల పాలిట శాపంగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ డిస్కమ్ ఏర్పాటు వ్యవసాయంపై ఎంట్రీన్ చల్లడమేనని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి రైతులకు మంచి చేసే ఆలోచనలో ఉంటే ఆరు నెలలుగా ఈ విషయాన్ని ఎందుకు దాచి ఉంచిందో చెప్పాలన్నారు. యావత్ తెలంగాణ రైతాంగానికి అన్యాయం చేసే ప్రయత్నాలను మానుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే తెలంగాణలో రైతు ఉద్యమం ఉప్పెనగా మారుతుందన్నారు. రైతుల భవితవ్యాన్ని నిర్ణయించే ఈ అంశంపై 33 జిల్లాల్లో పబ్లిక్ హియరింగ్ నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. ఏ విధంగానూ వయిబుల్ కాని ఈ ప్రపోజల్ ను తిరస్కరించాలని ఈఆర్సీకి విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు. రైతు డిస్కమ్ పేరుతో ప్రభుత్వం పచ్చి దగా చేస్తోందని అన్నారు. ప్రభుత్వం అస్మర్థత కారణంగా రైతుల పంట కల్లాల్లో తడిసిపోయిందని, తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనాలని జగదీష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దొడ్డిదారిన తలపెట్టిన డిస్కం ఈఆర్సీ కారణంగా బయటకు వచ్చిందే తప్ప ప్రభుత్వం బయటపెట్టలేదని గుర్తు చేశారు. అసలే డిస్కమ్ ల పరిస్థితి బాగాలేని సమయంలో 25 వేల కోట్ల నష్టంతో ఉన్న డిస్కమ్ ను కంపెనీ పేరుతో ఎలా రిజిస్టర్ చేస్తారని నిలదీశారు. రైతులకు ఇచ్చే ఫ్రీ కరెంట్, ఉచిత విద్యుత్ స్కీం, లిఫ్ట్ ఇరిగేషన్ కోసం వాడే పవర్ కు ప్రభుత్వమే డబ్బులు ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు. అలాంటప్పుడు ఈ సంస్థ ఏవిధంగా లాభాల్లో ఉంటుందో చెప్పాలన్నారు. కేవలం రైతులకు నష్టం చేసేందుకు ప్రభుత్వం పూనుకుందని జగదీష్ విమర్శించారు. కొత్త డిస్కంకు 42 శాతం లోడ్ ట్రాన్స్ఫార్మర్ చేస్తామని ప్రభుత్వం చెబుతోందని, అందుకు తగిన విధంగా ఉద్యోగులను మాత్రం కేటాయించటం లేదన్నారు. మొత్తం డిస్కంలలో 45 వేల మంది ఉద్యోగులు ఉంటే కొత్త డిస్కంకి 2 వేల మంది ఉద్యోగులను మాత్రమే బదిలీ చేస్తామంటున్నారన్నారు. సిబ్బంది కొరతతో ట్రాన్స్ ఫార్మర్లు రిపేర్ వస్తే రెండు నెలల పాటు ఎదురుచూసే పరిస్థితి వస్తుందన్నారు. తెలంగాణలో 29 లక్షల బోర్లు ఉన్నాయని కొత్త డిస్కం కారణంగా ఆయా బోర్ల పరిస్థితి ప్రశ్నార్థకంగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. డిస్కంల బకాయిలు 69 వేల కోట్లు ఉంటే అందులో 54 వేల కోట్ల బకాయిలు ప్రభుత్వం నుంచే రావాల్సి ఉందన్నారు. ప్రభుత్వం ఇవ్వాల్సిన బకాయిలు చెల్లిస్తే మన డిస్కమ్ లు అభివృద్ధిలోకి వస్తాయని చెప్పారు. ఈ సమావేశంలో తెలంగాణ రక్షణ సేన టిఆర్ఎస్ వైరా అద్యక్షులు గున్నాల సురేష్ గౌడ్, దాసరి హరీష్, భరత్, కొండా, కృష్ణ ఉన్నారు.

# పుష్పలంకరణ ఓడినింపు వేడుక మహోత్సవంలో పాల్గొన్న తిర్లాపురం గ్రామ సర్పంచ్



చింతకాని మే31ప్రజాజ్యోతి :మండల పరిధిలో నాగులవంచ గ్రామంలోని శ్రీ వంకాయలపాటి రామయ్య ఫంక్షన్ హాల్ నందు తిర్లాపురం గ్రామానికి చెందిన గోదా రామారావు--సరిత దంపతులు, కుమార్తె సుష్మా స్వరాజ్ పుష్పలంకరణ -ఓడినింపు వేడుక మహోత్సవంలో తిర్లాపురం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు పాల్గొని చిన్నారులను అక్షింతల వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తిర్లాపురం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీర బాబు, తిర్లాపురం బిఆర్ఎస్ నాయకులు గోగుల నరసింహారావు,బండి రామారావు, గోద రవీందర్,బండి సైదులు, స్వర్ణ కంటే నాగేశ్వరావు, గోదా ప్రసాదు, గోదా వెంకన్న, గోద వీరేందర్, గోదావీరబాబు,బండి గోపీనాథ్,బండి యాకోబ్, రెడ్డి బోయిన రామారావు,చింతల రామకృష్ణ,మడిపల్లి గోపి లాల్,మడిపల్లి రామకృష్ణ , మడిపల్లి మంగరావు,మడిపల్లి పెంటయ్య,మరీదు భూపతి రావు, మరీదు రామ్ -లక్ష్మణ్ గోగుల పెంటయ్య,గోగుల నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# దేవుళ్లు, మతాల పేరిట రాజకీయం చేయం!

- అన్ని మతాల ఆత్మగౌరవ పరిరక్షణే ప్రజా ప్రభుత్వ విధి
- రూ.3.30 కోట్లతో కూసుమంచి గణపేశ్వరాలయ పునర్నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి పొంగులేటి
- పుష్కరాల నాటికి భద్రాద్రి పనులు పూర్తి అవుతాయని వెల్లడి





పాలేరు ఆర్.సీ మే 31 ప్రజా జ్యోతి

దేవుళ్లు, మతాల పేరిట రాజకీయం చేయడం తమ ప్రభుత్వ విధానం కాదని, అన్ని మతాలను సమానంగా గౌరవిస్తూ మత సామరస్యానికి ప్రతీకగా నిలవడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. కూసుమంచి మండల కేంద్రంలోని చారిత్రాత్మక శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం (గణపేశ్వరాలయం) పునర్నిర్మాణ, అభివృద్ధి పనులకు రూ.3.30 కోట్ల వ్యయంతో ఆదివారం ఆయన శంకుస్థాపన చేశారు. ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.లతో కలిసి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ప్రతి మతం ఆత్మగౌరవాన్ని, సంస్కృతిని కాపాడుతామని.. దేవాలయాలతో పాటు చర్చిలు, మసీదుల అభివృద్ధికి సమాన ప్రాధాన్యం ఇస్తున్నట్లు వివరించారు. ఇటీవల సమ్మక్క-సారలమ్మ జాతరను అత్యంత వైభవంగా నిర్వహించడమే ఇందుకు నిదర్శనమన్నారు. గత ప్రభుత్వం భద్రాచలం ఆలయ అభివృద్ధికి వంద కోట్లు ఇస్తామని ప్రకటించి ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా మోసం చేసిందని మంత్రి విమర్శించారు. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భద్రాద్రి ఆలయ సమగ్ర రూపురేఖలు మార్చేందుకు రూ.350 కోట్లు కేటాయించి పనులకు శంకుస్థాపన చేశారని, వారం పది రోజుల్లోనే పనులు ప్రారంభమవుతాయని స్పష్టం చేశారు. ఆలయ పరిసరాల్లో భూసేకరణ కోసమే ఇప్పటికే రూ.68 కోట్లు ఖర్చు చేశామన్నారు. రాబోయే గోదావరి పుష్కరాల నాటికి భద్రాచలం పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పేర్కొన్నారు. బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి తీరంలోని పుణ్యక్షేత్రాల అభివృద్ధికి ప్రభుత్వం రూ.1,000 కోట్లు మంజూరు చేసిందని, అందులో భాగంగానే గణపేశ్వరాలయ పనులను చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, దేవాదాయ శాఖ అధికారులు, ఆర్డీఓ శ్రీనివాస్, తహసీల్దార్ సైదులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అర్చకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## దేశాభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలి

# ఓటర్ల సవరణ పై అవగాహన కల్పించాలి




నేలకొండపల్లి, మే 31 ప్రజా జ్యోతి:

దేశాభివృద్ధిలో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని బీజేపీ మండలాధ్యక్షుడు పాగర్తి సుధాకర్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో మన్ కి బాత్ కార్యక్రమం ను ఆదివారం వీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... ప్రభుత్వ పథకాల పై ప్రజలలో చైతన్యం కల్పించాలని సూచించారు. ఓటర్ల సవరణ, ఎస్.ఐ.ఆర్. కార్యక్రమం పై అవగాహన కల్పించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం పథకాల గురించి ఇంటింటా ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. మన్ కి బాత్ కార్యక్రమంలోని ప్రధాన అంశాల ను క్షేత్ర స్థాయిలో ప్రచారం నిర్వహించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం పథకాలకు కేంద్రం అందించే నిధుల గురించి ప్రజలకు వివరించాలని సూచించారు. రైతులకు విత్తనాలు, ఎరువులు, పచ్చిరొట్ట విత్తనాలు సరిపడా సొసైటీలలో సిద్ధంగా ఉంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మల్లెబోయిన గోవిందరావు, ఉపాధ్యాక్షుడు పురాణం దివాకర్, కొండా హర్షవర్ధన్, కందరబోయిన గోపి, ఎలిగేటి వెంకటేష్, తొగాటి నాగచారీ, పిట్టల సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి రామాలయంలో భక్తుల రద్దీ

- సరైన సౌకర్యాలు అందక భక్తుల ఇక్కట్లు
- రామయ్యకు అభిషేకం, నిత్యకల్యాణం



భద్రాచలం టౌన్ , మే 31 , ప్రజాజ్యోతి

భద్రాచలంలో ఆదివారం భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి దర్శనం కోసం భక్తులు అధిక సంఖ్యలో రావడంతో రామాలయంతో పాటు ఆలయ పరిసరాలన్నీ కిక్కిరిసిపోయాయి. ఇటీవల కాలంలో శ్రీరామనవమి తరువాత ఇంత అధిక సంఖ్యలో భక్తులు రావడం గమనార్హం. భక్తులు వేడిమికి క్యూలైన్లలో ఉన్న వారికి అరకొర తాగునీరు మాత్రమే అందజేశారని, మజ్జిగ సైతం మెట్ల దగ్గరల్లో ఉన్న వారికి మాత్రమే ఇచ్చారని భక్తులు ఆరోపిస్తున్నారు. భక్తుల రద్దీ సమయంలో సిబ్బందిని పెంచి భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాల్సి ఉండగా నామమాత్రంగా ఉండటంతో భక్తులు ఇబ్బందులకు గురయ్యారు. అలాగే లడ్డూల కౌంటర్లను దేవస్థానం భక్తుల రద్దీకి అనుగుణంగా పెంచకపోవడంతో లడ్డూ క్యూలైన్లలోనే ఎక్కువ సమయం గడపాల్సి వచ్చింది.





తెల్లవారుజాము నుంచే పవిత్ర గోదావరి నదిలో స్నానాలు ఆచరించి రామయ్య దర్శనం కోసం క్యూలైన్లలో వేచి ఉన్నారు. భక్తుల సంఖ్య అధికంగా ఉండటంతో దేవస్థానంలో ఆర్జిత సేవలన్నీ రద్దు చేసి నేరుగా భక్తులకు దర్శన సౌకర్యం కల్పించారు. ఉచిత దర్శనంతో పాటు రూ.100 శీఘ్ర దర్శనంపై భక్తులను అనుమతించారు. అలాగే రూ.100 శీఘ్ర దర్శనం టికెట్లు అధికంగా జారీ చేయడంతో భక్తులు ప్రధాన ఆలయంతో పాటు చిత్రకూట మండపం వరకు వచ్చేసారు. దీంతో భక్తులను ఇతర మార్గాల్లో సైతం అనుమతిస్తూ త్వరగా దర్శనమయ్యేలా చూసారు. భక్తులు అధిక సంఖ్యలో రావడంతో దేవస్థానం సరైన ఏర్పాట్లు చేయలేదని పలువురు భక్తులు విమర్శిస్తున్నారు. ఎండ మధ్యాహ్నం 12 గంటల వరకు భక్తుల రద్దీ కొనసాగగా అనంతరం సాధారణ స్థితికి చేరుఇంది. అలాగే సాయంత్రం సైతం భక్తుల రద్దీ అధికంగానే ఉంది. దేవస్థానం ఈవో కె.దామోదర్‌రావు ఆధ్వర్యంలో అధికారులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. రామయ్యకు అభిషేకం, నిత్యకల్యాణం ఆదివారం సందర్భంగా రామాలయంలో భద్రాద్రి రామయ్యకు ప్రత్యేక అభిషేకం, నిత్యకల్యాణం నిర్వహించారు. నిత్యకల్యాణ ప్రక్రియలో భాగంగా విశ్వక్సేన అర్చన, పుణ్యాహావచనం, కంకణదారణ, జీలకరబెల్లం, మాంగల్యదారణ, తలంబ్రాలు, వేద ఆశీర్వచనం నిర్వహించారు.

# కందుకూరులో చాకలి ఐలమ్మ విగ్రహం ఆవిష్కరణ





వేంసూరు మే 31 ప్రజాజ్యోతి

కందుకూరు గ్రామంలో నేడు చాకలి ఐలమ్మ విగ్రహాన్ని అంగరంగ వైభవంగా ఆవిష్కరించడం జరిగింది గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ మాజీ చైర్మన్ రాయల సత్యం రజక సోదరులు, అన్ని సామాజిక వర్గాల ప్రజలు కలిసికట్టుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం చాకలి ఐలమ్మ ఆశయాలకు నిజమైన నివాళి. దొరల పెత్తందారీకి, నిజాం నిరంకుశ పాలనకు ఎదురొడ్డి నిలబడి "అన్యాయానికి తలవంచేది లేదు" అని చరిత్రలో తన పేరును సువర్ణాక్షరాలతో లిఖించుకున్న మహావీరనారి చాకలి ఐలమ్మ. తన కుటుంబం ఎన్నో కష్టాలను ఎదుర్కొన్నా, తన పోరాటాన్ని ఆపలేదు. బడుగు, బలహీన వర్గాలకు ఆత్మవిశ్వాసాన్ని నింపి, అణగారిన ప్రజల హక్కుల కోసం చివరి వరకు పోరాడిన యోధురాలు. తెలంగాణ ఉద్యమం నుంచి నేటి సామాజిక న్యాయ పోరాటాల వరకు ప్రతి అడుగులోనూ చాకలి ఐలమ్మ స్ఫూర్తి కనిపిస్తుంది. అందుకే ఆమెను కేవలం ఒక సామాజిక వర్గానికే పరిమితం చేయకుండా తెలంగాణ జాతి గర్వంగా గుర్తించాలి. ప్రభుత్వం చాకలి ఐలమ్మ సేవలను మరింత ఘనంగా గుర్తించి, ఆమె పేరును ఒక జిల్లాకు నామకరణం చేయాలని, హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై ఆమె విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నాము. గ్రామ గ్రామాన చాకలి ఐలమ్మ విగ్రహాలు నెలకొల్పి యువతకు ఆమె పోరాట చరిత్రను తెలియజేయాలి. నేటి యువత చాకలి ఐలమ్మ ధైర్యం, తెగువ, త్యాగస్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని తెలంగాణ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ బీజేపీ అధ్యక్షులు బానోతు విజయ్ , డాక్టర్ పెద్ది రాజు , మంద శివ సత్తుపల్లి నియోజకవర్గ బీసీ సంఘాల అధ్యక్షులు కోమటి తిరుమలరావు, పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు మరియు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. రాయల రిషి గారు, రాయల వెంకటేశ్వరావు, పాలకొల్లు శ్రీనివాస్ రావు, ఎదుళ్ళ మురళి,రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన

# ప్రముఖ కార్డియాక్ సర్జన్ డాక్టర్ అల్లాడి సృజన్

– బాధిత కుటుంబ పరిస్థితిని డాక్టర్ దృష్టికి తీసుకెళ్లిన పోతగాని పుల్లారావు

చింతకాని, మే 31ప్రజాజ్యోతి :

మండల పరిధిలోని రామకృష్ణాపురం గ్రామానికి చెందిన గుర్రం నాగేశ్వరరావు కుటుంబానికి ప్రముఖ కార్డియాక్ సర్జన్ డాక్టర్ అల్లాడి సృజన్ అండగా నిలిచి తన మానవత్వాన్ని చాటుకున్నారు. కొంతకాలం క్రితం సంభవించిన వరదల సమయంలో నాగేశ్వరరావు తన భార్యతో కలిసి బండిపై ప్రయాణిస్తుండగా ప్రమాదవశాత్తు జారి కిందపడ్డారు. ఈ ఘటనలో ఆయన భార్య తీవ్ర గాయాల పాలై మృతి చెందగా, నాగేశ్వరరావు చేతికి తీవ్ర గాయమై విరిగిపోయింది. అనంతరం శస్త్రచికిత్సలు నిర్వహించినప్పటికీ చేయి పూర్తిస్థాయిలో కోలుకోలేదు. భార్యను కోల్పోయి,ఇద్దరు చిన్నారుల బాధ్యతలతో పాటు ఉపాధి లేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ జీవనం సాగిస్తున్నారు. ఇటీవల ఈ కుటుంబం దయనీయ పరిస్థితిపై పత్రికల్లో వచ్చిన కథనాన్ని రేపల్లెవాడ గ్రామానికి చెందిన పోతగాని పుల్లారావు ప్రముఖ కార్డియాక్ సర్జన్ డాక్టర్ అల్లాడి సృజన్ దృష్టికి తీసుకెళ్లారు. విషయం తెలుసుకున్న డాక్టర్ సృజన్ వెంటనే స్పందించి ఆ కుటుంబానికి తన వంతు సహాయం అందించేందుకు ముందుకొచ్చారు. ఈ నేపథ్యంలో డాక్టర్ అల్లాడి సృజన్ స్వయంగా రామకృష్ణాపురం గ్రామానికి చేరుకొని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. మూడు నెలలకు సరిపడా బియ్యం, కందిపప్పు, పల్లీలు, సబ్బులు తదితర నిత్యావసర సరుకులను అందజేసి కుటుంబానికి భరోసా కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ అల్లాడి సృజన్ మాట్లాడుతూ, భవిష్యత్తులో కూడా తనకు చేతనైన సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. అలాగే నాగేశ్వరరావు చిన్న కుమారుడి విద్యాభ్యాసానికి కూడా తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. పిల్లలను బాగా చదివించి మంచి భవిష్యత్తు కల్పించాలని కుటుంబ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణాపురం గ్రామానికి చెందిన రామారావు, రేపల్లెవాడ గ్రామానికి చెందిన సామినేని ఫణీందర్, ప్రశాంత్, కళ్యాణ్‌తో పాటు రామకృష్ణాపురం గ్రామ యువకులు పాల్గొన్నారు.



## తనకు దొరికిన మొబైల్‌ఫోన్‌ని

# యజమానికి అందజేసిన ప్రసాద్



భద్రాచలం టౌన్ , మే 31, ప్రజాజ్యోతి

భద్రాచలంలోని మార్కెట్ యార్డులో శనివారం ఫోన్ పోగొట్టుకున్న ఓ లారీ డ్రైవరు ఫోను పోగొట్టుకున్నారు. ఆ ఫోను ఎమ్మార్పీస్ నాయకులు పులి ప్రసాద్‌కు దొరడంతో సోమవారం లారీ డ్రైవరు బంధువకు తిరిగి అందజేశారు. ఈ సందర్భంగా ప్రసాద్‌కు లారీ డ్రైవరకు, కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి మంచి మనసున్న వారు సమాజంకు ఆదర్శంగా నిలుస్తారని పేర్కొన్నారు.

# ఓట్లు గల్లంతు కాకుండా చూ డటం లో బీ ఎల్ఏ-2 ల పాత్ర కీ లకం

## పెద్ద పల్లి ఎంపీ, ఆదిలాబాద్ జిల్లా ఇంఛార్జి గడ్డం వంశీకృష్ణ

## కేంద్రం ఎస్ ఐఆర్ పేరుతో విప క్ష ఓట్ల తొలగింపుఅడ్డుకోవాలి

## కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు ఎమ్మె ల్యే వెడ్మ బొజ్జు, డిసిసి అధ్య క్షుడు నరేష్ జాదవ్ దిశా నిర్దే శం

ఆదిలాబాద్ బ్యూరో, మే 31 (ప్రజా జ్యోతి)
ఓట్లు గల్లంతు కాకుండా చూ డటంలో బి ఎల్ఎ2 ల పాత్రా కీలకమని,కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఎస్





ఐ ఆర్ ముసు గులో ఎలక్షన్ కమీషన్ అండ తో ప్రతి పక్షాల ఓట్లని ఏరివే సే చర్యలు చేపడు తుందని, పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎ న్నికల్లో ఈ విధంగానే అధి కారం దక్కించుకుందని ఆది లాబాద్ పార్ల మెంట్ ఇన్చార్జ్ పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ విమర్శించారు. ఆదివారం ఆ దిలాబాద్ పట్టణంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ బీఎల్ఏ-2 ల సమావేశానికి ఆయన ము ఖ్య అతిథిగా హాజరయ్యారు. తమిళనాడు, బెంగాల్ ము ఖ్యమంత్రులు ఎన్నికల్లో తక్కు వ మెజారిటీ తో పరాభవం చెందడానికి ఎస్ ఐ ఆర్ కార ణమన్నారు. ఉద్దేశ పూర్వకం గా ప్రతిపక్ష పార్టీ ల అనుకూ ల ఓట్లను ఏరవేతతోనే వారు ఓటమి చెందారన్నారు. ప్రధా నమంత్రి మోడీ ప్రజలకు ఇంధ నం పొదుపు చేయాలని తెలు పుతూ భారీ కాన్వాయిలు వే సుకొని తిరుగు తున్నారని, వి మానాల ద్వారా ప్రపంచం ప ర్యటన చేస్తూ మెలోడీ చాక్లె ట్లు పంచుతున్నారని ఎద్దేవా చేశారు. కేంద్రంలోని బిజెపి ప్ర భుత్వం నుండి దేశంలో ప్రజా స్వామ్య రక్షణ కోసం అంబే ద్కర్ ఇచ్చిన ఓటు హక్కును కాపాడడం కోసం కాంగ్రెస్ కా ర్యకర్తలు పోరాడాలని పిలు పునిచ్చారు. ఎన్నిక లేవైనా కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని సూచించారు. బీజేపీ ఎస్ ఐ ఆర్ తో తమకు అనుకూలం కాని ఓట్లు ఏరివేసే పని చే స్తుందని, తమ బూత్ లలో ఓట్ల తొలగింపు జరగకుండా బీఎల్వోలు జాగ్రత్తలు తీసు కో వాలని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. ఈ విషయం లో ఎట్టిపరి స్థితులలో నిర్లక్ష్యం పనికి రాదన్నారు. బీజేపీ చే స్తున్న రైతు భరోసా యాత్ర దండుపాళ్యం యాత్రగా విమ ర్శించారు. రైతులను మాయ మాటలతో తప్పుదోవ పట్టిస్తు న్నారని అన్నారు. అటు కాం గ్రెస్ పార్టీ కార్యకర్తల కష్టం వల్లే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందని డీసీసీ అధ్యక్షు డు నరేష్ జాదవ్ అన్నారు.

కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ లో ఓట్లు గల్లంతు కాకుండా చూసుకోవడంలో బి ఎల్ ఎ ల పాత్ర కీలకమని ఆ యన తెలిపారు. అసెంబ్లీ ఇం చార్జి కంది శ్రీనివాస రెడ్డి మా ట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి యే లక్ష్యంగా తెలంగాణ కాం గ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అ సెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి అన్నారు.

ఆదిలాబాద్ ప ట్టణంలో పార్టీ నిర్వహించిన బీఎల్ఏ-2ల సమావేశానికి ఆయన హాజరయ్యారు. బీ ఎల్ఏ-1 అంటే డీసీసీ అధ్యక్షు డని బీఎల్ఏ-2 బూత్ లెవెల్ ఏజెంట్లు అని విడమర్చి చె ప్పారు. ఎస్ ఐఆర్ ప్రత్యేక ఓటర్ జాబితా సవరణ పేరు తో కేంద్రంలోని బీజేపీ ప్రభు త్వం తమకు అనుకూలంగా లేని ప్రతిపక్షాల ఓట్లు తొలగిం చే చర్యలు చేపడుతుందని దీన్ని బీఎల్ఏ-2లు సమర్ధ వంతంగా అడుకోవాలని పి లుపునిచ్చారు. రానున్న ఎం పిటీసీ, జడ్పీటీసీ అనంతర ఎమ్మెల్యే, ఎంపీ, ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కలి సికట్టుగా పనిచేయాలని తెలి పారు. సీసీఐ విషయంలో స్థా నిక ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఆదిలాబాద్ ప్రజలను మోసం చేసారని విమర్శిం చారు. బీజే పీ ఎమ్మెల్యేగా ఉండి సీసీఐ ని పునరుద్ధరించలేక పోయార న్నారు.సీసీఐ ని తుక్కుకింద అమ్మడం ఆయన ఫెయిల్యూ ర్ గా అభి వర్ణించారు. రాజకీ యాలలో తొందరపాటు పనికి రాదని సహనంగా వేచి చూస్తే అందరికి పదవులు అవకాశా లు వస్తాయన్నారు. పార్టీని నమ్ముకొని పని చేయాలన్నా రు. ప్రభుత్వ ఎన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నా అవి పూర్తిగా ప్రజల్లోకి చేరేలా శ్రేణులు ప్రచారం కల్పించాల ని కోరారు. బీజేపీ కుట్ర పూరి త ఓట్ల తొలగింపును అడ్డుకు ని పార్టీ విజయా నికి దోహద పడాని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అబ్జర్వర్లు రమేష్, అబ్దుల్లా కొ త్వాల్, మున్సిపల్ చైర్ పర్స న్ బండారి అనూష, గ్రంథాల య చైర్మన్ మల్లెపూల నర్స య్య, బోథ్ అసెంబ్లీ ఇంచార్జి ఆడె గజేందర్, ఆదిలాబాద్, జైనథ్ మార్కెట్ కమిటీ చైర్మ న్లు బోరంచు శ్రీకాంత్ రెడ్డి, అ ల్లూరి అశోక్ రెడ్డి, కుమ్రం స త్యవతి కోటేశ్వర్, ఆత్మ కమి టీ చైర్మన్ గిమ్మసంతోష్ రావు, నాయకులు సాజీద్ ఖాన్, అ ల్లూరి సంజీవ రెడ్డి, గంద్రత్ సుజాత, అడ్డి భోజారెడ్డి, తది తరులు పాల్గొన్నారు.

# టీపీసీసీ డాక్టర్స్ సెల్ ములుగు జిల్లా చైర్మన్ గా డాక్టర్ రవిబాబు

ములుగు జిల్లా కరస్పాండెంట్ (మే 31)
ములుగు జిల్లా టీపీసీసీ డాక్టర్స్ సెల్ , మెడికల్ అండ్ హెల్త్ విభాగం జిల్లా చైర్మన్ గా డా.ఆనందపు రవిబాబును నియమించిన సందర్భంగా ఆదివారం ములుగు మండలం ఇంచర్ల గ్రామంలోని ఎంఆర్ ఫంక్షన్ హాల్లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర మంత్రి సీతక్క చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు.ఇటీవల టీపీసీసీ అధ్యక్షుడు,ఎమ్మెల్సీ బి.మహేష్ కుమార్ గౌడ్ జారీ చేసిన ఉత్తర్వుల మేరకు ఈ నియామకం జరిగినట్లు తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి సీతక్క మాట్లాడుతూ శుభాకాంక్షలు తెలుపుతూ పార్టీ బలోపేతంతో పాటు ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు రవిబాబు జిల్లాలో మార్పు కోసం కృషి చేయాలని ఆకాంక్షించారు.తనపై ఎంతో నమ్మకం ఉంచి బాధ్యత అప్పగించిన పార్టీ అధిష్ఠానానికి డా.రవిబాబు కృతజ్ఞతలు తెలుపుతూ జిల్లా వ్యాప్తంగా డాక్టర్లను సమన్వయం చేసి ప్రజా సేవలో ముందుంటాన న్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పైడాకుల అశోక్,గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి,ఆత్మ కమిటీ చైర్మన్ కొండం రవీందర్ రెడ్డి,మల్లంపల్లి సర్పంచ్ ల్యాద శ్యామ్రావు, శ్రీకాంత్ రెడ్డి, రాజశేఖర్,పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులున్నారు.











Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967